ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, ఫిబ్రవరి **26, 2002**

**11శా. స. VII స. వాల్యూం -- I నంబరు -- 6**

శకసంవత్సరము - **1923,** ఫాల్గుణం - **7**

*TUESDAY, THE 26th FEBRUARY, 2002*

11 L.A. VII S. VOL-- I No. - 6
7 - PHALGUN , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : ఆరవరోజు )**
**మంగళవారము, ఫిబ్రవరి 26, 2002**
**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

విషయసూచిక

1. సభాకార్యక్రమము
2. ప్రకటనలు
   1. గవర్నరుగారి ప్రసంగంపట్ల కృతజ్ఞతా ప్రతిపాదనపై గవర్నరుగారి ప్రత్యుత్తరము గురించి

2. శాసనసభ కార్యకలాపాల గురించి

3. సభాకార్యక్రమము

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. ముఖ్యమంత్రిగారిచే ప్రకటన మరియు చర్చ

చార్మినార్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ ఆత్మహత్యా ప్రయత్నం గురించి

7. స్పెషల్ మెన్షన్

8. 2002-2003వ సంవత్సరపు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ (రెండవరోజు)

-------

(సభ ఉదయం 8.30ని. లకు సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

## సభాకార్యక్రమము

(మొన్న కృషి, శ్రావ్య నేడు చార్మినార్ బ్యాంక్ అని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు.)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, చార్మినార్ కో-ఆపరేటీవ్ బ్యాంక్ ఛైర్మన్ చనిపోయారని కొంత మంది, అపస్మారక పరిస్థితిలో ఉన్నారని కొంత మంది అంటున్నారు. బ్యాంకు చాలా ప్రాబ్లమ్స్‌లో ఉంది. ఈ బ్యాంకుకి మాఫియాతో లింక్స్ ఉన్నాయని, దొంగనోట్ల చలామణి ఔతున్నాయని పేపర్‌లో వచ్చింది. డిపాజిటర్లు భయాందోళనలో ఉన్నారు. దీని విషయమ్మై చర్చించడానికి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మీరు డిస్కషన్‌కి అలౌ చేయాలి.

MADAM SPEAKER: There is an adjournment motion given notice of by by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding suicide attempt of the Chairman, Charminar Cooperative Urban Bank on 25.2.2002 and also failure of the Government in issues of Krishi, Shravya Banks etc., leading to panic among the depositors.

There is also another adjournment motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding suicide attempt by the Chairman, Charminar Cooperative Urban Bank and also failure of the Government in the issues of Krishni, Shravya and other Cooperative Banks leading to panic among the depositors.

There is also another adjournment motion given notice of by Sri N.Narsimhaiah and another regarding suicide attempt by the Chairman, Charminar Cooperative Urban Bank, creating panic among depositors of the Bank and the indifferent attitude of the Government in such issues.

There is also another adjournment motion given notice of by Sri Asaduddin Owaisi and others regarding suicide attempt by the Chairman, Charminar Cooperative Bank at Hyderabad on 25th February,2002 and also failure of the Government in Krishi, Shravya Banks etc., leading to panic among the depositors.

All the adjournment motions have been disallowed.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, కో-ఆపరేటీవ్ బ్యాంకులన్నీ పోతున్నాయి.

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, చార్మినార్ బ్యాంకు ఛైర్మన్ చనిపోయారని నిన్న అసెంబ్లీలో అనుకొన్నారు. ఆయన చనిపోయారా? లేదా ? డిపాజిటర్లు కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. వేలాది మంది పేద ప్రజలు డిపాజిట్ చేసుకొన్నారు. How is this government going to create confidence among the depositors and the people?

(అంతరాయం )

MADAM SPEAKER: Minister wants to give a statement after the Question Hour.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల):- అధ్యక్షా, I am glad to know that Minister is willing to give a statement immediately after the Question Hour. ఫైనాన్స్ మినిస్టరు గారు ఇస్తారేమో.

MADAM SPEAKER: Minister for Cooperation will give a statement.

DR.Y.S. RAJASEKHARA REDDY: I am only requesting you to look into the mood of the House. మేము అంటే కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ, ఎమ్.ఐ.ఎమ్. కాక భారతీయ జనతాపార్టీ వారు తప్పనిసరిగా ఈ అంశాన్ని అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రింద చర్చించాల్సిన విషయం అని చెప్పారు. మేము ముందుగా మూడు పార్టీల గురించి ఎందుకు చెప్పామంటే, మేమేమో ప్రతిపక్ష పార్టీల వారం, వారేమో ( భారతీయ జనతాపార్టీ ) అధికార పక్షానికి దగ్గరగా ఉన్న పార్టీల వారు. వారు, మేము అందరం కూడా ఈ అంశం ముఖ్యమైనదని చెప్పాము. చార్మినార్ బ్యాంకు కి సంబంధించిన ప్రస్తుత ఛైర్మన్ వక్ఫ్ బోర్డు మెంబరు. గవర్నమెంట్ నామినేట్ చేసిన వ్యక్తి. క్వశ్చన్ అవర్ అయిన వెంటనే మంత్రి గార్ని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ఆ తరువాత చర్చకు కూడా మీరు అనుమతిని ఇవ్వాల్సినదిగా కోరుతున్నాను.

Madam Speaker: After Question Hour he will give a statement and then you can seek clarifications.

శ్రీ వై. రామకృష్ణుడు :- గౌ. ప్రతిపక్షనాయకులు వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు చెప్పినట్లు, క్వశ్చన్ అవర్ పోగొట్టుకోవడం మంచిది కాదు. మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారు. దానిపైన డిబేట్ చేయవచ్చు. We have no objection. We are ready for the debate.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మహబూబ్‌నగర్ జిల్లాలో పట్టు పరిశ్రమకు ప్రాచుర్యం కల్పించుట

ప్రశ్ననెం.57(4038)

సర్వశ్రీ డా.జి. చిన్నారెడ్డి(వనపర్తి), కె.వెంకటరెడ్డి(నల్గొండ), యూనిస్ సుల్తాన్(ఖమ్మం), గురునాథ రెడ్డి(కొడంగల్), జె.కృష్ణారావు(కొల్లాపూర్) – గౌరవనీయులైన చిన్నతరహా నీటి పారుదల, పట్టు పరిశ్రమల మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ. అనంతపురం జిల్లాలోని వ్యవసాయ వాతావరణం పరిస్థితుల వంటివే మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నవన్న విషయం వాస్తవమేనా:

ఆ. అనంతపురం జిల్లాలో పట్టు పరిశ్రమ ముందంజలో ఉన్నదన్న విషయం కూడా వాస్తవమేనా:

ఇ. అయినచో, మహబూబ్‌నగర్ జిల్లాలో పట్టు పరిశ్రమకు ప్రాచుర్యమును కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవి ?

**చిన్న తరహా నీటి పారుదల, పట్టు పరిశ్రమల శాఖ మంత్రి ( శ్రీ కె.ఇ. ప్రభాకర్ )**

అ. అవునండి అనంతపురం జిల్లాలోని చల్లని ప్రదేశాలైన హిందుపూర్, మడకసిర, పెనుగొండ, కదిరి తప్ప .

ఆ. అవునండి.

ఇ. మల్బరీ మొక్కలు నాటడాన్ని చేపట్టడానికి చుట్టుప్రక్కల ఉన్న ఇతర ప్రాంతాల రైతులలో అవగాహన కల్పించడానికిగాను పట్టు పరిశ్రమను వ్యాప్తిలోకి తెచ్చేందుకు ఎంపిక చేసిన మండలాలలో అనువుగా ఉన్న ప్రాంతాలను శాఖ గుర్తించింది.

డా. జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, అనంతపురం జిల్లాలోని వ్యవసాయ వాతావరణ పరిస్థితుల వంటివే మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నవను విషయం వాస్తవమేనా అంటే ఔనండి అన్నారు. అనంతపుర్ జిల్లాలోని మడకశిర, హిందుపూరు, కదిరి చల్లని ప్రాంతాలనే మాట మంత్రి గారు చెప్పడం జరిగింది. సెరికల్చర్ అనంతపూరులో ఎక్కువగా అభివృద్ధి చేయడానికి చల్లని ప్రాంతాలవడమే కారణమని వారు చెప్పడం జరిగింది. మహబూబ్‌నగర్‌జిల్లాలోని షాద్‌నగర్, జడ్చర్ల, కొండంగల్ ప్రాంతాల్లో కూడా తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే పరిస్థితి ఉంది. ఇటువంటి సిమిలర్ కండీషన్స్ ఉన్న ప్రాంతాల్లో దాదాపు 50 వేల ఎకరాల్లో ఈ మల్బరీ సాగు అవుతుంటే, అందులో 25వేల ఎకరాలు అనంతపూర్ జిల్లాలో, 20వేల ఎకరాలు చిత్తూరు జిల్లాలో ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో కలిపి 5వేల కంటే ఎక్కువ ఎకరాలు సాగవడం లేదు. మహబూబ్‌నగర్ లో 200 ఎకరాల్లో మల్బరీ సాగౌతోంది. ప్రభుత్వ నుంచి ఎటువంటి ప్రోత్సహం లభించకపోవడం వల్ల మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తరించడం లేదు. దీనికి కారణమేమంటే, షాద్‌నగర్ నియోజకవర్గంలోని లింగారెడ్డి గుడాలో ఒక అసిస్టెంట్ డైరెక్టరు ఉండాలి. కానీ, అక్కడ ఇన్‌స్పెక్టరుకే రెండున్నర సంవత్సరాల నుండి అసిస్టెంటు డైరెక్టరు పోస్టు ని ఇన్‌ఛార్జీగా ఇచ్చారు.

మేడమ్ స్పీకర్ :- ప్రశ్న వేయండి.

డా. జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, అనంతపూర్‌లో ఒక జాయింట్ డైరెక్టరు, ఒక డెప్యూటీ డైరెక్టరు, 9 మంది అసిస్టెంట్ డైరెక్టర్లు ఉన్నారు. ఈ రీలింగ్ సెంటర్స్ షెడ్స్ కట్టడానికి 2500 షెడ్లకు ఒక్కో షెడ్‌కి 20 వేల సబ్సిడీ ఇవ్వడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్క షెడ్‌కీ సబ్సిడీ ఇచ్చిన పరిస్థితి కనిపించడం లేదు. పట్టు పరిశ్రమ వ్యవసాయానికి అనుబంధంగా ఉంటుంది.

మేడమ్ స్పీకర్ :- ప్రశ్న వేయండి. మీరు సీనియర్ మెంబరు.

డా. జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, అనంతపూర్ జిల్లాలో పోస్టులు ఫిలప్‌చేసినట్లు, సబ్సిడీల ఇచ్చినట్లు గానే మహబూబ్‌నగర్‌లో కూడా ఇస్తే బాగుంటుంది. లింగారెడ్డి గూడలో ఉన్న ఆఫీసు యొక్క బ్రాంచ్‌ని మహబూబ్‌నగర్ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో పెడితే జిల్లా ఆధిపత్యం ఉంటుంది. అనంతపూర్‌లో కల్పించిన వసతులనే ఇక్కడ కూడా కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ? చెప్పండి.

ఉ.8.40

శ్రీ కె. ఇ. ప్రభాకర్ :– మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు అడిగినట్లు రాష్ట్రంలో ఇప్పటికే 1 లక్షా 10 వేల ఎకరాల భూమిలో మల్బరి సాగు అవుతున్నది. మహబూబ్ నగర్ జిల్లాలో కూడా 200 ఎకరాలు కాదు 1,078 ఎకరాలు సాగవుతున్నది. వారు అన్నట్లు ఇప్పటివరకు ఎం.డిపోస్టు ఖాళీగా ఉన్న మాట వాస్తవం . అయితే ఒక నెలలో ఆ పోస్టును భర్తీ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నది .

వారు ప్రత్యేకించి ఏవైనా మండలాలను గుర్తించారా అని అడిగారు. నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్, గద్వాల్,షాద్‌నగర్, కొత్తకోట, కోస్గి ఈ మండలాలను మల్బరీ సాగు చేసే ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది. ఇప్పటి వరకు మహబూబ్ నగర్ జిల్లాలో మల్బరీ సాగు చేస్తున్న రైతులకు పట్టు పురుగుల పెంపక గదుల నిర్మాణానికి 23 మందికి రూ. 2 లక్షల 25 వేలు సబ్సిడీ రూపేణా యివ్వడం జరిగింది. అదే విధంగా పురుగుల పెంపకానికి కావలసిన పరికరాలు కొనుగోలు చేయడానికి గాను రూ. 1 లక్షా 80 వేలను 36 మందికి రైతులకు ఇవ్వడం జరిగింది. అనంతపురం జిల్లా మాదిరిగా ఇక్కడ కూడా మల్బరీ సాగుచేయడానికి అవకాశం కూడా వచ్చింది. ఏరీ పట్టు అనేది దేశంలో అస్సాం స్టేట్‌లో ఎక్కువగా పండిస్తున్నారు. అటువంటిది ఆంధ్ర మొక్కలతో ఈ పట్టు పురుగులను కూడా పెంచాలన్న ఉద్దేశ్యంతో ప్రయోగాత్మకంగా ఈ మహబూబ్ నగర్ జిల్లాలో కూడా మనం దీనిని ప్రవేశపెట్టడం జరిగింది . అస్సాం స్టేట్‌లోకన్నా మన వద్ద ఈల్డ్ ఎక్కువగా వస్తున్న మాట వాస్తవం . అయితే దీనిని పెద్ద ఎత్తున తీసుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది . అది కూడా రైతును ఉత్సాహపరచేందుకు డిపార్ట్‌మెంట్ తరఫున అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము.

డా. జి. చిన్నా రెడ్డి :– అధ్యక్షా, గౌరవ మంత్రి గారు లక్ష ఎకరాల పైన మల్బరీ సాగు చేస్తున్నట్లు చెప్పారు. వాస్తవానికి అది పేపరు పైన మాత్రమే వుంది. దయచేసి ఒకసారి ఎంక్వయిరీ చేయవలసిందిగా కోరుతున్నాను. 50 వేల ఎకరాలకన్నా ఎక్కువ లేదు. అలాగే మహబూబ్ నగర్ జిల్లాలో 2 వేల ఎకరాల పైన మల్బరీ సాగు అవుతున్నదని వారన్నారు. కానీ వాస్తవానికి అది 200 ఎకరాల భూమిలో మాత్రమే సాగు అవుతున్నది. కావాలంటే మీరు ఫిజికల్ ఎన్యుమరేషన్ చేయించవలసిందిగా కోరుతున్నాను.

ఎం.డి పోస్టుల విషయం చూసినట్లయితే అది ఎలా వుందంటే జనవరి నెలలో ఈ లింగారెడ్డిగుడాలో మహబూబ్ నగర్‌కు సంబంధించిన ఉస్మాన్ అనే అతనిని ఎడిగా పోస్ట్ చేయడం జరిగింది. ఆయన ఒక వారం రోజులు అక్కడ పని చేసి మళ్లీ డెప్యుటేషన్ మీద కర్నూలు డిఆర్‌డిఏ కి పోవడం జరిగింది . అందువల్ల ప్రభుత్వం శ్రద్ధ వహించినట్లయితేనే ఈ పట్టు పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది. లేకపోతే లేదు. అందుల్ల మహబూబ్ నగర్‌ను ఆదుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను .

అదే విధంగా ఈ పట్టు పరిశ్రమ శాఖలో దాదాపు 14 మంది ఎడి లు, డిడి లు, జెడి లు చైనాకు వెళ్లి ట్రెయినింగ్ అయి రావడం జరిగింది. అయితే వారు ఒక్కరు కూడా యిప్పుడు ఈ డిపార్ట్‌మెంట్‌లో పని చేయడం లేదు. అంతా డెప్యుటేషనుపైన వేరే డిపార్ట్‌మెంట్స్‌కు వెళ్లి పని చేస్తున్నారు. ఎక్స్‌పర్టైజ్ అయిన వారు ఈరోజు ఈ డిపార్ట్‌మెంట్‌కు ఉపయోగ పడటం లేదు. అదే విధంగా మైసూరులో నేషనల్ ట్రైనింగ్ సెంటర్ వుంది. దాదాపు 30 మంది అక్కడకు పోయి ట్రయినింగ్ అయివచ్చారు. వారు కూడా ఇక్కడ ఈ డిపార్ట్‌మెంట్‌లో పని చయడం లేదని తెలియజేస్తున్నాను. ఇలాంటి పొరపాట్లు యిక్కడ జరుగుతున్నాయి కనుక దీనిని మీరు గమనించి వారిని అన్ని జిల్లాలకు పంపించగలిగినట్లయితే పట్టు పరిశ్రమ అభివద్ధికి చాలా అవకాశం వుందని తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజు (నాగూరు):- అధ్యక్షా, I am sorry to say that sericulture is becoming sad culture in Andhra Pradesh. Though the question is confined to Anantapur district, the picture of sericulture in the State is like that. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో రెండు ఐటిడిఎలు సీతం పేట, భద్రగిరిలో వున్నాయి . దాదాపు అక్కడ 5, 6 సంవత్సరాల క్రితం చాలా ఉధృతంగా ఈ పట్టు పరిశ్రమ కోసం మల్బరీ సాగు చేశారు. అక్కడ సీతంపేటలో ఒక ఎడి, అలాగే పార్వతీపురం ఐటిడిఎలో ఒక ఎడి వుంటున్నారు. విజయనగరంలో ఒక ఎడి జనరల్‌గా వుంటున్నారు. ఇప్పుడు ఈ మూడు పోస్టులు ఖాళీగా వున్నాయి. అసలు డిపార్ట్‌మెంట్ అస్తవ్యస్తంగా తయారు అయింది. కనీసం ఇన్‌స్పెక్టర్ లెవల్‌లో కూడా ఎవరూ లేరు. మీరు కూడా ఆ ప్రాంతానికే చెందిన వారు కాబట్టి ఆ ప్రాంతాల గురించి మీకు తెలుసు. ఇప్పుడు అక్కడి వారు మల్బరీ తోటలను పెంచడం మాని వేసి, వేరే తోటలు వేసుకుంటున్నారు. అందుచేత దయచేసి మంత్రి గారిని కోరేదేమంటే ఇప్పటికయినా మీ ప్రభుత్వం కళ్లు తెరిచి దయచేసి మళ్లీ కొత్త వైభవాన్ని పునరుద్ధరిస్తారా, లేకపోతే ఈ డిపార్ట్‌మెంట్‌ను మూసి వేస్తే మీకు కూడా పొదుపు అవుతుంది . అందుచే మొత్తం సెరికల్చర్ పోతే కొన్ని లక్షల ఆదాయం వస్తుంది. అందుచే మినిష్టరు గారు నిర్దిష్టమయిన జవాబుదారీ కావాలని కోరుతున్నాను. మీ తాలూకు భవిష్యత్తు ప్లాన్ ఏమిటి? అసలు ఈ డిపార్ట్‌మెంటును వుంచుతారా? సెరికల్చర్‌ను ప్రోత్సాహిస్తారా, లేకపోతే మొత్తం డిపార్ట్‌మెంట్‌ను మూసివేస్తున్నారా? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, ఈ మధ్య కాలంలో మల్బరీ తోటలు, పట్టు పరిశ్రమ అభివృద్ధి చెందుతున్న జిల్లాలలో శ్రీకాకుళం జిల్లా కూడా వుందని మీకు తెలుసు. గత నవంబరు నెలలో మాకు వున్నటువంటి ఎడి పోస్టును విజయనగరానికి బదిలీ చేశారు. అయితే మా జిల్లా శాసన సభ్యులు అందరూ మంత్రి గారిని రిక్వెస్ట్ చే శారు , మంత్రిగారు మార్చి వరకు వుంచుతాము, తరువాత తీసి వేస్తామని అంటున్నారు. ఈ మధ్య కాలంలో మన మూడు జిల్లాలలో ఈ పట్టు పరిశ్రమ గానీ , సెరికల్చర్‌గానీ బాగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలని తమ ద్వారా తెలియజేస్తున్నాము. మీరు విజయనగరానికి ఎడి పోస్ట్ వేయాలని, ఎక్కడ నుంచి అయినా తెచ్చి వేయండి కానీ ఐటిడిఎ, సీతంపేట వుంది అక్కడ ఈ మధ్యకాలంలో బాగా అభివృద్ధి చెందుతున్నది కాబట్టి అక్కడ వున్నటువంటి ఎడి పోస్ట్‌ని ఎత్తివేయకుండా చూడమని మీ ద్వారా మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- మేడమ్ స్పీకర్, పట్టు పరిశ్రమ క్లోజ్ చేస్తే బాగుంటుందని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. కానీ మేము ఆ ప్రయత్నాలలో లేము. సెరికల్చర్‌ను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో వున్నాము. ఇప్పుడు భారత దేశంలో మన రాష్ట్రం రెండవ ప్లేస్‌లో ఉంది. మన ఆంధ్ర ప్రదేశ్ లక్షా 10 వేల ఎకరాలలో మల్బరీసాగు వున్న మాట వాస్తవం . మన గౌరవ సభ్యులు చిన్నా రెడ్డి గారు చెప్పినట్లు మహబూబ్ నగర్‌లో 200 ఎకరాలు కాదు, 1,078 ఎకరాలలో మల్బరీ మహబూబ్ నగర్‌లో సాగు అవుతున్నది.

మరి గౌరవ సభ్యులు అచ్చన్నాయుడు అడిగిన దానికి చెప్పాలంటే, రీ ఆర్గనైజేషన్ సెటప్‌లో ఆ ఏడి పోస్టును బదిలీ చేయడం జరిగింది. అక్కడ పట్టు పరిశ్రమ ఎక్కువగా సాగు కావడానికి అవకాశం వుంటుందని, అక్కడ ఎడి పోస్టును శాంక్షను చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏరీ పట్టు మహబూబ్ నగర్, నల్గొండ, ఈస్ట్ గోదావరిలలో కూడా పెంచడానికి సిద్ధం చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజు :- అధ్యక్షా, మంత్రి గారు వారి సమాధానంలో పట్టు పరిశ్రమను తీసి వేస్తే బాగుంటుందని చెప్పినట్లు చెప్పారు. అది కాదు, దురదృష్టం, ఈ పట్టు పరిశ్రమ పట్ల ప్రభుత్వం , నిర్లక్ష్యం వైఖరి . బాగాలేదని, దానిని అభివృద్ధి చేయడమో మూసి వేయడమో దాన్ని గూర్చి మీరు ఆలోచించుకోవలసిందిగా చెప్పడం జరిగింది.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- అధ్యక్షా, వారు చెప్పిన సూచనను పాటించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాన్ని క్రమబద్ధీకరించుటకు కంట్రోలు రూములను ఏర్పాటు చేయుట

ప్రశ్న. నెం. 58(3942 )

సర్వశ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు(నందిగామ), కె.రేవతీపతి (టెక్కలి)- గౌరవనీయులైన ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ల తక్షణ పర్యవేక్షణకై హైదరాబాదులోను, జిల్లా కేంద్రాలలోను కంట్రోలు రూములను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందా?
ఆ. పత్తి, వరి, మొక్క జొన్న, రైతులు తమ ఉత్పత్తులను విక్రయించడంలో ఎదుర్కొంటున్న ఇక్కట్లను తొలగించుటకై ఆ ఏర్పాట్లు చేసిన విషయం నిజమేనా?
ఇ. అయితే, దానిని ఎప్పుడు అమలు చేస్తారు?

**ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి (డా. కోడెల శివప్రసాదరావు):-**

అ. అవునండీ.
ఆ. అవునండీ.
ఇ. ఇప్పటికే అమలు చేయడం జరిగింది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు :- అధ్యక్షా, ముఖ్య మంత్రి ఒత్తిడి మీదుగా కాటన్ కార్పొరేషన్ ఇండియా వారు పదహారున్నర లక్షల క్వింటాల్స్ పత్తి కొన్నప్పటికీ కూడా ప్రయివేట్ వ్యాపారస్తులు, 11 లక్షల క్వింటాల్స్ ప్రత్తి కొన్నప్పటికీ కూడా మార్కెటులో యింకా రైతుల వద్ద రెండు లక్షల బెయిల్స్, అంటే, 11 లక్షల క్వింటాల్స్ ప్రత్తి వుంది. ఈజిప్ట్ నుంచి, అర్జింటీనా నుండి కూడా నాలుగు శాతం తక్కు వ వడ్డీతో ప్రత్తి దిగుమతి అవసరం ఉండటం మూలంగా, రైతాంగం ఈ రోజు ప్రయివేటు వ్యాపారస్థులు రాక సిసిఐ వాళ్లు ఎమ్ఎస్‌పి రేటుకి పెట్టి పోటీపడి కొనకపోవడం మూలంగా వద్ద వున్న 11 లక్షల క్వింటాల్స్ ప్రత్తి కూడా అలాగే వుంది . కనుక రైతాంగం ఆందోళనలో వున్నారు. కాబట్టి దిగుమతి సుంకం 10 శాతం అని, 25 శాతం వరకు పెంచడం ఒక విధంగా అలాగే సిసిఐ వారు ప్రయివేట్ వ్యాపార సంస్థలు పోటీపడితే గానీ ఈ 11 లక్షల క్వింటాల్స్ ప్రత్తి కి రేటు వచ్చే పరిస్థితి వుంది తప్ప మరొకటి కాదు. మంత్రి గారు దాని మీద దృష్టి పెట్టి ప్రత్తి రైతులను ఏ విధంగా ఆదుకుంటారని మీ ద్వారా అడుగుతున్నాను.

అదే విధంగా మిర్చి విషయంలో చూసినట్లయితే గుంటూరులో హైబ్రిడ్ వెరయిటీస్ బాగా ప్రొడక్షన్ రావడంతో , గుంటూరు మార్కెట్ యార్డ్‌లో దాదాపు ప్రతి రోజూ 25 వేలు క్వింటాల్స్ రావడం మూలంగా రేటు బాగా డౌన్‌గా వుంటే, క్వింటాల్ రూ. రెండు వేలో ఎంతో ఉంది. ఈ రోజు మిర్చి రైతుకు కూడా బంగ్లా దేశ్‌లో మంచి రేటు వుంది. కాబట్టి ఎక్స్‌పోర్ట్ మార్క్‌ఫెడ్ ద్వారా గాని , నాఫెడ్ ద్వారా గాని రేటు బాగా వచ్చే విధంగా ఈ రైతుబంధు పథకం ద్వారా మార్కెట్‌యార్డుల ద్వారా వరంగల్, ఖమ్మం, నందిగామ, గుంటూరులలో ఎక్స్‌పోర్ట్ జోన్‌లో దీనిని ఎక్స్‌పోర్ట్ చేసి రైతాంగం రెండు వేల కంటే రేటు యింకా ఎక్కువ రేటు వచ్చేలా మంత్రి గారు చర్యలు తీసుకో వలసిందిగా కోరుతూ, అందుకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా అడుగుతున్నాను.

ఉ.8.50

డా కోడెలశివప్రసాదరావు: అధ్యక్షా, ఇప్పటికే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 50 కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రత్తి కొనడం జరుగుతూవున్నది. మినిమమ్ ధర 1675 రూపాయల నుంచి 1875 రూపాయలు క్వింటాలు ఉన్నది. గతంలో సిసిఐ వాళ్లు రైతు దగ్గర ప్రత్తి కొన్న తరువాత ట్రాన్సుపోర్టు, లోడింగ్, అన్‌లోడింగ్ ఇట్లాంటి విషయ ంలో కొంత ఇబ్బంది జరుగుతూవున్నది. ఇటీవలనే ముఖ్యమంత్రిగారు సిసిఐ చైర్మన్‌ను పిలిచి చెప్పడం జరిగింది. సిసిఐ వాళ్లు మిడిల్‌మెన్ దగ్గర కొంటున్నారు, రైతు దగ్గర కొనడంలేదు అపోహ ఉన్నప్పుడు దానిని కూడా క్లియర్ చేయడం జరిగింది. తప్పకుండా రైతుల దగ్గరనే సిసిఐ కొనేటట్లు చేయడం జరిగింది. సిసిఐ వాళ్లు భారతదేశంలో కొన్న ప్రత్తిలో సగభాగం ఆంధ్రప్రదేశ్ నుంచే కొనుగోలు చేస్తున్నారు. ఇంకా కావాలంటే కొత్త కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని సిసిఐ వాళ్లు చెప్పడం జరిగింది. ఈ సమస్య వచ్చినప్పుడు కూడా సిసిఐ వాళ్లు తప్పకుండా రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని చెప్పడం జరిగింది. ప్రభుత్వం మార్కెట్ యార్డులలో అమలు చేయడానికి మార్కెటింగ్ శాఖ ద్వారా పర్యవేక్షణ చేస్తూవున్నాము. గౌరవ సభ్యులు మిర్చి గురించి చెప్పారు. మిర్చికి రైతుబంధు పథకం వర్తిస్తుంది ఇప్పటిదాకా కోటి రూపాయలు ఖర్చు పెట్టాము. రైతుకు ఇంకా ధర రాకపోయినట్లయితే కోల్డు స్టోరేజ్‌లో పెట్టుకోడానికి రైతుబంధం పథకం వారికి వర్తిస్తుంది. గత 3,4 రోజుల నుంచి క్వింటాలు 300 రూపాయలకు ధర తగ్గిన నేపద్యంలో ఈ నెల 27వ తేదీ నుంచి మార్కెఫెడ్ రంగంలోకి దిగి కనీసం క్వింటాలకు 2400 రూపాయలు వచ్చేటట్లు చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఎఫ్‌సిఐ నిబంధనలు రైతులకు అంత అనుకూలంగా లేకపోవడంవలన రైతులు ఎఫ్‌సిఐ ద్వారా కంటే కూడా దళారులకే ఎక్కువగా అమ్ముకుంటున్నారు. దీనిని సరళీకృతం చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వున్నదా? అని మీద్వారా అడుగుతున్నాను. ఈ రోజు రైతులు మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి ధాన్యాన్ని అమ్మాలంటే వాళ్లకి ట్రాన్సుపోర్టు ఖర్చు ఎక్కువగా వస్తుంది. కాబట్టి సెంటర్సు ఏర్పాటు చేసే యార్డ్సు ద్వారానే కొనుగోలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ రోజు దళారుల వ్యవస్థ గ్రామాలలో చాలా ఎక్కువగా వున్నది . దళారులు రైతుల దగ్గర నుంచి వరి, మిగతా ధాన్యాలు కొనడం వారు ఐపి పెట్టిపోవడం వల్ల మా ప్రాంతాలలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ దళారీ వ్యవస్థను తగ్గించి యార్డుల ద్వారానే రైతులు అమ్ముకొనే విధంగానే చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు): అధ్యక్షా, ప్రత్తికి 1900 రూపాయలు మినిమమ్ సపోర్టు ప్రైస్ వుంటే ఈ రోజు సిసిఐ 1700 రూపాయలు ఇచ్చే పరిస్థితులు ఉన్నాయి. ట్రాన్సుపోర్టు ఎక్స్‌పెండిచర్ సిసిఐ భరించేలాగా కేంద్ర ప్రభుత్వం మీద ముఖ్యమంత్రిగారు ఒత్తిడి తీసుకొచ్చే విధంగా పోయినసారి డి.డిఆర్.సి. మీటింగ్‌లో రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. అప్పుడు మంత్రిగారు కూడా ఉన్నారు. ట్రాన్సుపోర్టు ఎక్స్‌పెండించర్ సిసిఐ భరించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు

తీసుకుందా? సిసిఐ ఒక ట్రేడరు కన్నా అన్యాయంగా వున్నది . యార్న్ స్టేబుల్ క్వాలిటి వుంటే తప్ప కొనకుండా ఉండేటటువంటి పరిస్థితి వున్నది. ప్రత్తి పండించిన రైతు మిల్లుకు తీసుకొనివస్తే సిసిఐ వాళ్లు ప్రయివేటు ట్రేడర్సు లాగా ప్రవర్తిస్తున్నారు. మార్కెఫెడ్ లైన్‌లోకి వస్తుందని అంటున్నారు, మార్కెఫెడ్, నాఫెడ్, లేకపోతే సిసిఐ వాళ్లు వ్యాపార దృష్టితో కొంటున్నారు కాని ప్రభుత్వం రైతును ఆదుకొనేటటువంటి పరిస్థితి ఎక్కడ కనపడడం లేదు. ఇవాళ రైతును ఆదుకోడానికి మీరు ట్రాన్సుపోర్టు ఎక్స్‌క్లూడ్ చేస్తూ ప్రభుత్వం ఆర్డర్సు ఇచ్చిందా? మిర్చి విషయం 4,5 సంవత్సరాల నుంచి మాట్లాడుతున్నాము మీరు చూస్తున్నారు. మిర్చి కి కూడా టొబాకో బోర్డు లాగా, మిర్చి బోర్డు ఏర్పాటు చేసే చర్యలు తీసుకొంటున్నారా?

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, 50 సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు భద్రాచలంలో కూడా సిసిఐ కేంద్రం ప్రారంభం చేశారు కాని మూసి వేశారు. ఇవాళ రైతాంగం అయోమయం అయి ప్రయివేటు వ్యాపారస్థులను ఆశ్రయించే పరిస్థితి వచ్చింది. మొత్తం రైతాంగం ఆందోళన చెందుతున్నారు. మా దగ్గర మిర్చి ప్రధానమైన పంట. ఇవాళ రైతాంగం గుంటూరు, లేకపోతే ప్రక్కన ఉన్నటువంటి సరిహద్దు రాష్ట్రం ఛత్తీస్‌ఘడ్ లోని జగ్దల్‌పూర్ వెళుతున్నారు. మార్కెఫెడ్ ఏర్పాటు చేయడం ద్వారా భద్రాచలంలో మిర్చి రైతాంగానికి మేలు కల్గుతుందని చెప్పి మీద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్.పి.భంజ్‌దేవ్(సాలూరు): అధ్యక్షా, ఈ మధ్య విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో ప్రత్తి పండిస్తున్నారు. నా సాలురు నియోజకవర్గంలో 40 వేల ఎకరాలలో ప్రత్తి పంట పండిస్తున్నారు. సుమారు రెండు కోట్ల 50 లక్షల క్వింటాళ్లు ప్రత్తి ఉత్పత్తి అవుతుంది. మా నియోజకవర్గ పరిధిలో కొనుగోలు కేంద్రాలు అయినటువంటి సిసిఐ, మార్కెఫెడ్ లేకపోవడంవల్ల దళారుల బారిని పడి నష్టపోతున్నారు. సిసిఐ, మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని మీ ద్వారా తెలియచేసుకుంటున్నాను.

డా గోగినేని ఉమ(తెనాలి): అధ్యక్షా, డెల్టా ప్రాంతంలో ఎక్కువగా మార్కెట్ యార్డుల కంటే కూడా గ్రామ స్థాయిలోనే క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. కాబట్టి ప్రొక్యూరుమెంటు సెంటర్సును గ్రామ స్థాయిలోనే ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉన్నదా? కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐ ద్వారా ధాన్యం ప్రొక్యూరుమెంటును నిలిపివేసే ఆలోచన ఉన్నది. దాని మీద రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం ఏమిటని మీ ద్వారా తెలియచేయమని కోరుతున్నాను.

డా. ఎం .పెదరత్తయ్య(ప్రత్తిపాడు): అధ్యక్షా, సిసిఐ ప్రత్తి కొనుగోలు చేసిన దగ్గర నుంచి ట్రాన్సుపోర్టు చార్జిస్ భరిస్తామని డిసిషన్ తీసుకోవడం జరిగింది. కాని ఎక్కడ అమలు జరగడంలేదు. మీద్వారా మంత్రిగారిని క్లియర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మార్కెఫెడ్ రంగంలోకి దిగింది ప్రభుత్వం యాక్సెప్టు చేయడం జరిగింది. కాని మిర్చికి రోజు,రోజుకు వంద ల్లో తేడా వచ్చి ధరలు తగ్గిపోతున్నాయి . మార్కెఫెడ్ రంగంలోకి దించితే కాని రైతుకు వెసులుబాటు కలగదు . దానికి వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ కొనుగోలులో జోక్యం చేసుకుంటున్నది. పెద్ద మొత్తంలో కొనకపోయినా మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్‌లో 18వేల క్వింటాళ్లు కొనడం జరిగింది. ఈ కొనుగోలు అమ్మకాలు కూడా కొన్ని దశాబ్దాలుగా సాంప్రదాయం ప్రకారం జరుగుతున్నాయి. తెలంగాణా ప్రాంతం వచ్చేటప్పటికి రైతులు పండించిన అన్నీ ఉత్పత్తులు కూడా మార్కెట్ యార్డులలోనే లావాదేవీలు జరుగుతాయి. కోస్తా, రాయలసీమ జిల్లాలో పేరుకు అయితే మార్కెట్ యార్డులు ఉన్నాయి కానీ లావాదేవీలు అన్నీ మిడిల్‌మెన్, మిల్ పాయింట్సు, గ్రామాలలో జరుగుతున్నటువంటి వ్యవస్థ వుంది. రైతులను మనం కూడా ప్రోత్సహించవలసిన అవసరం వుంది. దళారీలు నాణ్యత ప్రమాణాలు తక్కువ చూపించి

తక్కువ ధరకు కొంటున్నారు. రైతును ఆదుకోవాలంటే అన్‌రెగ్యులేటెడ్‌ను రెగ్యులేట్ చేయవలసిన అవసరం వున్నది. రైతుకు కనీస మద్దతు ధర రాకపోయినట్లయితే ప్రభుత్వం ఎఫ్‌సిఐ ద్వారా కానీయండి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా కానీ మార్కెట్‌లో కొనుగోలు చేసి మిల్లర్లకు గట్టి పోటీగా వుండి రైతులకు మినిమమ్ సపోర్టు ప్రయిస్ వచ్చేటట్లు చేస్తున్నాము. గత సంవత్సరాలతో పోలిస్తే ఇప్పుడు మంచి ధర వచ్చిన సంగతి, అనేక చోట్ల రైతులకు కనీస మద్దతు ధర కన్నా కూడా ఎక్కువ వచ్చిన సంగతి ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈరోజు దిగుబడులు బాగా ఉన్నా కూడా రైతుకి పూర్తిగా న్యాయం జరగలేదని చెప్పి నేను అనుకుంటున్నాను. నాణ్యతాప్రమాణాలు బట్టి 1675 నుంచి 1875 రూపాయల వరకు క్వింటాలు కొనుగోలు చేస్తున్నారు. రెండు లక్షల మెట్రిక్ టన్నులే కాకుండా రైతు ఎంతవరకు అమ్మితే అంతవరకు కూడా చివరిదాకా కూడా రైతు దగ్గర ప్రత్తి కొనుగోలు చేస్తామని సిసిఐ వాళ్లు చెప్పడం జరిగింది. వారు చెప్పడమే కాకుండా ప్రభుత్వం తరుపున మనం కూడా మానిటర్ చేస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

ఉ.9.00

అదేవిధంగా ట్రేడర్స్ కొన్నిచోట్ల రైతులను డిస్‌కరేజ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని సి.సి.ఐ. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లటం జరిగింది. కలెక్టర్, మార్క్‌ఫెడ్, మార్కెటింగ్ అధికారులు పర్యవేక్షణ చేసి ఇటువంటి ప్రోయాక్టివిటీస్ చేసేవారిని అరికట్టటం జరిగింది. ఛిల్లీస్, స్పైసెస్ బోర్డు పరిధిలోకి వస్తాయి. ఛిల్లీస్ బోర్డ్ ఏర్పాటుకోసం మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు జరిపే ప్రయత్నాలు చేస్తోంది. రాజయ్యగారు భద్రాచలంలో కొనుగోళ్లు జరగటంలేదని చెప్పారు. సి.సి.ఐ. వారు భద్రాచలంలో 1800 క్వింటాళ్లు కొనుగోలు చేశారు. వరంగల్, ఖమ్మం జిల్లాల్లో సి.సి.ఐ. వారు కొనుగోలు చేయటం కోసం గోడౌన్ ఫెసిలిటీ లేదంటే వాటిని కూడా ప్రొవైడ్ చేయటం జరిగింది. కేంద్రప్రభుత్వం ఇటీవల ధాన్యం ప్రొక్యూర్‌మెంట్‌ను డీసెంట్రలైజ్ చేసి ఎఫ్.సి.ఐ. జోక్యం లేకుండా రాష్ట్రంలో కొనుగోళ్లు చేసుకోవాలంటే దానిని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. గతంలో జరుగుతున్న విధంగా ఎఫ్.సి.ఐ. ద్వారా కొనుగోళ్లు జరపాలని కోరటం జరిగింది. గౌరవసభ్యులు రత్తయ్యగారు సి.సి.ఐ. వారు చెప్పిన ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జెస్ అమలుచేయటం లేదని చెప్పారు. ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఎక్కడైనా అమలుచేయనట్లయితే వెంటనే సి.సి.ఐ. దృష్టికి తీసకువచ్చి అవి అమలుజరిగేట్లు చూస్తామని, రైతులకు లాభం చేకూరుస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## స్థాయి పెంచిన పాఠశాలలో వసతులు

ప్రశ్న సంఖ్య.59 (3812-కె)

శ్రీ అసదుద్దీన్ ఒవైసి(చార్మినార్), శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్), శ్రీ సున్నం రాజయ్య – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖామంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. గత మూడు సంవత్సరాలలో ఎన్ని పాఠశాలల స్థాయిని పెంచారు? వాటి ప్రమాణాలను మెరుగుపరచటానికి ఏవైనా అదనపు పదవులను, సదుపాయాలను సమకూర్చారా? అయితే సంబంధించిన వివరాలేమిటి?

ఆ. 2000-01లో ఎన్ని పాఠశాలల స్థాయిని పెంచారు? సమకూర్చిన సదుపాయాల వివరాలేమిటి?

పాఠశాల విద్యాశాఖామంత్రి (శ్రీ మండవ వెంకటేశ్వరరావు):

అ. గత మూడు సంవత్సరాలలో 5685 ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగాను, 665 ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగాను స్థాయిని పెంచడమైనది. ప్రభుత్వం 2001-02లో ఈ పాఠశాలల కోసం 23,058 ఉపాధ్యాయ పదవులు మంజూరుచేసింది. 1998 నుండి 2001 వరకు ప్రాథమిక పాఠశాలల కోసం 25,000 అదనపుస తరగతి గదులను నిర్మించడమయినది. ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వీలుగా ఇంగ్లీషు, భౌతిక శాస్త్రబోధన కోసం 15,968 ఎస్.జి.టి. పదవులను స్కూల్ అసిస్టెంట్ పదవులుగా స్థాయిని పెంచడమయినది.

ఆ. 2000-01లో 446 ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా స్థాయిని పెంచడమయినది. 259 ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా స్థాయిని పెంచడమయినది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I would like to know from the Hon'ble Minister that out of 5,685 Primary Schools which were upgraded into Upper Primary Schools and 656 Upper Primary Schools which were upgraded into High Schools in the last three years, how many Urdu medium schools were upgraded to Upper Primary Schools and into High Schools. Out of 23,058 teacher posts which have been sanctioned in the year 2001-2002, how many posts were sanctioned for Urdu Medium and out of 25,000 additional class rooms that have been constructed, I would like to know as to how many have been constructed for urdu medium.

Madam Speaker, in the year 2000-2001, not even a single Urdu Medium school has been upgraded into a high school. An assurance was given by the Hon'ble Minister and also by his predecessor in this august House last year during September Assembly Session that 34 Urdu Medium Upper Primary Schools of Hyderabad City will be upgraded into High Schools. I would like to know the reason as to why the said promise has not been fulfilled. Let the Hon'ble Minister specifically answer to the questions I have raised.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా గతంలో ఇదే హౌస్‌లో మంత్రిగారు 37 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ స్థాయిని పెంచటం, అందుకు కావలసిన 47 మంది టీచర్స్‌ను రిక్రూట్ చేయటానికి ప్రోగ్రామ్ తీసుకోవటం జరుగుతోంది. సర్వ శిక్షా అభయాన్ కార్యక్రమాలు చేపట్టటం జరిగింది. ఇప్పుడు ఇంప్లిమెంట్ చేయటం జరుగుతోంది. اس سال پروگرام میں شامل کر لیا گیا ہے اس کو روبعمل لانے کیلئے آرڈر دیے گئے ہیں అదనంగా వారు అడిగిన ఉర్దూ మీడియంలో 1,047 పాఠశాలలు మంజూరుచేయటం జరిగింది. అందులో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 973 స్కూల్స్‌లో ఉర్దూ మీడియం తీసుకోవటం జరిగింది. 72 పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయటం జరిగింది. 18 ఉన్నత పాఠశాలలో ఫర్నిచర్‌ను గ్రాంట్-ఇన్-ఎయిడ్ క్రింద తీసుకుని ఇన్‌క్లూడ్ చేయటం జరిగింది. ఈ సంవత్సరం కూడా 1,293 ఉపాధ్యాయులను ఉర్దూ మీడియం కోసం తీసుకోవటం జరిగింది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I would like to know as to whether the Hon'ble Minister is going to fulfil the assurance given on the Floor of the House because this academic year is going to finish. I have met the Hon'ble Minister so many times. I have also met with the officials of the Department many a time. I have wasted their time and also my time. Let the Hon'ble Minister give a categorical assurance as to whether they are going to upgrade 35 Upper Primary Schools in the twin cities. As such, not even a single urdu medium school has been upgraded into a high school.

Secondly, with regard to removal of roster system. The Government has filled up 23,000 teacher posts and 15,968 SGT posts. Madam Speaker DSC counselling is going on. Through you, I would request the Hon'ble Minister to immediately remove the roster system. More than, 800 urdu teacher posts are lying vacant. For example, in Guntur 28 posts are notified. Only one post was meant for open category. Same is the fate in your own district. The Hon'ble Minister knows very well that

people have gone on bandh in the districts of Adilabad, Kurnool, Nalgonda and everywhere. Let a specific answer be given by the Hon'ble Minister with regard to removal of roster system. Madam Speaker, a statement was given by the Hon'ble Minister that he is going to conduct another D.S.C. If another D.S.C. is conducted, it will create more number of problems. Also, I would like to know with regard to the infrastructure that is being provided in Government Schools.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇంతకుముందు 656 ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయటం జరిగిందని, అదేవిధంగా ఇప్పుడు 259 ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయటం జరిగిందని చెబుతున్నాను. మొత్తం 915 పాఠశాలలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలుగా మారాయి. ఈ సంవత్సరం అప్‌గ్రేడ్ చేసిన 259 పాఠశాలల్లో మాత్రమే సబ్జక్ట్ టీచర్స్‌ను ఇస్తున్నారు. అంతకుముందు అప్‌గ్రేడ్ చేయబడిన 656 పాఠశాలలకు మీరు ఇవ్వటంలేదు. ఇది వాస్తవం అంటున్నారు. ఇది నిజమా, కాదా? మంత్రిగారి (ఆ) ప్రశ్నకు సమాధానం చాలా వేగ్‌గా ఉన్నది, "2000-01లో 446 ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలలుగా స్థాయిని పెంచడమయినది. 259 ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా స్థాయిని పెంచడమయినది" అని మాత్రమే చెప్పారుగాని సదుపాయాలగురించి మాత్రం చెప్పలేదు. అప్పర్ ప్రైమరీ స్కూల్ బోర్డు హైస్కూల్‌గా మారిస్తే సరిపోతుందా? మీరిచ్చే ఫర్నిచర్ మాటేమిటి? కనీసం బ్లాక్‌బోర్డ్స్ కూడా అక్కడ లేని పరిస్థితి ఉన్నది. ఈ పద్ధతిలో వెళితే విజన్ 2020 వస్తుందా? దయచేసి వివరాలు చెప్పండి.

ఉ.9.10

శ్రీ కొండబాల కోటేశ్వర రావు(మధిర) : అధ్యక్షా, ఈమధ్య ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిన స్కూళ్లకు కావలసిన ఉపాధ్యాయ పోస్టులను ఇచ్చారు. కాని అంతకుముందే కంట్రిబ్యూషన్ కట్టి అప్పర్ ప్రైమరీ స్కూళ్లుగా అప్‌గ్రేడ్ చేయబడిన స్కూళ్లకు టీచర్ పోస్టులు మంజూరు కాలేదు. కాబట్టి ఆ స్కూళ్లకు కూడా వెంటనే ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని కోరుతున్నాను.

డా.జి.కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, ఎటువంటి నిబంధనలకు లోబడి ఈ స్కూళ్లను ఒక స్థాయి నుండి మరొక స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తున్నారు? ఆ విధంగా అప్‌గ్రేడ్ చేసిన తరువాత ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాకుండా ఉన్న స్కూళ్లు జిల్లాలవారీగా ఎన్ని ఉన్నాయో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే తెలుగు పండిట్, హిందీ పండిట్, లెక్కలు, సైన్స్ ఈవిధమైన టీచర్లు లేని పాఠశాలలు అనేకం ఉన్నాయి. 2000-2001 సంవత్సరంలో అప్‌గ్రేడ్ చేసిన స్కూళ్లకు మాత్రమే టీచర్లను ఇవ్వడం జరిగిందని మంత్రి గారు చెప్పడం జరిగింది. అంతకుముందు అప్‌గ్రేడ్ చేసిన స్కూళ్లకు ఉపాధ్యాయులను భర్తీ చేయనందువల్ల ఉత్తీర్ణతా శాతం తగ్గిపోతున్నది. ఈ ఉపాధ్యాయుల నియామకం గురించి మంత్రి గారు చెబుతూ ఒకసారి 6173పోస్టులను, ఒకసారి పదివేల పోస్టులను మరొకసారి 23 వేల పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పై పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసినందువలన వాటికి అదనపు తరగతి గదుల అవసరం ఏర్పడుతున్నది. అటువంటి వాటి నిర్మాణం చేపట్టేటప్పుడు బాలికలను దృష్టిలో పెట్టుకొని వారికి అవసరమైన టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తారా లేక అదనపు గదులు నిర్మించేటప్పుడే అటువంటి ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసినప్పటికీ తగిన వసతులు లేకపోవటంవల్ల ఉన్న తరగతి గదుల్లోనే అడ్‌జస్ట్ చేసుకుంటున్నారు. టీచర్లు కూర్చోటానికి కుర్చీలు కూడా లేని పరిస్థితి ఉన్నది. అప్‌గ్రేడ్ చేసిన స్కూల్స్‌కు ఇంతవరకు టీచర్స్ నియామకం జరగలేదు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలోని స్కూళ్లలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల ఆ

ప్రాంతాలలోని విద్యార్థులు చదువులో వెనుకబడిపోతున్నారు. మా ఖమ్మం జిల్లాలోని చినమడిసిటేరు, చాగడ లాంటి మారుమూల ప్రాంతాల్లో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. కాబట్టి ఆయా స్కూల్స్‌కు అవసరమైన సైన్స్, లెక్కలుసోషల్ స్టడీస్ మొదలైన ఉపాధ్యాయ పోస్టులను ఎప్పటిలోగా భర్తీచేస్తారు? అదేవిధంగా అదనపు తరగతి గదులను ఎప్పటిలోగా ఏర్పాటుచేస్తారు?

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి(నర్సాపూర్): అధ్యక్షా, స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేయటానికి కార్పస్ ఫండ్ అవసరంలేకుండా చేస్తామని ముఖ్యమంత్రిగారు ఇదే శాసనసభలో చెప్పారు. కాని అక్కడ పరిస్థితి భిన్నంగా ఉంది. కార్పస్ ఫండ్ లేకుండా అప్‌గ్రేడ్ చేయమని అధికారులు చెబుతున్నారు. కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు ప్రత్యేకమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. డి.ఎస్.సి. రిజల్ట్స్ రాకముందే కొన్ని స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేసి వాటికి ఉపాధ్యాయ పోస్టులని మంజూరుచేయటం జరిగింది. కాని మూడు, నాలుగు సంవత్సరాల క్రితం అప్‌గ్రేడ్‌చేసిన స్కూల్స్‌కు ఇప్పటివరకు ఉపాధ్యాయ పోస్టులు మంజూరుచేయటం జరగలేదు. వాటిని ఎప్పటిలోగా మంజూరుచేస్తారు? అదేవిధంగా అప్‌గ్రేడ్ చేసిన స్కూల్స్‌కు అదనపు తరగతి గదులను ఎప్పటిలోగా ఏర్పాటుచేస్తారు?

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు అసదుద్దీన్ ఒవైసీగారు చెప్పినట్లు హైదరాబాద్‌లో 28 స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేయటం జరిగింది. వారు చెప్పిన మిగతా 37 స్కూల్స్‌ను ఈ సంవత్సరం అప్‌గ్రేడ్ చేయటానికి చర్యలు తీసుకుంటున్నాము. అంతేకాకుండా వారు ఉర్దూ టీచర్ల నియామకం గురించి అడిగారు. 1633 ఉర్దూ టీచర్స్ పోస్టులకు నోటిఫై చేశాము. మిగిలిన వాటికి సంబంధించి రోస్టర్ పాయింట్ల ఇబ్బందులవల్ల చేయలేకపోయామని అందరికీ తెలుసు. అయినప్పటికీ దానిని దృష్టిలో పెట్టుకుని రిలాక్సేషన్ కొరకు ప్రయత్నిస్తున్నాము. దానికి సంబంధించి ఉత్తర్వులు జి.ఎ.డి. నుండి రాగానే వాటిని కన్‌వర్ట్‌చేసి ఇవ్వటానికి ప్రయత్నిస్తాము.

SRI ASADUDDIN OWAISI: Please put a time-frame. Is it five days or one week? How many days' time do you want?

SRI MANDAVA VENKATESWARA RAO: I think it is not so easy to say. The Government is taking initiative. We are clearing it. I am making it clear to you to that extent.

SRI ASADUDDIN OWAISI: Time-frame may be fixed like 10 days or 15 days or one month.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: ఎప్పటిలోగా పూర్తిచేస్తామనేది చెప్పటం సాధ్యంకాదు, అయినా ప్రభుత్వం సిన్సియర్‌గా ప్రయత్నిస్తున్నది. మైనార్టీల విద్యకోసం రూ.40 కోట్లతో ఒక ప్రోగ్రామ్ తయారుచేయటం జరిగింది. దానికి సహాయం చేయటానికి కేంద్రప్రభుత్వం ఎస్యూరెన్స్ ఇచ్చింది. దానికోసం టెంటెటివ్‌గా రూ.3 కోట్లు రిలీజ్ చేశారు. ఆ కార్యక్రమం క్రింద 6 జిల్లాల్లో, 9 బ్లాకుల్లో అమలుచేయటం జరుగుతుంది. ఉర్దూ మీడియం టీచర్లకు సంబంధించి కొంతమంది సభ్యులు అడిగారు. అప్‌గ్రేడ్ చేసిన స్కూల్స్‌లో టీచర్లు లేరని చెప్పారు. ఈ సంవత్సరం రిమోట్ ఏరియాస్‌కు సంబంధించిన స్కూల్స్‌లో అదనపు టీచర్ల నియామకం కోసం చర్యలు తీసుకున్నాము. అందులో తెలుగు పండిట్స్, హిందీ పండిట్స్, మాథ్స్, సైన్స్, సోషల్ స్టడీస్ మొదలగు డిసిప్లిన్స్‌లోని ఖాళీలను భర్తీచేయటానికి చర్యలు తీసుకున్నాము. 5,650 ప్రైమరీ స్కూల్స్‌లో నియామకం కొరకు ప్రాసెస్ పూర్తి అయినది. 17,408 మంది ఉపాధ్యాయుల నియామకం కొరకు కార్యక్రమం పూర్తి అవుతున్నది. అవి ప్రాసెస్‌లో ఉన్నాయి. మిగిలిన వాటిని ఈ సంవత్సరంలో భర్తీచేసే ఆలోచనతో ఉన్నాము. గౌరవసభ్యులు నరసింహయ్యగారు చెప్పినట్లు రిమోట్ ఏరియాలో ఉన్న ప్రాంతాల్లోని స్కూల్స్ విషయంలో ప్రభుత్వమే ఇనిషియేషన్ తీసుకుని వాటిని అప్‌గ్రేడ్ చేయటం జరిగింది. వాటికి తగిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఈ సంవత్సరం చర్యలు తీసుకుంటున్నాము. త్వరలోనే అప్‌గ్రేడ్ చేసిన స్కూల్స్‌కు అదనపు

గదులను నిర్మాణం చేయడం కోసం చర్యలు తీసుకోవటం జరుగుతుంది. వాటికి ఉపాధ్యాయులను నియమించడం కూడా జరుగుతుంది. అలాగే కొంతమంది సభ్యులు బాలికల కొరకు టాయ్‌లెట్ సౌకర్యాలగురించి ప్రస్తావించారు. వాటికొరకు ప్రయారిటీ ఇచ్చి కాంపౌండ్‌వాల్‌తో సహా కంప్లీట్ చేయటానికి చర్యలు తీసుకుంటున్నాము. అవసరమైతే వీటిని ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద తీసుకోవటానికి, ఇంకా అవసరమైన నిధులను ప్రభుత్వం ఇచ్చి వాటిని పూర్తిచేయటం జరుగుతుంది.

ఉ 9.20

స్కూల్స్, టీచర్స్‌తోబాటు అదనంగా మెటీరియల్ కూడా ఇస్తున్నారా అని గౌరవ సభ్యులు అడిగారు. సైన్స్ మెటీరియల్ గాని, టీచర్స్ లెర్నింగ్ మెటీరియల్ గాని, శానిటరీ ప్రోగ్రాం గాని వీటన్నింటికీ రూ.30, 35కోట్లు అదనంగా ఇచ్చి సమగ్రంగా స్ట్రెంగ్తెన్ చేస్తున్నామని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయబడిన 656 స్కూల్స్‌కు టీచర్స్‌ను ఇస్తున్నారా, లేదా? ఇవ్వకపోతే తల్లిదండ్రులనే పెట్టుకోమంటే పెట్టుకుంటారు.

శ్రీ మండవ వెంకటేశ్వరరావుః ఆవిధంగా ప్రోత్సహిస్తే సంతోషం . ప్రభుత్వం చేయలేని కార్యక్రమం అంటూ వుందా?

## కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలలో పాఠశాల భవనాల నిర్మాణం

ప్రశ్న నెం.60(3904)

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు)– గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. అక్షరాస్యతా లక్ష్యాలను సాధించడంలో భాగంగా కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలలో పాఠశాల భవనాల నిర్మాణం కోసం ఏదేని మొత్తాన్ని మంజూరు చేయడం జరిగిందా?
ఆ. అయితే ఆ వివరాలు ఏమిటి?

**శ్రీ మండవ వెంకటేశ్వరరావుః**

అ. అవునండీ
ఆ. పాఠశాల భవనాల నిర్మాణం కోసం డిపిఇపి, పిఎంజివై, ఆర్థిక సంఘం వివిధ కార్యక్రమాలు, ఆర్థిక సంఘం క్రింద కడప జిల్లాకు రూ. 25.02కోట్లు, అనంతపురం జిల్లాకు రూ.22.38కోట్లు, కర్నూలు జిల్లాకు రూ. 18.13కోట్లు కేటాయించడమైంది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు నేను అడిగిన దానికి సరైన సమాధానం చెప్పలేదు, దానికి నిరసనగా నేను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డిః అధ్యక్షా, కడప జిల్లాలో ఎన్ని పాఠశాలలు అద్దె భవనాలలో పని చేస్తున్నాయి, ప్రభుత్వం వాటికి సంవత్సరానికి ఎంత అద్దె చెల్లిస్తోంది? పడిపోయే పరిస్థితుల్లో వున్న భవనాలలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న విషయం వాస్తవమేనా? ఇందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎన్ని పాఠశాలలు నిర్మాణంలో వున్నాయి? ఎన్ని పాఠశాలల నిర్మాణం పూర్తి అయింది? ఇంకా నిర్మాణ దశలో ఎన్ని వున్నాయి?వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. కడప జిల్లాకు రూ.25కోట్లు, కర్నూలు జిల్లాకు రూ.18కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ఈ డబ్బును అక్కడే జిల్లాలోనే ఖర్చు పెడతారా? డబ్బు వాపసు చేయబడుతున్నాయని అంటున్నారు, ఎప్పటిలోగా ఈ బిల్డింగులు పూర్తి చేస్తారు? ఇచ్చిన డబ్బులు ఖర్చు చేయకుండా, చెట్ల క్రింద, అద్దె ఇళ్లల్లో పాఠశాలలను నడుపుతున్నారు. ప్రభుత్వం ఏమో రాష్ట్రంలో విద్యకు ప్రాధాన్యతను ఇవ్వాలని చెబుతోంది. అయితే పాఠశాలలను చెట్ల క్రింద, సత్రాలలో నడుపుతున్నారు. చాలా వరకు పాఠశాలలను అద్దె భవనాలలోనే నడుపుతున్నారు. ఇచ్చిన డబ్బులను ఖర్చు పెట్టడం లేదు. ఈ బిల్డింగుల విషయానికి సంబంధించి ఏదైనా టైమ్ బౌండ్ ప్రోగ్రాము పెట్టుకుని వాటిని పూర్తి చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వుందా? ఎప్పటిలోగా అన్ని జిల్లాల్లో పాఠశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేస్తారు? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వరరావుః అధ్యక్షా, వరదరాజులు రెడ్డిగారు అడిగిన దానికి సంబంధించి, కడప జిల్లాలో డిపిఇపి క్రింద రూ.17.89కోట్లు, పిఎంజివై క్రింద రూ.2.18కోట్లు, ఏరియా ఇంటెన్సివ్ కార్యక్రమం క్రింద 3.47కోట్లు, ఇన్ కంప్లీట్ బిల్డింగులకు 1.41కోట్లతో కార్యక్రమం తీసుకోవడం జరిగింది. మొత్తం బిల్డింగులు దాదాపు 1524 చేపడితే అందులో 1461 బిల్డింగులు కంప్లీట్ చేశారు. మిగతా వాటిని కంప్లీట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం . కొంత అమౌంటు ఎస్టిమేషన్ తగ్గిందని, క్యాన్సిల్ అవుతోందని వారు అనుమానం వ్యక్తం చేశారు, ఆ అనుమానం అవసరం లేదు. ఇన్‌కంప్లీట్‌గా వున్న వాటిని పూర్తి చేసి, పూర్తి స్థాయిలో అన్ని స్కూల్ రూమ్స్‌ను కంప్లీట్ చేయడం జరుగుతుంది. పిఎంజివై క్రింద 95 స్కూల్ రూమ్స్ ఇవ్వడం జరిగింది, వాటిని కూడా పూర్తి స్థాయిలో కంప్లీట్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డిః ఇప్పటి వరకు అద్దె భవనాలలో వున్న స్కూల్స్ ఎన్ని? అదే విధంగా చాలా స్కూల్స్ పడిపోయే పరిస్థితుల్లో వున్నాయి, మంత్రిగారు చెప్పిన సమాధానం తప్పు. చాలా వరకు వాళ్ల అధికారులు ఇచ్చిన సమాచారమే చెబుతున్నారు. చాలా చోట్ల స్కూల్స్ లేని పరిస్థితి వుంది. ప్రభుత్వమేమో విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతోంది. ఒక స్కూల్ వున్న చోట స్ట్రెంగ్త్ పెరిగిపోతోంది, రెండవ స్కూల్ కూడా అవసరం . ఎప్పటిలోగా స్కూల్ బిల్డింగులు ఏర్పాటు చేస్తారు?

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, నేను మంత్రిగారిని చాలా క్లియర్‌గా అడిగాను. ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయబడిన 656 స్కూల్స్‌కు సంబంధించి టీచర్స్‌ను ఇస్తున్నారా, లేదా అని అడిగాను. వారేమో ఈ సంవత్సరం చేసిన 250కి సంబంధించి ఇస్తామంటున్నారు, నేను అడిగింది ఒకటి, వారు చెప్పేది ఒకటి. ఆకలవుతోందంటే సెంట్ రుద్దినట్లుంది పరిస్థితి. మంత్రిగారు అస్పష్టంగా సమాధానం చెబుతూ దాటవేస్తున్నారు కాబట్టి నేను నిరసన వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వర రావుః అధ్యక్షా, నరసింహయ్య గారి ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను. గతంలో కొన్ని స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేసుకున్నారు. వారు అన్నట్లుగా కాకుండా, ఆకలిగా వున్న వారిని మేము మరచి పోలేదు. మీకంటె ఎక్కువ ఆకలిగా, సీరియస్‌గా వున్న వారిని ముందుగా అటెండ్ చేస్తున్నాం . మిమ్మలను కూడా తప్పకుండా అటెండ్ చేస్తాం . కేసును బట్టి యాక్ట్ చేస్తున్నాం, ఎమర్జెన్సీ వున్న చోట కాన్‌సంట్రేట్ చేసి ప్రపోజల్స్ రాకపోయినా ప్రభుత్వమే సుమోటో గా తీసుకుని చర్యలు తీసుకుంటోంది. మీరు చెప్పినట్లుగా అప్‌గ్రేడ్ చేసిన స్కూల్స్‌కు టీచర్స్‌ను ఇవ్వడానికి ఫండ్స్‌ను మొబిలైజ్

చేసుకుంటున్నాం . వరదరాజులు రెడ్డిగారు చెప్పిన విషయానికి కచ్చితంగా ప్రాధాన్యత ఇస్తున్నాం . ఈ నాలుగు సంవత్సరాలలో ఎస్ఎఫ్సి, ఒబిబి, జన్మభూమిలో సుమారు 35వేల స్కూల్ రూమ్స్ డిపెప్ క్రింద వున్నాయి, ఇవి చాలడం లేదు, ఇంకా 25, 35వేల స్కూల్ రూమ్స్ కావాలి, దీనికి సంబంధించి సమగ్రమైన ప్రోగ్రాముసు తయారుచేస్తున్నాం . ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాములో విలేజెస్‌లో స్కూల్ బిల్డింగులు కట్టండి, మిగతా వాటికి ప్రయారిటి ఇవ్వండని స్థానిక సంస్థలను కోరుతున్నాం . ప్రభుత్వం కూడా దీనికి రూ. 5, 6 కోట్లు ఖర్చు చేస్తుంది. ఒక బిల్డింగుకు రూ.4కోట్లు ఖర్చు అయ్యే పరిస్థితి వుంది. నిధులను మొబిలైజ్ చేయడానికి పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తున్నాం . సెంట్రల్ అసిస్టెన్స్, లోన్లు తీసుకుని ఎడ్యుకేషన్ క్రింద ఖర్చు చేశారు, వచ్చే రోజుల్లో కూడా అదే విధంగా చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేసున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డిః అధ్యక్షా, ఫుడ్ ఫర్ వర్క్‌లో స్కూల్స్ కట్టుకోమని అంటున్నారు మంత్రిగారు. ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమం ఏవిధంగా జరిగిందో దాని మీద అసెంబ్లీలో కూడా చర్చ జరిగింది. అది కేవలం పనికి ఆహార పథకం మాత్రమే, అది దీనికి ఏవిధంగా వర్తిస్తుంది? ఒక టైమ్ బౌండ్ పెట్టుకుని ఈ స్కూల్ బిల్డింగులన్నింటినీ పూర్తి చేయాలి. ఇన్ కంప్లీట్‌గా వున్న బిల్డింగులు చాలా వున్నాయి, అవి అర్థాంతరంగా మిగిలిపోయాయి. ఈ విషయం గురించి అధికారులతో మాట్లాడితే, ఫండ్స్ లేవని చెబుతున్నారు. అర్థాంతరంగా మిగిలిపోయిన వాటికి ఇమ్మీడియేట్‌గా ఫండ్స్ రిలీజ్ చేయమని చెప్పండి. ఏదో ఒక సమగ్ర ప్రణాళిక తయారు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఒక టైము లిమిట్ పెట్టుకుని దాన్ని పూర్తి చేయమని చెప్పండి.

శ్రీ మండవ వెంకటేశ్వర రావుః అధ్యక్షా, ఫండ్స్ మొబిలైజేషన్‌కు ప్రయారిటీ ఇస్తున్నాం . ఫుడ్ ఫర్ వర్క్‌లో స్కూల్స్ కట్టడం కాదు, అవకాశం వుంటే మీరు కూడా ఆలోచించండని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా. మాకినేని పెదరత్తయ్యః అధ్యక్షా, ఒకవైపు టీచర్స్ సరిపోవడం లేదని అనుకుంటున్నాం . మరొక వైపు స్టూడెంట్స్ తక్కువగా వున్నా, ఏవో లెక్కలు చూపించి, నేమ్స్ చూపించి, పోస్టులు పోతాయని కొన్ని చోట్ల విలేజర్స్ పెట్టి రెండు పోస్టులంటే నాలుగు పోస్టులున్నాయని చెబుతున్నారు. రేషనలైజేషన్ ఆఫ్ టీచర్స్ పర్‌ఫెక్ట్‌గా జరగడం లేదు , దీని గురించి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డిః అధ్యక్షా, కర్నూలు జిల్లాకు రూ.18కోట్లు కేటాయించామని మంత్రిగారు చెప్పారు. దీంట్లో ఎంత ఖర్చు పెట్టారు, ఇంకా ఖర్చు పెట్టవలసింది ఎంత వుంది? ఎన్ని స్కూల్ రూమ్స్‌కు కర్నూలు జిల్లా నుంచి ప్రపోజల్స్ వచ్చాయి? తెలియజేయాలని కోరుతున్నాను. డిపెప్ క్రింద ప్రభుత్వం వారు మారుమూల గ్రామాలలో కూడా పాఠశాలలను ఏర్పాటు చేయడం వల్ల ఎక్కువ సంఖ్యలో స్కూల్స్ రావడం జరిగింది. అయితే రోడ్డు ప్రక్కన వున్న స్కూల్స్‌కు కాంపౌండ్ వాల్స్ లేకపోవడం వల్ల పిల్లలు రోడ్ల మీదకి వస్తే వారికి ప్రమాదం జరిగే అవకాశం వుంది కాబట్టి అటువంటి స్కూల్స్‌కు కాంపౌండ్ వాల్స్ కట్టే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి వుందా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ మండవ వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రత్తయ్యగారు చెప్పినట్లు ప్రభుత్వం కూడా స్టూడెంట్స్ వైజ్ మానిటర్ చేసే కార్యక్రమం పెట్టుకున్నప్పుడు స్టూడెంట్స్ మరియు టీచర్స్ రేషియోను కూడా అదే విధమైన క్రమబద్ధీకరణ చేసినప్పుడు అక్కడికక్కడ వారు చెప్పినట్లుగా లెక్కలు జరుగుతున్న సమాచారం మాకు కూడా వచ్చింది. పర్సనల్ ఇన్‌స్పెక్షన్ చేసినప్పుడు డిపార్ట్‌మెంట్ కానీ, మేము కుడా స్పష్టంగా కొన్ని చూడడం జరిగింది. వచ్చే సంవత్సరం నుంచీ ఆ విధంగా గాకుండా చర్యలు తీసుకుంటూ ఖచ్చితంగా అలాంటి అనాథరైజ్డ్ ఆబ్‌సెన్స్ చేసే దాని మీద కఠినమైన చర్యలు తీసుకుంటూ ఎం.ఇ.ఓ. నుంచి డి.ఇ.ఓ. వరకు కూడా ఖచ్చితంగా రెస్పాన్సిబులిటీ పెడుతున్నాము. ఫర్‌దర్‌గా ఇలాంటి పొరబాట్లు జరగకుండా యాక్చువల్‌గా

వున్నవి రిఫ్లెక్ట్ అయ్యే టట్లు రేషనలైజేషన్ కూడా ఈ మధ్య కాలంలో చేసి తప్పకుండా ఇలాంటి గ్యాప్‌ను ఫుల్‌ఫిల్ చేయడం జరుగుతుంది. కర్నూల్ గురించి చెప్పారు. ప్రస్తుతం అక్కడ 424 స్కూల్స్ డి.పి.ఇ.పి. క్రింద నిర్మాణం జరుగుతూ వున్నాయి. వాటన్నిటిని కూడా పూర్తి చేసుకుంటూ ఇంకా కూడా పెంచవలసిన అవసరం వున్నందున మిగతా ప్రోగ్రాములలో టయప్ చేస్తున్నాము. సర్వ శిక్షణాభ్యాన్ క్రింద కూడా అప్‌గ్రేడ్ అయ్యే విధంగా అన్ని స్కూల్స్‌కు కూడా ప్రోగ్రామ్ డిజైన్ చేస్తున్నాము. తప్పకుండా దానిలో నిధులు వస్తాయని ఆశిస్తూ కాంపౌండ్‌వాల్స్‌కు ఇప్పటికే ప్రొవిజన్ పెట్టాము. ఆఖరుకు అదనంగా నిధులు ఇచ్చి ఫుడ్ ఫర్ వర్క్‌లో కూడా టయప్ చేశాము. ప్రతి స్కీములో కూడా ఈ టాయ్‌లెట్స్ మరియు కాంపౌండ్‌వాల్స్‌కు కూడా పర్శంటేజ్ ప్రకారం ఇస్తున్నాము కాబట్టి తప్పకుండా అవన్నీ పూర్తి చేయడం జరుగుతుందని గౌరవ సభ్యురాలు శోభగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి:- అధ్యక్షా, చాలా స్కూల్స్‌లో ఫర్నిచర్ లేదు. ఏదో 25 శాతం స్కూల్స్‌లో ఫర్నిచర్ వుంటుందేమో తప్ప 75 శాతం స్కూల్స్‌లో ఫర్నిచర్ లేదు. కుర్చీలు, టేబుల్స్, బ్లాక్‌బోర్డులు లేక చాలా ఇబ్బంది పరిస్థితులలో స్కూల్స్ అన్నీ వున్నాయి. కొన్ని పాత స్కూల్స్‌కు తలుపులు కూడా లేవు. కిటికీలు లేవు. టి.వి.లు పెట్టమని ప్రభుత్వం ఒక ప్రోగ్రాము పెట్టింది. ఆ టి.వి.లు పని చేయడం లేదు. అవి ఏమైపోయాయి? టి.వి.లన్నీ దొంగతనం చేయబడ్డాయి. ఎక్కడ వున్నాయి? ఎవరి దగ్గర వున్నాయి?

శ్రీ మండవ వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఇంకా పూర్తి స్థాయిలో చేయవలసిన మాట వాస్తవమే. కానీ ఒక సారి ఆలోచించినప్పుడు గతానికి ఇప్పటికీ ఈ బడ్జెట్‌లో గణనీయంగా ఎడ్యుకేషన్‌కు ఎలోకేషన్స్ పెంచాము. ప్రతి సంవత్సరం ఎన్ని ఇబ్బందులు వున్నప్పటికీ ఎడ్యుకేషన్‌కు మాత్రం ప్రయారిటీ ఇచ్చి చేస్తున్నాము. రిక్రూట్‌మెంట్ విషయంలో ఇప్పటికే 1 లక్షా 25 వేల టీచర్స్‌ను ఇచ్చాము. ఇందాక నేను చెప్పినట్లు 35 వేల స్కూల్ రూమ్స్ ఇచ్చాము. అయినా ఇంకా చేయవలసినవి వున్నాయి. ఈ ప్రభుత్వం ఎడ్యుకేషన్‌కు టాప్ ప్రయారిటీ ఇస్తున్నది. ప్రాథమిక విద్యకు ప్రాధాన్యతను ఇస్తున్నది. ఈ కార్యక్రమాలన్నింటినీ తప్పకుండా స్ట్రెంగ్తెన్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలోని ఓపెన్ ఎయిర్ జైళ్లు

ప్రశ్న నెం.61 (3810-ఎక్స్.)

సర్వశ్రీ కె. వెంకటరావు, డి. శివరాం, జి. అప్పల సూర్యనారాయణ, గద్దె బాబురావు, కె. అచ్చంనాయుడు, కొండబాల కోటేశ్వరరావు, పల్లె రఘునాథరెడ్డి, సయ్యద్ యూసఫ్ అలీ, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీమతి శోభ హైమవతీ దేవి - గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్రంలో ఓపెన్ ఎయిర్ జైళ్లు ఎన్ని ఉన్నాయి?
ఆ. ఓపెన్ ఎయిర్ జైళ్లలో నేరస్తుల కుటుంబీకులను అనుమతించే ఏవేని ప్రతి పాదనలున్నాయా?
ఇ. అయితే ఆ ప్రతిపాదన ఎప్పటికి ఖరారవుతుంది?

హోం శాఖా మంత్రి( శ్రీ టి. దేవేందర్ గౌండ్)

అ. ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఓపెన్ ఎయిర్ జైళ్లున్నాయి. అవి అనంతపురం, రంగారెడ్డి జిల్లా చర్లపల్లి వద్ద వున్నాయి.

ఆ. అవునండీ
ఇ. ఈ ప్రతిపాదన పరిశీలనలో వుంది.

శ్రీ కె. వెంకటరావుః అధ్యక్షా, హోం మంత్రిగారు ఓపెన్ ఎయిర్ జైళ్లు రెండు వున్నాయని చెప్పారు. ఇంకా కొత్త ఓపెన్ ఎయిర్ జైళ్ల ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వం వద్ద వున్నదా? ఇపుడున్న రెండు జైళ్లలో వున్న ఖైదీల సంఖ్య ఎంత? శిక్ష అనుభవించే ఖైదీలు పరివర్తన చెందడం కోసం ప్రభుత్వం ఒక నూతనమైన విధానాన్ని అవలంబించే ప్రతిపాదన ప్రభుత్వం వుందా? లేదా? వుంటే దాన్ని ఎప్పటి నుంచి అమలుపరుస్తారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు అడిగినట్లుగా రెండు జైళ్లే గాకుండా ఇంకా కొన్ని ప్లేసెస్‌ను ఐడెంటిఫై చేస్తున్నాం . వంద ఎకరాలకు పైన మినిమమ్ ల్యాండ్ వుండాలని అనుకుంటున్నాం, ఆవిధంగా ల్యాండ్ అవైలబిలిటీని బట్టి ఓపెన్ ఎయిర్ జైళ్లను ప్రవేశపెట్టాలని అనుకుంటున్నాం . ఇప్పుడు అనంతపురం జైళులో 151 మంది, చర్లపల్లి జైళ్లలో 67 మంది ఖైదీలున్నారు. రాజమండ్రిలో ఒక మినీ ఓపెన్ ఎయిర్ జైళు వుంది. అక్కడ ఎరౌండ్ 45 ఎకరాలు అందుబాటులో వున్నందున అక్కడ కూడా ఒకటి ఓపెన్ చేశాం, అందులో 75 మంది వున్నారు. ఈ జైళ్లలో ఏవిధంగా సంస్కరణలు తీసుకొస్తారని వారు అడిగారు. ఈ మధ్య కాలంలో ఇదే హౌస్‌లో యాక్ట్ ద్వారా ఒక బోర్డును క్రియేట్ చేశాం . ఆ బోర్డు కూడా ఇప్పుడు ఫంక్షనింగ్‌లోకి వస్తోంది. టోటల్‌గా వాళ్లకు అటానమీ ఇచ్చుకుంటూ, ప్రిజనర్స్‌లో పరివర్తన తీసుకరావాలనే ఉద్దేశ్యంతో, ఎన్‌జీఓ ల సహాయంతో యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు గాని ప్రవేశ పెట్టాం . మంచి ఫలితాలు కూడా వస్తున్నాయి. జైళ్లలో ఇంకా కొన్ని ఇండస్ట్రియల్ యాక్టివిటీస్ కూడా చేయాలని అనుకుంటున్నాం . అక్కడ వాళ్లు పని చేసుకుని ఆ తర్వాత వెళ్లిపోతారు. అదే పనిని వారు గ్రామాలలో చేసుకోవడానికి, వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఇదేదో వాళ్లను శిక్షించడం కాకుండా పరివర్తన తీసుకువచ్చే కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రవేశ పెట్టాం .

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః అధ్యక్షా, ఇది పెద్ద క్వశ్చన్, పోస్ట్‌పోన్ చేస్తే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్ః ఎందుకు పోస్ట్‌పోన్ చేయాలి ? నాట్ పోస్ట్‌పోన్డ్ .

## చీపురుపల్లి మండలంలో ప్రబలిన వ్యాధులు

ప్రశ్న నెం .62(4265)

Sri Gadde Babu Rao - Will the Minister for Medical and Health be plesed to state

a) whether it is a fact that diseases like throat cancer, TB, Filaria and Diarrhoea are prevalent in Cheepurupalli Mandal and its surrounding Mandals identified as backward areas in Vizianagaram district;
b) whether there is any proposal with the Government to accord sanction for a private Medical College in Cheepurupalli Mandal in view of the above said reasons; and
c) If so, the time by which it will be sanctioned?

**Minister for Medical and Health (Dr. N.Janardhan Reddy):**

a) Throat cancer is more prevalent in Cheepurupalli Mandal and its surrounding areas because of the habit of reverse Chutta smoking. Instructions are given to conduct awareness campaigns with

reference to oral cancer, Tuberculosis and Diarrhoea. A team of doctors is being sent to conduct awareness programme in that areas.
b) No Sir.
c) Does not arise.

శ్రీ గద్దె బాబూరావుః అధ్యక్షా, వెనుకబడిన జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగం జిల్లాల్లో గొంతు క్యాన్సర్, బోదకాలు వ్యాధి ఈ రాష్ట్రంలో కెల్లా చాలా ఎక్కువగా వుంది. ఈ గొంతు క్యాన్సర్ వ్యాధి, బోదకాల వ్యాధి ఈ రెండు జిల్లాలలో ఎంతమందికి వుందనే విషయానికి సంబంధించి ప్రభుత్వం వద్ద ఎసెస్‌మెంటు వున్నదా? గొంతు క్యాన్సర్ అనేది చుట్టను త్రిప్పి త్రాగడం వల్ల వస్తున్న మాట వాస్తవం . ఇది తొమ్మిది సంవత్సరాల పిల్లల్లో వస్తున్నది. దీన్ని నివారించడానికి ప్రభుత్వం ఏవైనా ప్రికాషన్స్ తీసుకున్నదా? అలాగే ఈ బోదకాల వ్యాధి గత అయిదారు మాసాల నుంచి ఎక్కువగా వ్యాప్తి చెందుతోంది. నూతులలోని నీరు త్రాగుతున్నందువల్ల, దోమ కాటు వల్ల ఈ ఏరియాలో ఈ వ్యాధి వస్తోంది. ఈ రెండింటి వల్ల ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా వుండేందుకు ఏవైనా ప్రికాషన్స్ తీసుకుంటున్నారా? అలాగే వర్షా కాలంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో అతిసార వ్యాధి చాలా తీవ్రంగా వున్నది. వర్షాకాలం నాలుగు మాసాలు కూడా చావులు ఎక్కువగా వుంటున్నాయి.

ఉ. 9.40

హాస్పటల్స్‌లో బెడ్స్ చాలడం లేదు. దీని మీద ప్రభుత్వం తీసుకునే ప్రికాషన్స్ ఏమిటి? వీటిని దృష్టిలో ఉంచుకుని శ్రీకాకుళం జిల్లాకు, విజయనగరం జిల్లాకు మధ్యలో గల చీపురు పల్లిలో ప్రైవేట్ వైద్య కళాశాల ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందా?

డా. ఎన్. జనార్ధన రెడ్డిః ఈ చీపురు పల్లి ప్రాంతంలో చుట్ట తాగే అలవాటు అది కూడా రివర్స్ చేసి తాగడం వల్ల వస్తోంది. చిన్న పిల్లలలో కూడా ఈ అలవాటు ఉంది. అడ్డపొగ అంటారు. దీని వల్ల త్రోట్ క్యాన్సర్ వస్తుంది. దీని కోసం అవేర్‌నెస్ ప్రోగ్రాం తీసుకురావడానికి నియరెస్ట్ మెడికల్ కాలేజెస్ నుంచి డాక్టర్స్‌ను పంపి కార్యక్రమం చేపట్టే ప్రయత్నం చేస్తున్నాము. ఫైలేరియా కూడా ఆ ప్రాంతంలో చాలా ఉంది. వీక్లీ 102 కేసులు రిపోర్ట్ అవుతున్నాయి. వాటి విషయంలో కూడా ట్రీట్‌మెంట్ కానీ ప్రివెన్షన్ కానీ అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేసుకుంటున్నాము. ఫైలేరియా నివారణకు దోమల నివారణకు గాను స్ప్రేయింగ్స్ వంటి కార్యక్రమాలు ఆ ప్రాంతాలలో అధికంగా తీసుకుంటున్నాము. వర్షాకాలంలో అతిసార వ్యాధి వస్తోందని చెప్పారు. గత రెండు సంవత్సరాల నుంచీ క్లోజ్‌గా ప్రభుత్వం మానిటర్ చేస్తున్నది. రాష్ట్రంలో ఎన్ని కేసులున్నాయని అడిగారు. ఇప్పుడు చాలా వరకూ తగ్గిపోయాయి. సేఫ్టీ డ్రింకింగ్ వాటర్ ప్రొవైడ్ చెయ్యడానికి ఈ రాష్ట్రంలో ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖ అన్నీ కూడా మంచినీరు సరఫరా కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుని, అతిసారాన్ని అరికట్టడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుని, సఫలీకృతం అయినామని మనవి చేస్తున్నాను. ట్రైబల్ ఏరియాస్‌లో ఎక్కువగా అడ్డపొగ త్రాగే అలవాటుంది. వారిలో అవేర్‌నెస్ తేవడానికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటాము. మెడికల్ కాలేజీ గురించి అడిగారు. మెడికల్ కాలేజీ ఉంటేనే ఈ వ్యాధుల నివారణ అవుతుందనేది సరైనది కాదు. ఖచ్చితంగా ఈ వ్యాధి నివారణ కోసం అన్ని చర్యలను చేపడుతున్నాము.

శ్రీ గద్దె బాబూ రావుః అధ్యక్షా, అడ్డపొగ తాగడం అనేది చీపురుపల్లిలోనే ఎక్కువగా ఉండడం కాదు, ఆ రెండు జిల్లాలలో వెనుకబడిన మండలాలలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో ఉంది. గిరిజన తెగల వారు ఎక్కడున్నారో, అక్కడ ఉంది. రెండు జిల్లాలలోనే కాదు, ఒక్క చీపురు పల్లిలోనే కాదు. దీనిని నివారించడానికి చర్యలు తీసుకోవాలి. 8,9 సంవత్సరాల పిల్లలలో కూడా

చుట్ట తాగడం వల్ల పొగ స్టాక్ అయి గొంతు క్యాన్సర్ వస్తుంది. దానిని నివారించడానికి వెంటనే తీసుకునే ప్రికాషన్స్ ఏమిటి? వాల్‌పోస్టర్స్ ద్వారా, సినిమాలో స్లైడ్స్ వేయడం ద్వారా ప్రికాషన్ తీసుకుంటారా? ఎప్పటి నుంచి తీసుకుంటారు?

డా. ఎన్. జనార్ధన రెడ్డిః మేడమ్, అవేర్‌నెస్ ప్రోగ్రాం కోసం వెంటనే కావాలంటే మెడికల్ టీమ్‌ను వైజాగ్ మెడికల్ కాలేజీ నుంచి పంపి, అందుకు సంబంధించిన లిటరేచర్‌ను ఆ గ్రామాలలో సప్లయ్ చేసి అవేర్‌నెస్ కల్పించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## నెల్లూరు జిల్లాలో పంటల రక్షణ పథకం

ప్రశ్న నెం . 63(3809 – కె)

Sri B. Krishnaiah(Atmakur), Sri A. Vivekananda Reddy (Nellore) and A. Ramanarayana Reddy(Rapur) - Will the Minister for Agriculture be pleased to state:

a ) Whether it is fact that Government has sanctioned Rs. 70 lakhs under the Save the Crop Scheme in Nellore district in February, 2000.
b) whether it is also a fact that the amount sanctioned has been paid to the ryots so far;
c) if so, the reasons therefore.

**Minister for Agriculture (Sri V. Sobhanadreeswara Rao )**

a) Yes, Mada m.

b) No, Madam. In G.O.Ms.No.72,Revenue (Relief II) Department, dt. 19.2.2002 the District Collector, Nellore is authorised to draw the amount of Rs. 70.17 lakhs to settle the payments for drilling inwell bore wells from Calamity Relief Fund to save the dry land crops during khariff, 1999.

c) Does not arise.

శ్రీ బి. కృష్ణయ్యః అధ్యక్షా, 3 సంవత్సరాల పాటు నెల్లూరులో వరుసగా డ్రౌట్ వచ్చిన సంగతి తెలిసిందే. నేను స్పెసిఫిక్‌గా అడిగాను. ఆమౌంట్‌ను రైతులకు చెల్లించారా? ఈ రోజు వరకూ కూడా రైతులకు చెల్లించలేదు. 14.2 న జి.వొ ఇచ్చి, శాంక్షన్ చేశారు. డ్రా చేసుకోవచ్చని అన్నారు. ఫిబ్రవరి 2000లో కూడా ఎల్.వొ.సి పంపారు డ్రా చేసుకోమని. ట్రెజరీకి పోతే డబ్బు లేదని వచ్చింది. ఇప్పటికి రెండు సంవత్సరాలయింది. ముఖ్యమంత్రి గారికి ఎం.ఎల్.ఏలము సంవత్సరన్నర క్రితం రిప్రజంటేషన్ ఇచ్చాము. ఎందుకింత డిలే అయింది? రెండు విషయాలు ముఖ్యంగా చెప్పాలి, ఇంత వరకూ ఎందుకు చెల్లించలేదు, ఎందుకు డిలే జరిగింది?

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః ఇది వాస్తవమే. ఆ రకంగా జరిగింది. ఇప్పుడు 19.2.02న స్పష్టంగా జివొ ఇచ్చాము. త్వరలో వెంటనే రైతులకు చెల్లించడం జరుగుతుంది.

## ప్రపంచ బ్యాంకు సహాయ కార్యక్రమం క్రింద ఆసుపత్రుల స్థాయి పెంపుదల

ప్రశ్న నెం . 64(3945)

S/Sri D. Sivaram, S Itamsetti Venkateswara Rao, Kondabala Koteswara Rao -Will the Minister for Medical and Health be pleased to state.;

a) the number of hospitals that have been upgraded under World Bank Aided Programme;
b) the number of hospitals that have been completed and opened for public utility;
c) whether it is a fact that in many of such hospitals necessary staff and equipment have not been provided; and
d) if so, the action taken by Government in this regard;

**Minister for Health, Medical and Family Welfare ( Dr. N. Janardhan Reddy)**

a) 160 hospitals
b) 150 hospitals
c) In 150 hospitals, the equipment and staff has been provided. Equipment and staff has to be provided to the remaining 10 hospitals which are recently taken over by A.P. Vaidya Vidhana Parishad.
d) Action is under process with regard to providing of requisite necessities to the 10 hospitals.

డా. డి. శివరాం : ఈ తెలుగుదేశం ప్రభుత్వం ఒక ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న కార్యక్రమం. దీనిని జాగ్రత్తగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమం చేపట్టే అవసరం ఉంది. దీనిలో భాగంగా మంత్రిగారు 160 హాస్పటల్స్‌కు 150 పూర్తి చేశామన్నారు. ఇంకా 10 హాస్పటల్స్‌కు ఇవ్వాలి అంటున్నారు. అన్ని హాస్పటల్స్‌కు కూడా – ముందు చెప్పిన 150 హాస్పటల్స్‌కు కూడా ఎక్విప్‌మెంట్ ఎట్లా సప్లయ్ చేశారు? పూర్తిగా ప్రొవైడ్ చేశారా? చెయ్యకపోతే ఎప్పటిలోగా చేస్తారు? గతంలో సప్లయ్ చేసిన ఎక్విప్‌మెంట్ సరిగ్గా పని చేస్తోందా, లేదా? దానిని బేరీజు వేసే వారు ఎవరు? ఎట్లా సూపర్‌వైజ్ చేస్తున్నారు? చెడిపోయిన ఎక్విప్‌మెంట్ ఉందా? కొన్ని చోట్ల చెడిపోయినట్లు సమాచారం ఉంది. ఎప్పటి లోగా బాగు చేయిస్తారు? 10 హాస్పటల్స్‌కు ఇంకా నిధులు ఇవ్వాలంటున్నారు. ఎప్పటిలోగా అక్కడ డాక్టర్స్‌ను, ఎక్విప్‌మెంట్‌ను ప్రొవైడ్ చేస్తారు? కమీషనర్ అంజిరెడ్డిగారు కష్టపడుతున్నారు. హాస్పటల్స్‌లో కాంట్రాక్ట్ విధానంలో డాక్టర్స్ వస్తున్నారు. కొంత కాలం తరువాత వారు ఉండడం లేదు. కాంట్రాక్ట్ ఇవ్వడం వల్ల సెక్యూరిటీ ఉండదు కనుక డాక్టర్స్ పని చెయ్యడానికి ముందుకు రావడం లేదు. 100 బెడెడ్ హాస్పటల్స్, ఏరియా హాస్పటల్స్‌లో మంచి డాక్టర్స్‌ను ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాంట్రాక్ట్ విధానంలో కాకుండా రెగ్యులర్‌గా రిక్రూట్ చెయ్యవలసిన అవసరం ఉంది. వేసిన వారు కంపల్సరీగా పని చెయ్యాలి. సెలవులు పెట్టి పోతున్నారు. రంపచోడవరం, పాడేరులలో రెగ్యులర్ డాక్టర్స్‌ను వేసినా వారు వెళ్లడం లేదు. కొత్తపేటలో కూడా ఆ రకంగానే ఉందని మిత్రులు చెబుతున్నారు. నా నియోజక వర్గం కందుకూరులో కూడా ఇదే సమస్య. ఎక్విప్‌మెంట్ విషయం చెప్పాలి. 9 సంవత్సరాల క్రితం ఎక్స్‌రే మిషన్ బాగు చెయ్యాలని మీ ద్వారా అడిగితే కొంత చేశారు. నాకు తెలియ కుండానే మంత్రిగారు రు. 10 లక్షలకు చెల్లింపు చేసినట్లు తెలిసింది. మంత్రిగారు

నాకు పర్సనల్‌గా చెప్పారు. మేము అడిగాము. ఏం లేకుండానే డబుల్ ప్రాఫిట్ ఇచ్చారు. ట్రైబల్ హాస్పటల్స్ చాలా దూరంగా ఉంటాయి. అంబులెన్స్‌లు కూడా హాస్పటల్స్‌కు ప్రొవైడ్ చెయ్యవలసిన అవసరం ఉంది. ఎప్పటి లోగా చేస్తారు?

ఉ.9.50

డా.ఎన్.జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, రాజాం, ఏరియా హాస్పిటల్ తుని, ఏరియా హాస్పిటల్ కందుకూరు, ఏరియా హాస్పిటల్ నాగర్‌కర్నూల్, ఏరియా హాస్పిటల్ వనపర్తి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, రేపెల్లి, ఏరియా హాస్పిటల్ కొండాపూర్, ఏరియా హాస్పిటల్ సిరిసిల్ల, ఏరియా హాస్పిటల్ గోదావరి ఖని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బాదేపల్లి – ఈ 10 హాస్పిటల్స్‌ను ఇంతకు ముందు చెప్పిన 150 హాస్పిటల్స్‌కు అదనంగా శాంక్షన్ చేసుకోవడం జరిగింది. వాటన్నింటిని దాదాపుగా పూర్తి చేసుకోవడం కూడ జరిగింది. వాటికి కావలసిన స్టాఫ్‌ను కూడ శాంక్షన్ చేసుకోవలసిన అవసరం ఉంది. తొందరలోనే స్టాఫ్‌ను శాంక్షన్ చేస్తాం . అదే విధంగా 150 హాస్పిటల్స్‌కు ఎక్విప్‌మెంట్ కూడ దాదాపుగా వచ్చింది. కొన్నింటికి ఆర్డర్స్ కూడ ఇచ్చారు. వాటిని రిసీవ్ చేసుకోవడం జరుగుతున్నది. ఇంకా కొంత ఎక్విప్‌మెంట్‌కు ఆర్డర్స్ ఇవ్వవలసి ఉంది. నాణ్యతమైన ఎక్విప్‌మెంట్‌ను సప్లయ్ చేసే విధంగా డాక్టర్స్‌తో కూడిన ఒక కమిటీని వేసేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని నేను గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. గతంలో అక్కడక్కడ సప్లయ్ చేసిన ఎక్విప్‌మెంట్ పనిచేయడం లేదనే విషయం కూడ మా దృష్టికి వచ్చింది. వాటన్నింటిని ఎవాల్యుయేట్ చేసేందుకు గాను మా దగ్గర ఉన్న బయో–మెడికల్ ఇంజనీర్ల సేవల్ని వినియోగించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా సప్లయ్ చేయబడిన ఎక్విప్‌మెంట్ వాటి యొక్కప్యారామీటర్స్‌కు అనుగుణంగా ఉందా లేదా తెలుసుకొనేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అదే విధంగా గౌ.సభ్యులు ఎక్స్–రే గురించి చెప్పారు. అక్కడ ఎప్పుడో 15 సంవత్సరాల క్రిందట సప్లయ్ చేయడం జరిగింది. అక్కడ దానికి కావలసిన ట్యూబ్స్ సప్లయ్ కాలేదు. అవసరమనిపిస్తే, కంట్రాక్టర్ మీద క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి కూడ మేము ప్రయత్నం చేస్తాం . దానికి కూడ ఒక కమిటీటట వేసి వెంటనే సప్లయ్ చేస్తారా, లేదా , లేకపోయినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని కంట్రాక్టర్‌కు తెలియచేయడం జరుగుతుంది. అదే విధంగా ట్రైబల్ ఏరియాల్లో కొన్ని అంబులెన్స్‌ంను ఇచ్చాం . ట్రైబల్ ఏరియాల్లోని హాస్పిటల్‌కు అవసరమైన మేరకు ఎక్విప్‌మెంట్‌ను సరఫరా చేయడంతోబాటు, అన్ని వసతులు కల్పించడం జరుగుతుంది.

MADAM SPEAKER: Question No. 65 (3850) is postponed at the request of the Member.

## పొద్దు తిరుగుడు పువ్వు, వేరుశెనగ పంటలను కాపాడు పద్ధతులు

ప్రశ్న నం. 66(4320)

డా. గోగినేని ఉమ, శ్రీ పల్లె రఘునాథరెడ్డి – గౌ.వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని వర్షాధార ప్రాంతాలలో పొద్దు తిరుగుడు పువ్వు వేరుశనగ పంటలను కాపాడే పద్ధతులను రూపొందించవలసిందిగా ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ సెమి-ఎరిడ్ ట్రోపిక్స్ (ఇక్రిసాట్)కు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలను, నిపుణులను కోరిన విషయం వాస్తమేనా?
ఆ) ఆ పంటలను కాపాడేందుకు ఆ నిపుణులు చర్యలు తీసుకుంటున్నారా?
ఇ)అయితే ఎప్పుడు?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు):-**

(అ,ఆ ) అవునండీ
అనంతపురం, కడప జిల్లాల్లో 2000-01 ఖరీఫ్‌లో పీనట్ స్టెమ్ నెక్రోసిస్ వ్యాధి సోకిన తర్వాత మెట్ట భూమి సాగు క్రింద వేరుశనగ పంటను కాపాడేందుకు పద్ధతులను సూచించవలసిందిగా ఇక్రిసాట్ శాస్త్రవేత్తలను కోరడమయింది. వేరుశనగ పంటలో పీనట్ స్టెమ్ నెక్రోసిస్ వ్యాధి సోకడానికి పొద్దు తిరుగుడు పంట నుండి వచ్చే టొబాకో స్ట్రీక్ వైరస్ అనే పేరుగల వైరస్ కారణమనే విషయాన్ని తాము కనుగొన్నట్లు ఆ శాస్త్రవేత్తలు తెలియచేశారు. శాస్త్రవేత్తల సిఫారసులను ఆధారంగా చేసుకొని వేరుశనగ నుండి పొద్దు తిరుగుడు పంటను వేరుపరచేందుకు వైరస్‌కు ఆశ్రయం కల్పించే పార్థనీయం, ఇతర కలుపు మొక్కలను నాశనం చేసేందుకు రైతులకు సలహా ఇవ్వడానికి ఈ శాఖ చర్యలు చేపట్టింది.
ఇ) వేరుశనగ పంటకు సోకే పీనట్ స్టెమ్ నెక్రోసిస్ వ్యాధి గురించి ఇన్వెస్టిగేషన్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేషనల్ అగ్రికల్చరల్ టెక్నాలజీ ప్రాజెక్టు క్రింద మూడు సంవత్సరాల రీసర్చి ప్రాజెక్టు నొకదానిని ఇక్రిసాట్ చేపట్టింది. ఆ ప్రాజెక్టు 2003-04 నాటికి ముగియనున్నందున వారు కనుగొన్న విషయాలు త్వరలో అందుతాయి.

డా. గోగినేని ఉమ:- అధ్యక్షా, గౌ.మంత్రిగారు పీనెట్ స్టెమ్ నెక్రోసిస్ వ్యాధి గురించి ఇక్రిసాట్ వారు చెప్పినట్లుగా తెలియచేశారు. వాస్తవానికి ల్యాబ్ టు ల్యాండ్ పద్ధతిని మనం ప్రోత్సహిస్తున్నాం. అయితే అది ఎంతమేరకు గ్రౌండ్ లెవల్‌లో ఆచరిస్తున్నారు? అదే విధంగా జిఎస్‌డిపిలో వ్యవసాయ రంగం యొక్క వాటా 0.5 శాతం వరకు ఉంది. కాబట్టి వ్యవసాయ రంగంలో జరిపే పరిశోధనలకు మనం కేటాయిస్తున్న బడ్జెట్‌ను పెంచవలసిన అవసరం ఉంది. కాబట్టి రైతుల్ని ఆదుకోవడం కోసం గౌ. మంత్రిగారు ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగ పరిశోధన ఇన్స్టిట్యూషన్‌కు ఎంత అమౌంట్‌ను కేటాయించారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- మేడమ్ వారు అడిగిన దానికిగాను మరొక ప్రశ్న రూపంలో రావాలి. బడ్జెట్‌లో ఎంత పర్సెంటేజ్ కేటాయించారు అని అడిగారు. మన రాష్ట్రంలో ల్యాబ్ టు ల్యాండ్ పరిశోధనశాలలు కనుగొన్న విషయాల్ని రైతులకు తెలియచేయడానికి చాల పెద్ద ఎత్తున విస్తరణ కార్యక్రమం తీసుకున్నాం . ఆన్ ఫార్మ్ డెమానిస్ట్రేషన్స్‌ను వేల సంఖ్యలో కొనసాగిస్తున్నాం . అట్లాగే ఫార్మర్స్ ఫీల్డ్స్ స్కూల్స్ కొన్ని వందల సంఖ్యలో ఏర్పాటు చేశాం . అట్లాగే, తేజ టి.వి. ద్వారా కూడ రైతులకు తెలియపరిచేందుకు కృషి చేస్తున్నాం . అట్లాగే ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం పెద్ద ఎత్తున కార్యక్రమాలను తీసుకొంది. గత సంవత్సరం మనం ఒక పతకాన్ని కూడ పొందాం . ముఖ్యంగా ప్రధానమైన ప్రశ్నకు సంబంధించి , పొద్దుతిరుగుడు పంట మీద, అట్లాగే వేరుశనగ పంట మీద కూడ ఈ టొబాకో స్ట్రీక్ వైరస్ అనేది వస్తుంది. దీనికి ముఖ్యంగా ఏమిటంటే, పార్థనీయం తొలగించడం ద్వారా , ఆ వ్యాధిని విస్తరింప చేయకుండా ఆపడానికి వీలుంటుంది. ముఖ్యంగా జొన్న, సజ్జలను బార్డర్ క్రాప్‌గా వేసి, ఇంటర్ క్రాప్‌గా ఆముద పంటను గాని వేసి నివారించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇది ఎల్లప్పుడూ రాదు. ఖరీఫ్ కాలంలో వర్షాలు పడిన తరువాత కొంత గ్యాప్ వచ్చినపుడు ఈ వ్యాధి రావడానికి అవకాశం ఉంది. తరువాత బడ్జెట్ అలొకేషన్ విషయానికి వస్తే, ఈ సంవత్సరం బడ్జెట్‌లో నాన్ ప్లాన్ పద్దు క్రింద రీసెర్చ్ ప్రాజెక్టుకు 22 కోట్ల

రూ.లు, ఐసిఎఆర్ ప్రాజెక్టు క్రింద 10 కోట్ల రూ.లు, అట్లాగే మరొక మూడు కోట్ల రూపాయాలను యాంటిమాలజీ మీద ఖర్చు పెట్టబోతున్నాం .

## చెన్నూరు నియోజకవర్గంలోని తొర్రూరులో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నం.66-ఎ (4539 - ఎన్)

డా. ఎన్.సుధాకర్‌రావు(చెన్నూరు) - గౌ.హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) వరంగల్ జిల్లా చెన్నూరు నియోజక వర్గంలో అగ్నిమాపక కేంద్రం లేని విషయం వాస్తవమేనా?
ఆ) నియోజకవర్గంలో ప్రధాన ప్రాంతంలో వుండి, త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న అట్టి నియోజకవర్గంలోని తొర్రూర్‌లో అగ్నిమాపక కేంద్రాన్ని నెలకొల్పడానికి ప్రతిపాదన ఉందా?
ఇ) అయితే, దానిని ఎప్పటిలోగా నెలకొల్పడమవుతుంది?

**హోంశాఖ మంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్ ):-**

అ) అవునండీ.
ఆ)లేదండీ
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఎటువంటి సప్లిమెంటరీలు లేవు)

MADAM SPEAKER: Short Notice Question 66-B (4540 - U) is postponed at the request of the Member.

## ప్రకటన

### 1. గవర్నరుగారి ప్రసంగంపట్ల కృతజ్ఞతా ప్రతిపాదనపై గవర్నరుగారి ప్రత్యుత్తరము గురించి

MADAM SPEAKER: I am to announce to the House that I have received the following letter from the Governor of Andhra Pradesh:

"Please refer to your D.O. letter dated 20th February, 2002. I acknowledge the Motion of Thanks adopted by the Andhra Pradesh Legislative Assembly".

## 2. శాసనసభ కార్యకలాపాల గురించి

I am also to announce to the House that there will be no sitting on Saturday, the 02nd March, 2002, consequently sixth and last day of General Discussion on Budget and Reply by the Minister for Finance will be on Monday, the 04th March, 2002.

The Demands for Grants posted for discussion and voting from 04th to 08th March, 2002 will now be posted from 05th to 09th March, 2002. There will be no change in the rest of the budget programme.

## సభాకార్యక్రమము

SRI CHIKKALA RAMACHANDRA RAO: Madam Speaker............

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : మాకు కాపీలు రాలేదమ్మా.

శ్రీ చిక్కాల రామచంద్రరావు : తయారవుతున్నాయి మేడమ్.

SRI Y.S. RAJASHEKHAR REDDY: If the Statement copies are not ready, let it be taken-up after Zero Hour.

MADAM SPEAKER: O.K., but in the meanwhile please arrange to circulate the copies of the statement amongst all the Members in the House.

SRI CHIKKALA RAMACHANDRA RAO: O.K. Madam Speaker.

MADAM SPEAKER: Now let us go to Zero Hour.

ఉ.10.00

## జీరో అవర్

శ్రీ. ఎన్. వరదరాజుల రెడ్డి :- అధ్యక్షా, కడప జిల్లా రాయచోటిలో పోలీసులు దొంగల్లాగా వ్యవహరిస్తున్నారు. రమణారెడ్డి అనే ఆటో డ్రైవర్ హైదరాబాద్‌లో నాలుగు బాక్సుల ధర్మవరం పట్టు చీరలను ఈ నెల రెండవ తేదీన దొంగలించి , వాటిని రాయచోటికి తీసుకొనిపోయి, డిగ్రీ కాలేజీలో చదివే తన ఫ్రెండ్ కిశోర్ ఇంట్లో వాటిని దాచాడు. మూడవ తేదీ నుండి 8 రోజులపాటు ఆ చీరలు అక్కడ ఉన్నా, దాని గురించి పోలీసులకు ఏ మాత్రం ఇన్‌ఫర్మేషన్ లేదు. అయితే రాయచోటిలో నవీన్, రవి, నాగేశ్వరరావు, శంకర్ అనే నల్గురు రౌడీలను వెంటబెట్టుకొని, వారిని తరుముతున్నట్లుగా కిశోర్ ఇంటి వరకు నూర్ మహమ్మద్, రమణ అనే ఇద్దరు కానిస్టేబుల్స్ నాటకీయంగా వెళ్లి, ఇంట్లో దాచిన ఆ దొంగ చీరలను దొడ్డి దారిన ఆటోలో పోలీసు

స్టేషన్‌కు తీసుకొనిపోయారు. అక్కడ నుండి ఒక బాక్స్‌ను ఒక కానిస్టేబుల్ ఇంటికి తీసుకొనిపోయాడు. మిగిలిన మూడు బాక్స్‌లను రాయచోటి అర్బన్ సి.ఐ. ఇంటికి తీసుకొనిపోయారు. వాటిని ఈ నెల 22వ తేదీ వరకు తన ఇంటిలోనే సి. ఐ . పెట్టుకొని అమ్ముకున్నాడు. ఆ సి.ఐ. పేరు నారా భాస్కర నాయుడు. మరి అతని ఇంటి పేరు కూడ నారా అని ఉంది కాబట్టి వీరికేమైనా బంధువో ఏమో తెలియదు. వాస్తవాలు బయటకు వచ్చిన తరువాత, 44 చీరలు మాత్రం కనుగొన్నట్లుగా రికార్డు చేసి, కేసు పెట్టినట్లుగా తెలిసింది. ఈ సమాచారం అంతా పేపర్లో వచ్చాక, మా జిల్లా ఎస్.పి. అలర్ట్ అయి, అడిషనల్ ఎస్.పి. ని పంపించడం జరిగింది. వారి రిపోర్టులో కూడ హైదరాబాద్‌లో ఈ చీరలను దొంగతనం చేసినట్లుగా ధృవీకరించడం జరిగింది. విచారణలో ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేశారు. అయితే మూడు బాక్స్‌ల చీరలు అమ్ముకొని, సొత్తు చేసుకున్న నారా భాస్కర నాయుడు మీద ఏలాంటి చర్య తీసుకోలేదు. ప్రజల మాన, ధన, ప్రాణాలు కాపాడవలసిన పోలీసులే, కంచె చేను మేసిన విధంగా దొంగల్లాగా వ్యవహరిస్తున్నారు. పోలీసులే దొంగల్ని ప్రోత్సహించి, దొంగతనం చేసిన వస్తువుల్ని అమ్ముకొని, సొత్తు చేసుకుంటున్నారు. ఇక ఈ దేశంలో న్యాయం ఏ విధంగా ఉంటుంది? నాకు తెలిసి, నా నియోజకవర్గంలో దొంగతనాలు జరిగినా, పోలీసు స్టేషన్‌కు వెళ్లి, ప్రజలు ఫిర్యాదు చేయడం లేదు. ఎందుకంటే, 50 వేల రూ.ల దొంగతనం జరిగితే, దానిని రికవరీ చేసుకోవడానికి లక్ష రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుందనే భయంతో ఎవరూ పోలీసులకు కంప్లయింట్ ఇవ్వడం లేదు. పెద్ద స్థాయి అధికారులను వదిలివేసి, లోయర్ క్యాడర్‌లో ఉన్న కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేశారు. నేను ముఖ్యంగా కోరేది సర్కిల్ ఇన్‌స్పెకర్ నారా భాస్కర నాయుడు మీద యాక్షన్ తీసుకోవాలి. అదే విధంగా ఈ మొత్తం వ్యవహారం మీద ఒక నిజాయితీ గల ఆఫీసర్‌తో దర్యాప్తు జరిపించి, సొత్తును రికవరీ చేసే దానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ – అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయం అంతా నోట్ చేసుకోవడం జరిగింది. దాని మీద అప్రాప్రియేట్ యాక్షన్ తప్పకుండా తీసుకుంటాం .

శ్రీ ఎం . ధర్మారావు(హన్మకొండ) :– అధ్యక్షా, రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో 24 గంటలూ కరెంట్ సప్లయ్ ఉన్నా, పల్లె ప్రాంతాల్లో రాత్రి పూట పవర్ కట్ కొనసాగుతున్నది. వరంగల్ జిల్లాలో సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పవర్ కట్ విధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి, ఇంటర్మీడియేట్ పరీక్షల జరగబోతున్నాయి. ఇది ఎగ్జామినేషన్స్ టైమ్. కాబట్టి వారికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా రాష్ట్ర వ్యాప్తంగా రూరల్ ఫీడర్స్ అన్నింటి మీద సింగిల్ ఫేజ్ వేసి, నిరాటంకంగా కరెంట్ సప్లయ్ చేసేదానికి వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోవాలి. కరెంట్ కోత లేకుండా సాయంత్రం 6 గంటల నుండి తెల్లారి 6 గంటల వరకు సింగిల్ ఫేజ్ కరెంట్ సప్లయ్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ హౌజ్‌లో హామి ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారు దీని మీద ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. సుబ్బారాయుడు :– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వెంటనే ఖచ్చితమైన ఆదేశాలిచ్చి అమలు జరిగేలా చర్యలు తీసుకుంటాం .

శ్రీ ఎం. ధర్మారావు :– అధ్యక్షా, ఇది ఎగ్జామినేషన్స్ టైమ్. విద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. డేట్స్ కూడ ఇచ్చారు.

శ్రీ కె. సుబ్బారాయుడు :– విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమలుపరిచే విధంగా ఆదేశాలిస్తాం .

శ్రీ సున్నం రాజయ్య :– అధ్యక్షా, ఈనాడు రాష్ట్రంలో మహిళలపై, బాలికలపై రోజు రోజుకి అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. హోం మినిస్టర్‌గారు దీనిని పరిగణనలోకి తీసుకోవాలి. రాష్ట్రంలో ఒక్క నెలలోనే 15 సంవత్సరాల నల్గురు

బాలికల మీద  అత్యాచారాలు జరిగాయి.   అదే విధంగా 16 మంది మహిళలపై అత్యాచారాలు జరిగాయి.  ఈనాడు సంఘ విద్రోహక శక్తులు, పెత్తందార్లు యధేచ్చగా,  స్వేచ్ఛగా  మహిళలపై, బాలికలపై  అత్యాచారాలకు పూనుకొంటున్నారు. ఒక ప్రక్కన ప్రజల మాన, ధన, ప్రాణాలకు రక్షణ కల్పించవలసిన పోలీసులు కూడ కంచె చేను మేసినట్లుగా  వాళ్ల అత్యాచారాలు కూడ రోజు రోజుకి పెరుగుతున్నాయి. మొన్న కొవ్వూరులో ఒక గిరిజన యువతి మీద అత్యాచారం చేశారు......

మేడమ్ స్పీకర్ :- రాజయ్యగారు ఇది జీరో అవర్.  మెన్షన్ చేయవలసింది మాత్రమే మెన్షన్ చేయాలి.   మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి.  ఐ విల్ అలౌ.  డిమాండ్స్ ఉన్నాయి.  అప్పుడు మాట్లాడుకోవచ్చు .

శ్రీ సున్నం రాజయ్య :-  గిరిజన యువతుల మీద కూడ అత్యాచారాలు అధికమయ్యాయి.  రెండు రోజుల క్రిందట రాజవొమ్మంగి  వద్ద ఒక గిరిజన యువతి మీద అత్యాచారం జరిగింది.  వీటన్నింటి మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించి, నిందితులను కఠినంగా శిక్షించి, రాష్ట్రంలో ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ.10.10

శ్రీ టి. దేవేందర్ గౌడ్:  మేడమ్ స్పీకర్, రాజయ్యగారు చెప్పింది నోట్ చేసుకున్నాను.  ఆల్‌రెడీ యాక్షన్ తీసుకున్నాము. మిగతా యాక్షన్ తీసుకుంటాము.

శ్రీమతి ఆర్. శోభ:  అధ్యక్షా, ఇది వైద్య, ఆరోగ్య శాఖా మంత్రిగారికి సంబంధించిన అంశం .  మదనపల్లి నియోజకవర్గంలోని బి . కొత్తకోట,  కురవలపాడు మండలాలలోని ప్రైమరీ హెల్త్  సెంటర్స్‌ను అప్‌గ్రేడ్ చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదనలు పంపించాము.  ఇంతవరకు ఏమాత్రం యాక్షన్ తీసుకోలేదు.  అందుకని మంత్రివర్యులను ఎప్పటిలోగా శాంక్షన్ చేసేది తెలుపవలసిందిగా కోరుతున్నాను.  డి. కొత్తకోట మండలానికి పక్కనే వున్న ములకల చెరువు మండల ప్రజలు కూడా యిక్కడికే వైద్యానికి వస్తున్నారు.  అక్కడ రెగ్యులర్ డాక్టర్ పోస్ట్ ఇంతవరకు మంజూరు కాలేదు.  కురవలపాడు పిహెచ్‌సి శిధిలావస్థలో వుంది.  ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి వుంది.  డాక్టర్ గారు వరండాలో వుండి వైద్యం చేస్తున్నారు. అక్కడి ప్రజలకు చాలా యిబ్బందిగా వుంది.  ఎప్పటిలోగా రెండు క్లినిక్స్‌ను అప్‌గ్రేడ్ చేస్తారో తెలుపవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. యన్. జనార్ధనరెడ్డి:  గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.  తగుచర్యలు చేపడతాము.

శ్రీ జె. బాబాజీరావు(గోపాలపురం):  అధ్యక్షా, గతంలో జిల్లా పరిషత్ హైస్కూల్స్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని  రు. 5000 మనం చెల్లిస్తే రు. 15,000 విలువైన సామాగ్రిని యిచ్చే సదుపాయం వుండేది.  ఇటీవల ఆ సదుపాయాన్ని తొలగించారు.  మరలా ఈ అవకాశాన్ని కల్పించవలసిందిగా కోరుతున్నాను.  జన్మభూమిని దృష్టిలో వుంచుకొని అధికారులు, డోనర్స్, విద్యా కమిటీల వాలంటీర్స్ ముందుకు వస్తున్నారు.  దయచేసి జిల్లా పరిషత్ ద్వారా ఈ సదుపాయం కల్పించవలసిందిగా  తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు:  గౌరవసభ్యులు తెలియపరచిన అంశం నోట్ చేసుకోవడం జరిగింది.  తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు): అధ్యక్షా, హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలోని పదిమంది దళిత విద్యార్థులను బహిష్కరించిన విషయం తెలియజేస్తున్నాను. సంబంధిత వైస్ ఛాన్సలర్ గారు యూనివర్సిటీనుండి ఈ పది మంది విద్యార్థులను శాశ్వతంగా బహిష్కరించారు. ఇందులో నలుగురు పిజి విద్యార్థులు కూడా వున్నారు. వీరు మెస్ ఛార్జెస్ ఎక్కువగా వున్నాయని వార్డెన్‌గారితో అన్నందుకు, వార్డెన్ వీరిని దుర్భాషలాడి, తన అహంకారం అంతా చూపించి వీరిని బహిష్కరించారు. ఇది జరిగి నెలా పదిహేను రోజులు అవుతోంది. అయినా కానీ పట్టించుకోకపోవడంవల్ల 25 విద్యార్థి సంఘాలు కలిసి ఆందోళన చేసి, సమస్య పరిష్కరించవలసిందిగా కోరుతూ ఊరేగింపు చేస్తూ వుంటే, వారిపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి, విపరీతంగా కొట్టారు. పది మంది విద్యార్థులను యూనివర్సిటీ నుండి బహిష్కరించిన విషయం పరిగణనలోనికి తీసుకొని, తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. చర్యలు తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి: అధ్యక్షా, పిటిషన్‌ను తగు చర్యలు తీసుకోవడం కొరకు తమకు పంపుతున్నాను.

( మేడమ్ స్పీకరుకు అర్జీని సమర్పించారు )

డాక్టర్ జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, పిటిషన్ తగు చర్యలు తీసుకోవడం కోసం తమకు పంపుతున్నాను.

(మేడమ్ స్పీకరుకు అర్జీని సమర్పించారు)

## ముఖ్యమంత్రిగారిచే ప్రకటన మరియు చర్చ
## చార్మినార్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ ఆత్మహత్యా ప్రయత్నం గురించి

***Sri N.Chandrababu Naidu:-*** Madam Speaker,

1. Yesterday Sri Syed Alamdar Hussain Sajjad Aga, Chairman of Charminar Cooperative Urban Bank is reportedly to have attempted to commit suicide. The police are investigaing the matter. He is in the Appolo Hospital and his condition is stated to be critical.

2 The Charminar Cooperative Urban Bank Limited, Hyderabad was registered under the A.P.State Cooperative Societies Act 7 of 1964 on 16.8.1985, and started functioning with effect from 7.9.1985. The bank has converted as a Multi State Cooperative Society and was registered under the Multi State Cooperative Societies Act 1984 by the Central Registrar of the Cooperative Societies on 6th July, 2001. The area of operation of the Bank extends to the limits of the twin cities of Hyderabad and Secunderabad, Nizamabad and Mahaboobnagar Districts of Andhra Pradesh and Municipal limits of Mumbai in Maharashtra State. Thus, the administration and statutory control of the bank vests in Central Registrar of Cooperative Societies, Government of India, Ministry of Agriculture and Cooperation.

3. The bank was licensed by the Reserve Bank of India as a scheduled bank and the bank has 21 branches.

4. As per the Audit Report for the year 2000-2001 share capital of the bank stood at Rs.6.83 crores with a membership of 19180. The bank deposits are Rs.429.09 crores and advances Rs.270.76 crores. The bank earned a net profit Rs.1.92 crores.

5. The Reserve Bank of India conducted the statutory inspection of the bank under Section 35 of the B.R.Act during 10th October, 2001 to 5th November, 2001 with reference to its financial postion as on 30.9.2001. The inspection team observed serious lapses and deficiencies namely.

(a) Net worth and bank's owned funds are eroded to an extent of 71.4% as on 31st March, 2001.

(b) The Bank has not adhered to prudential norms and proper provisioning was not done and it has violated RBI directions/guidelines.

(c) The Bank reported its gross NPA at Rs.63.20 crores which formed 23.2% of total loans and advance which stood at Rs.272 crores.

(d) The bank had unsatisfactory loan policies and procedures and credit appraisal system and supervision system of credit.

(e) Advances were concentrated against land and building for construction prupose and given to few borrowers. 124 borrowers held loans and advances constituting 62.6% of total loans and advances. A large number of properties offered for mortgage were located in Bodakonda Village. (R.R.Dist).

(f) The bank is continuously defaulting in mainteance of statutory reserves and cash reserves ratio.

(g) Despite liquidity crunch it has sanctioned fresh loans and advances upto 30 crores during July, September 2001.

(h) Many loan proposals were directly recommended by the Director.

(i) Loans and advances have been granted for construction of residential apartments, commercial complexes to the builders.

(j) The Bank is facing severe liquidity crunch after Bombay Mercantile Cooperative Bank Limited, Mumbai withdrew its deposits of Rs.120.00 crores.

6. Copies of the banks inspection report was sent to the CEO of the bank in December 2001, to rectify the defects noticed and also sent to the Central Registrar of Cooperative Socieites to take necessary action.

7 In view of the serious irregularities reported, the State Registrar (RCS, A.P., Hyderabad) in the interest of the bank and to protect the interest of depositors and members, has ordered an inquiry into the financial position of the Bank U/S 69 of the Multi-State Cooperative Act and authorized the Joint Registrar/District Cooperative Officer, Hyderabad (Urban) to conduct inquiry and report. Sri Narsimha Murthy reputed Chartered Accountant and an officer of the RBI have been entrusted the task of undertaking the scrutiny of the books of accounts, records, securities, cash and documents and records of the Bank.

8. A complaint also had been filed with the CBCID to invesigate into the alleged fraud and mis-appropriation and to book cases against the guilty.

9. The Cooperation Department officials and Police have taken action to take custody of all the records held by the Bank at the Head Office and all its branches.

10. The Reserve Bank of India has classified 38 Cooperative Urban Banks in the State as weak Banks, as their NPAs exceed 15% and the erosion of their own funds exceeds 20%.

11. Against 10 Cooperative Urban Banks, the RBI has issued directions under the BR Act to rectify their functioning.

12. The State Government has taken prompt measures to assist the depositors in case of the Krushi Cooperative Urban Bank. Claims of Rs.25.49 Crores in respect of small depositors were sent to Deposit Insurance Credit Guarantee Corporation (DICGC). An amount of Rs.13.23 Crores has already been refunded to 5,213 small depositors. The 2nd list of claims has been prepared and sent to DICGC for settlement of the other pending claims.

13. In respect of Shravya Cooperative Urban Bank, the RBI requested for supercession of the Board and the RCS has superceded the Board and a Special Officer has been appointed to manage the affairs of the Bank. The police have also registered cases and are taking action in the matter.

14. In respect of Praja Cooperative Urban Bank, the Police authorities have arrested the Board of Directors and CEO of the Bank. The RBI has issued Show Cause Notice for cancellation of the license of the Bank.

15. The Aryan Cooperative Urban Bank which was classified as weak bank, and the RBI has rejected the application of the Bank for a license. The Hon'ble High Court has issued interim orders of stay.

16. I have already addressed the Union Finance Minister, the Union Agriculture Minister and the Governor, RBI to cause a special audit of the Bank and to appoint an Administrator to take charge of the affairs of the Charminar Cooperative Urban Bank and to take necessary appropriate action.

17. I have held a detailed review of the action to be taken with the Executive Director, RBI, Central Registrar and the State Government officials.

18. The RCS and the RBI are closely monitoring the functioning of the Urban Banks in the State. More stringent measures to regulate the functioning of the Urban banks in the State are necessary by the competent authorities such as RBI, Central Registrar and State Registrar. The Government is pursuing with these agencies.

19. The Government will take all measures to protect the interest of the depositors. The deposits upto Rs.One lakh in this bank are covered by Deposit Credit Guarantee Insurance Corporation and this affords protection to the depositors to this extent.

ఉ.10.20

అధ్యక్షా, ఇది అయిన తరువాత నిన్నటి నుంచి నా నోటీసుకు వచ్చిన తరువాత దీని పైన మానిటర్ చేస్తున్నాను. అదే విధంగా ఆర్‌బిఐ గవర్నర్‌కి ఫోన్ చేశాను. సెక్రటరీకి, రిజిస్ట్రార్‌కు ఫోన్ చేశాను. ఇంతకు ముందు నేను చెప్పినట్లు ఈ బ్యాంక్ అయితే మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ క్రింద రిజిస్టర్ చేశారు కాబట్టి ఇది గవర్నమెంటాఫ్ ఇండియా – there is a Central Registrar – అతను కూడా డెసిషన్ తీసుకోవాలి. ఆ రిజిస్ట్రార్ గారు ఈ రోజు మార్నింగ్ ఫ్లైట్‌కి రావాలి. ఇప్పుడు వస్తున్నారు. అదే విధంగా ఆర్‌బిఐ తో మాట్లాడిన తరువాత ఆర్‌బిఐ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పుడే వచ్చేశారు. వారితో కూడా మీటింగ్ పెట్టుకుని ఇప్పుడే మాట్లాడాను. మాట్లాడిన తరువాత మళ్లీ మనం ఇప్పుడు ఫీడ్‌బ్యాక్ చేసుకుని ఏమి చేయాలో వారిని కూడా వెయిట్ చేయమని కోరాను.

అయితే అధ్యక్షా, ఈ బ్యాంకులు ఒకసారి చూస్తే ఇంతకు ముందు నేను చెప్పినట్లు 124 మెంబర్స్. రఫ్‌గా 62.6 శాతం అంటే రు.180 కోట్లు రంగారెడ్డి జిల్లాలో ఒక విలేజ్‌ని సెక్యూరిటీగా పెట్టి తీసుకున్నారు. చాలా సీరియస్ కన్సరన్. ఆ విధంగా కూడా ఆ రిపోర్టులన్నీ ఆర్‌బిఐ ని అడిగాను. మామూలుగా ఈ రిపోర్టులన్నీ పంపాలి ఇన్స్పెక్షన్ రిపోర్టులు మాత్రం పంపించారు. వారయితే రెండు, మూడు సార్లు కూర్చుని ఇవన్నీ రెవ్యూ చేశామని చెప్పడం జరిగింది. ఈ ఇన్స్పెక్షన్ రిపోర్టులు మనకు ఇచ్చింది చూస్తే 10-10-2001 టు 5-11-2001 వరకు వారు ఇన్‌స్పెక్ట్ చేశారు. అవన్నీ అయిన తరువాత ఆ రిపోర్టులన్నీ బేస్ చేసుకుని 2-1-2002 న ఆ బ్యాంక్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ పంపించారు. ఛైర్మన్, చార్మినార్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ పంపించి దీనిని సెట్‌రైట్ చేసుకోమని ఆర్డర్స్ పంపుతూ ఇవన్నీ కూడా చేశారు. అదే విధంగా వారు మీట్ అయిన తరువాత బాంబేలో ఒక మీటింగ్ పెట్టారు. ఆ విధంగా మీటింగ్ పెట్టి బై జనవరి ఎండింగ్‌లో ఒక మీటింగ్ పెట్టి అక్కడ కూడా చాలా వరకు క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి చార్మినార్ డైరెక్టర్స్‌ను పిలిపించి బ్యాంకులో చాలా ల్యాప్సెస్ ఉన్నాయి, చాలా తప్పులు చేస్తున్నారు ఇవన్నీ కూడా కరక్టు చేసుకోమని సెకండ్ టైమ్ మళ్లీ ఒక మీటింగ్ పెట్టారు. అదే మాదిరిగా అంతకు ముందు లోకల్ ఆఫీసులో ఒక మీటింగ్ పెట్టి వీరు చేసే పనులు ఇంకా ఏవైతే ఉన్నాయొ వాటిని ఫాలో అప్ యాక్షన్ ఇక్కడ హైదరాబాదులో మీటింగ్ పెట్టి ఇక్కడ కూడా చెప్పారు. ఫైనల్‌గా 25 న గైడ్‌లైన్స్ ఇష్యూ చేసి ఇవన్నీ చేశారు. అంటే అధ్యక్షా, ఈ బ్యాంక్‌లో ఓవరాల్‌గా చాలామంది డిపాజిటర్స్ ఉన్నారు. అందులో కూడా మనం చూస్తే 1,38,327 మంది ఈ బ్యాంక్‌లో డిపాజిటర్స్ ఉన్నారు. ఇందులో ఒక లక్ష రూపాయల వరకు డిపాజిట్ ఉన్న వారు 1,34,848 మంది ఉన్నారు. 4 వేల మంది తప్ప ఒక లక్ష కంటే తక్కువ ఉన్నాచిరు. అంటే రు. 1.00 లక్ష నుంచి రు.1.50 లక్షల వరకు 1245 మంది ఉన్నారు. రు.1.50 లక్షల నుంచి రు.2.00 లక్షల వరకు 709 మంది ఉన్నారు. అదే మాదిరిగా ఓవర్ రు.2.00 లక్షలు చూస్తే 15, 20 మెంబర్స్ ఉన్నారు. ఇందులో కూడా మీరు చూస్తే 1,34,847 మందికి మామూలుగా ఇన్‌స్యూరెన్స్ వర్తిస్తుంది. అప్ టు వన్ లాక్ ఒక వేళ బ్యాంకు దెబ్బ తిన్నా లక్ష రూపాయల వరకు ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఆ విధంగా అనుకున్నా ఆటోమ్యాటిక్‌గా ఆ డబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ బ్యాంక్ క్లోజ్ చేసినా వస్తుంది. అదే విధంగా మిగిలినవి చూస్తే రు. 50, 25 వేలు రెండు లక్షలు ఇన్వెస్ట్ చేశారో వారు సుమారు రు.144 కోట్లు ఇన్వెస్ట్ చేశారు. లక్ష రూపాయల వరకూ చేసినవి రు.185 ౹ౢ ఉంది. ఇవి కాకుండా రు.12012 కోట్లు రు.1.50 నుంచి రు.2.00 లక్షల వరకు ఇన్‌వెస్ట్ చేశారు. అన్నిటి కంటే ముఖ్యంగా ఈ బ్యాంకులో చూస్తే ఎస్‌బిఐ ఈరోజు మనం తీసుకు వచ్చిన డబ్బు 6 శాతానికి వారు ఓవరాల్‌గా సేవింగ్స్ కానీ, ఫిక్స్‌డ్ డిపాజిట్స్ కాని ఇవన్నీ చూసుకుంటే six percent rate of interest తీసుకున్నారు. అదే మాదిరిగా వారు మళ్లీ ప్రైవేట్ లెండర్స్‌కు కాని వేరే కాని లోన్స్ ఇస్తున్నారు. అదే విధంగా ప్రైవేట్ బ్యాంక్స్ చూస్తే 7 శాతం తీసుకున్నారు. అంటే ఎస్‌బి ఐ అన్నిటి కంటే కాస్ట్ ఎఫెక్టివ్ డిపాజిట్ తీసుకున్నారు. ఆ తరువాత ప్రైవేట్ బ్యాంక్స్ 7 శాతం తీసుకుంటున్నారు. ఈ కో ఆపరేటివ్ బ్యాంక్స్ అదేమాదిరిగా అర్బన్ బ్మాంక్స్ 14.5 శాతం తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఈ చార్మినార్ బ్యాంక్ యావరేజ్ 14.5 శాతం తీసుకున్నారు. 14.5 శాతంకు వీరు డిపాజిట్ తీసుకున్నప్పుడు దీనిని ఏ విధంగా ఇవ్వాలన్నప్పుడు చాలా ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. కాంపిటీషన్ తట్టుకోలేకపోతున్నారు. డబ్బులు సరిగా రొటేట్ చేయలేకుండా బెటర్ రెగ్యులేషన్స్ లేకుండా చాలా దెబ్బ తిన్నారు.

అదే మాదిరిగా ఈ రోజు ఎవరైతే ఏదైతే ఇంకా కొన్ని ఉన్నాయి. కృషి బ్యాంక్ మొత్తం 14, 15 మంది ఉన్నారు. వారి పైన యాక్షన్ తీసుకోవడం జరిగింది. వైస్ ఛైర్మన్ కె. వేణుగోపాల్, కాగిత శ్రీధర్, డైరెక్టర్, రాంబాబు, డైరెక్టర్, రామమూర్తి, డైరెక్టర్, పోతరాజు డేవిడ్ దీనా చక్రవర్తి, డైరెక్టర్, వెనిగళ్ల వెంకట ఆంజనేయ ప్రసాద్, డైరెక్టర్, కె. రమేష్, డైరెక్టర్, చిత్తూరు శ్రీ రంగసాయి, డైరెక్టర్, ఈ 8 మందిని అప్పుడే అరెస్టు చేయడం జరిగింది. ఇప్పుడు కూడా జైలులో ఉన్నారు. అదే మాదిరిగా 7 మంది ఎంప్లాయీస్ ఉన్నారు. వారిని కూడా ఆరోజు అరెస్టు చేయడం జరిగింది. ఎమ్. మోహన్‌దాస్, అంబటి రామకృష్ణ, కె.వి.వి.ఎన్. సతీష్, పెనుగొండ గురుమూర్తి, శ్రీ పి. శ్రీనివాసమూర్తి, పి. రామేశ్వర్ గౌడ్, విజయసింహ వీరంతా కూడా ఎంప్లాయీస్. వీరిని కూడా అరెస్టు చేస్తే ఈ 7 మందికి బెయిల్ వచ్చింది. బయట ఉన్నారు. ఇది కాకుండా వెంకటేశ్వర రావు ఛైర్మన్, ఆయన ఈ

స్కామ్ బయటకు రాక ముందు నుంచి బయటకు వెళ్లారు. సునీత కూడా బయటకు వెళ్లారు. ఆ ఇద్దరి కోసం ఇంటర్‌పోల్ కాని, గవర్నమెంటాఫ్ ఇండియా అదే మాదిరిగా ఆల్ గవర్నమెంట్స్‌తో టచ్‌లో ఉన్నారు. అయినా మనకు ఎలాంటి ఇన్‌ఫర్మేషన్ రాలేదు. ఉ.10.30

వీళ్లని అరెస్టు చేయడానికి ముందే, అంటే ఈ కేసు బయటకు రాకముందే వీళ్లు బయటకు పోయారు.

ఈ కేసులో చూస్తే, చాలా వరకూ ప్రాపర్టీస్‌ను అటాచ్ చేశాం. ఇండియాలో మొదటిసారిగా డైరెక్టర్సు గాని, బినామీ పేర్ల మీద బోగస్‌గా తీసుకున్న వాళ్లని గాని ప్రాపర్టీస్‌ను ఎటాచ్ చేశాము. ఆ విధంగా సిఐడి డిపార్టుమెంటు వాళ్లు కె.వి.రావు అండ్ అదర్స్‌వి హైదరాబాదులో, కృష్ణా జిల్లాలో, విశాఖపట్నంలో రూ.4,39,61,230 విలువ గల ఇమ్మూవబుల్ ప్రాపర్టీస్‌ను ఎటాచ్ చేయడం జరిగింది. రూ. 13,54,58,233 బ్యాంకు ఎకౌంట్సును సీజ్ చేశారు. 12 వెహికిల్సును ఛైర్మన్‌వి, డైరెక్టర్సువి సీజ్ చేశారు. ఈ విధంగా మొత్తం రూ.18,94,19,463 విలువ గల ప్రాపర్టీస్‌ను సీజ్ చేయడం జరిగింది. కోర్టులో ఇది డిస్‌పోజ్ కాగానే ఈ ప్రాపర్టీస్ గవర్నమెంటుకి వస్తాయి.

వాళ్ల పాస్‌పోర్టు నెంబర్సు కూడా మన వద్ద ఉన్నాయి. ఇక్కడ నుంచి పోవడమైతే పోయారు గానీ, పాస్‌పోర్టు ఒరిజినల్ అయివుంటే అది ఎక్స్‌పెయిర్ అయిపోయింది. అయినప్పటికీ ఎక్కడున్నారో ట్రేస్ చేయలేకపోతున్నాం. లండన్‌లో ఉన్నాడంటే అక్కడకు మెసేజ్ పంపించాం. ఎంతవరకూ ప్రయత్నించాలో అంతా చేశాం. అయినా వారి వేరెబౌట్స్ తెలియలేదు.

కృషి బ్యాంకు వ్యవహారం వచ్చాక చాలా వరకూ ఎలా చేయాలా అని ఆలోచించి, కోఆపరేటివ్ డిపార్టుమెంటుతో, ఆర్‌బిఐతో సర్వే చేయించాం. చేసినపుడు ఇంతకు ముందు ఇచ్చినదానిలో చెప్పినట్లు 39 బ్యాంక్సున్నాయి. ఈ 39 బ్యాంక్సునీ వీక్ బ్యాంక్స్‌గా గుర్తించారు. వీటిలో 25 వీక్ బ్యాంక్సే గాని సిక్ బ్యాంక్స్ కాదు. క్లాసిఫికేషన్ కొరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో మాట్లాడాము. ఇందులో కొన్ని బ్యాంక్సు మరీ అధ్వాన్నంగా ఉన్నాయి. ఒక 5 బ్యాంక్సుకి డైరెక్షన్సు ఇచ్చారు. మరో 4 బ్యాంకులకు క్లోజ్ చేయమని ఆర్డర్సు ఇవ్వడానికి షోకాజ్ నోటీస్ ఇచ్చారు. ఆ విధంగా 9 బ్యాంకులకు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో అర్బన్ బ్యాంక్సు నన్నింటినీ ఏ విధంగా స్ట్రీమ్ లైన్ చేయాలో దాన్ని గురించి మాట్లాడేను. ఆర్‌బిఐ; రిజిస్ట్రార్, కోఆపరేటివ్ బ్యాంక్స్ ఇద్దరూ కలిసి వర్కు చేయాలి. కాని ఈ బ్యాంకు విషయంలో మాత్రం కేంద్ర ప్రభుత్వం యాక్టు చేయాలి. ఆ విధంగా చేయడానికి మీరు సజెషన్సు ఇస్తే, గవర్నమెంటాఫ్ ఇండియా ఆఫీసర్సు, అగ్రికల్చర్ డిపార్టుమెంటు, రిజిస్ట్రారు ఇక్కడున్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,ఆర్‌బిఐ ఉన్నారు. మీరిచ్చే సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : – అధ్యక్షా, రోజూ వింటున్నాం. రోజూ ఇదే కథ. పుంఖానుపుంఖాలుగా వస్తున్నాయి. ఈ మధ్యకాలంలో కృషి బ్యాంక్ విషయంగా పేపర్ కటింగ్సు చూస్తే వార్తా పత్రికలలో చాలా పెద్ద ఎత్తున రాశారు. కృషి బ్యాంకుకు సంబంధించిన మూల పురుషుడు ఛైర్మన్ వెంకటేశ్వరరావు గారు 1995 వరకూ విశాఖపట్నంలో ఒక షేర్ బ్రోకర్‌గా పని చేసి, అక్కడ దివాలా తీసి 1995లో హైదరాబాదుకు వచ్చి, కేవలం నాలుగైదు సంవత్సరాలలోనే కృషీ బ్యాంకు ఎస్టాబ్లిష్ చేయడం, ఇదేదో చాలా గొప్ప బ్యాంకు అని ప్రజలందరినీ మోసం చేసే కార్యక్రమం జయప్రదంగా, ఫలప్రదంగా పూర్తి చేయడం జరిగింది. ఈయన గురించి ఎన్నెన్నో రకాలుగా హైప్ క్రియేట్ చేయబడింది. సంవత్సరం క్రిందట ఇతను మొత్తం రాష్ట్రంలోనే హయ్యెస్టు ఇన్‌కం టాక్సు పే చేసిన మనిషి అని. రెండున్నర కోట్ల రూపాయలు ఇన్‌కం టాక్సు పే చేశాడని అన్నారు.

అధ్యక్షా, ఇతని వ్యవహార సరళి చూస్తే, వార్తా పత్రికలలో వచ్చిన మేరకు – ' మినరల్ వాటర్' తోనే ఇతడు స్నానం చేసేవాడట. ఆయన కార్లు గాని, విలాసవంతమైన జీవితం గాని చెప్పడానికి, వినడానికి అలవి కానివి. కేవలం దివాలా తీసిన ఒక

మనిషి నాలుగైదు సంవత్సరాలలో తన స్వంత గ్రామంలో రెండున్నర కోట్ల రూపాయలతో ఇల్లు కట్టాడట. పంజాగుట్టలో కోట్ల రూపాయలతో ఆఫీసు స్థలం స్వంత పేరు మీద కొన్నాడట. ఆయనకు చాలామంది ఎంపీలతో సంబంధాలున్నాయట. ఆనాటి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ దొర గారి కుమారుడికి, ఈ బ్యాంకుకి ఉన్న సంబంధం, దొరగారు ఈ రాష్ట్రానికి డిజిపిగా వుండి, ఆయన ఇళ్లల్లో జరిగే శుభకార్యాలకు పోవడం, పోలీసు వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించిన డిపాజిట్సును అక్కడ పెట్టడం వంటివి జరిగాయి. ఈ బ్యాంకుకు సంబంధించిన గ్రేడ్ ‘ ఎ ’ గ్రెడేషనుగా ఉంది. దీనిలో డిపాజిట్సు సేఫ్‌గా ఉంటాయని అనిపించడం, రకరకాలుగా అన్ని విధాలుగా కష్టపడి అమాయక ప్రజల డబ్బును, ఇంకా పెన్షనర్సు, వితంతువులు, సీనియర్ సిటిజన్సు, విఆర్ఎస్ కు దరఖాస్తు చేసినవారు, చిన్న చిన్న వ్యాపారస్థులు, స్మాల్ ఎర్నర్సు, స్మాల్ డిపాజిటర్సు వీరందరూ ఇందులో డబ్బు దాచుకున్నారు. అన్ని రకాలుగా వారిని మోసం చేయడానికి ప్రయత్నాలు చేశారు. ఈ కృషి బ్యాంకుకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయని చెబితే, వాటిని తొక్కిపెట్టి సక్సెస్‌ఫుల్‌గా చేశారు.

ఈ స్కాం పూర్తిగా బయటకు వచ్చేక జరుగుతున్న పరిస్థితులు గమనించండి. ప్రభుత్వం ఈ కేసును సిబిసిఐడి అనే అతి గొప్ప పోలీసు సంస్థకు ఇన్‌వెస్టిగేషనుకు అప్పగించింది. అలా అప్పగిస్తే ఇక ఇంతే సంగతులని చెప్పాల్సిన పని లేదు. ఏదైనా ఒక కేసును పనికిరాకుండా చేయాలంటే, అసలైన దోషులు బయటకు రాకూడదంటే కేసును సిబిసిఐడికి అప్పగించడం అలవాటు, ఆనవాయితీగా మారింది ఈ మధ్యకాలంలో.

కృషి బ్యాంకు గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు. దీనికి సంబంధించి, 12 మందినో 14 మందినో డైరెక్టర్సును అరెస్టు చేయడం, వారి మీద కేసు పెట్టడం, వాళ్లు బెయిలు తీసుకుని బయటకు వెళ్లిపోవడం జరిగిపోయిందని అన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : – నేను అందరూ బెయిల్ తీసుకున్నారని చెప్పలేదు. డైరెక్టర్సు 8 మందీ ఇంకా జైలులోనే ఉన్నారు. 7 మంది ఎంప్లాయీస్ బెయిల్ మీద బయటకు వచ్చారని మాత్రమే చెప్పాను. 8 మంది డైరెక్టర్సూ ఇంకా జైలులోనే ఉన్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : – అధ్యక్షా, ఆఫీసర్సుకు బెయిలు వచ్చింది. ఇందులో భాగస్వాములైన డైరెక్టర్సుకు బెయిలు రాలేదు. వీళ్లకూ రేపు బెయిలు వస్తుంది. అరెస్టు అయిన డైరెక్టర్సు బినామీ డైరెక్టర్సు. అసలు మోసగాళ్లు, ఘరానా మోసగాళ్లూ, మూల పురుషులూ they are at large. బెంగుళూరులోనో, లండన్‌లోనో ఉన్నారంటున్నారు. ఎక్కడున్నారో దేవుడికే తెలుసు. మొత్తం మీద సిబిసిఐడి ఈ కేసు విషయంలో చాలా అలసత్వం ప్రదర్శించింది. చేయాల్సిన కార్యక్రమం తగు సమయంలో చేయలేదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. నిజంగా ఈయనగారు బెంగుళూరులో లేకుండా లండన్‌లో ఉండివుంటే దీనికి సంబంధించి, ఇతనిని అరెస్టు చేయడానికి ఏవైనా ప్రయత్నాలు చేశారా? ఇప్పటికైనా లండన్‌లో ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారా? వచ్చివుంటే ఇంటర్‌పోల్‌ను అప్రోచ్ చేశారా? అప్రోచ్ చేయడానికి ముందు స్థానిక కోర్టులో పర్మిషను తీసుకోవాలి. అలా తీసుకున్నారా? స్థానిక కోర్టులో పర్మిషను తీసుకుని సిబిఐ ద్వారా ఇంటర్‌పోల్‌ను అడగాలి. ఇంటర్‌పోల్‌ను అడిగితే అక్కడున్న దేశానికి సంబంధించిన కేంద్ర పోలీసు యంత్రాంగం అక్కడి లోకల్ కోర్టులో అప్లయి చేయాలి. అరెస్టు చేయడానికి లోకల్ పోలీసుకు కోర్టు పర్మిషను ఇస్తే అప్పుడు అతడిని అరెస్టు చేస్తారు.
ఉ. 10 . 40

అసలు ఇప్పటికైనా కూడా ఆయన వేరెబౌట్స్ ఎక్కడ వున్నాయనే విషయం మీకు కొంతైనా తెలుసా ? లేకపోతే శాశ్వతంగా ఈ కేసు క్లోజ్ చేసుకుంటామని దయచేసి చెప్పాలని కోరుతున్నాను . కృషిబ్యాంకుకు సంబంధించిన విషయం ఇలా ఉంటే, శ్రావ్య అనే మరో బ్యాంకు వచ్చింది . శ్రావ్య కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ డిపాజిటర్స్ వెల్ఫేర్

అసోసియేషన్ ఇచ్చిన రిప్రజెంటేషన్‌లో కేవలం నాలుగు వాక్యాలు చదువుతాను . M/s. Sravya Co-operative Urban Bank Limited, Himayath Nagar, Hyderabad, with its Chairman Mr. N. Gnanaiah, was inaugurated by the then Home Minister of Andhra Pradesh, the late Sri A. Madhava Reddy. Mr. N. Gnanaiah is having executive membership of the Telugu Desam Party. He is an academician and not a businessman. It purportedly says that he is a philanthropist. The bank was established in 1999 under the Chairmanship of Mr. N. Gnanaiah and has earned good name and goodwill by wide publicity. పబ్లిసిటీ ద్వారా పుణ్యం వచ్చింది . In press and through other media concerned by exhibiting rosy pictures and with the functional details like NPA as low as 0.5%. కొత్తగా ఏర్పాటు చేయబడ్డ బ్యాంకు 6 మాసాల్లో, లేక సంవత్సరానికి ఎన్ పి ఏలు పెద్దగా ఉండవు . మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ వడ్డీ కడతారు . కాబట్టి . ఏ ఎన్‌పి ఉందని హైక్ క్రియేట్ చేయడం, SLR and CLR ratio. As per RBI guidelines and CLR ratio అని చెప్పడం Mr. N. Gnanaiah claimed in front of the depositors that he has been enjoying a lot of political support for up-keeping the name of Sravya Co-operative Urban Bank Limited in the banking history. The bank has been given A Grade certificate by the Registrar of Co-operative Societies, Andhra Pradesh.

By the above quoted facts the Chairman, Board of Directors, other officials and the staff members of the bank have created a good impression on the minds of the depositors that the bank is working on sound lines and profit making. The Chairman has lured the depositors with comparable higher interest rates.

అధ్యక్షా, ఈ విధంగా మొత్తం మీద మాకు గవర్నమెంట్‌కు పెద్ద సంబంధాలు ఉన్నాయనీ, గవర్నమెంట్‌కు సంబంధించిన మంత్రులనో, గవర్నమెంట్‌లో అధికారానికి సంబంధించిన అధికారంలో వున్నవారిని బ్యాంకు కార్యక్రమాలలో, ఫంక్షన్స్‌లో ఇన్‌వాల్వ్ చేయడం, ప్రజలను మోసగించడం, పబ్లిసిటీ హైక్ క్రియేట్ చేయడం తేటతెల్లంగా అర్థం అవుతుంది . వారి ఉద్దేశ్యం ఏదోవిధంగా ప్రజలను మోసగించాలనే . అదే వరవడిలో భాగ్యనగర్ బ్యాంకు, లక్ష్మీ మహిళా కోపరేటివ్ బ్యాంకు, ఆర్యన్ కోపరేటివ్ బ్యాంకు, సితార కోపరేటివ్ బ్యాంకు, ప్రజా బ్యాంకు, మదర్ థెరిసా కోపరేటివ్ బ్యాంకుట . పాపం అటువంటి మదర్ థెరిసాల పేర్లు కూడా అన్యాయానికి గురవుతున్నాయి . ఇవన్నీ ఈ రోజు ప్రకటించిన చార్మినార్ బ్యాంకు . సజ్జాద్ ఆగాకు సంబంధించిన బ్యాంకు . టోటల్ డిపాజిట్స్ రు 340 కోట్లు, లోన్లు రు 300 కోట్లు కేవలం 124 మందికి మటుకు రు 181 కోట్లు అప్పు ఇచ్చారు . ప్రతి అప్పు ఇచ్చిన వాడి దగ్గర దీనికి సంబంధించిన వారు బినామీవాడైనా ఉన్నాడు లేకపోతే వీలయితే సెక్యూరిటీ లేకుండా 10 శాతం కమీషన్ తీసుకుని ఒక కోటి అప్పు ఇస్తే 10 లక్షలు బ్యాంకు ఛైర్మన్‌కు కమీషన్‌గా వెనక్కు రావాలి . ఆయనకు సంబంధించి, ఈ బ్యాంకుకు సంబంధించి ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఎస్ఎల్ ఆర్ సరిగా లేదు . స్టాట్యుటరీ లిక్విడేటర్ రేషియో సరిగా లేదు . సి ఆర్ ఆర్ సరిగా లేదని ఎన్ని రకాలుగా ఆడిట్ రిపోర్టు బయటపెట్టిన విషయం వాస్తవమా ? ఇన్నిరకాలుగా వైట్ కాలర్ అఫెన్సెస్ పెరిగిపోతుంటే ఈ రాష్ట్రప్రభుత్వానికి సంబంధం కాదని వూరుకుంటే రాష్ట్రానికి సంబంధించి పేదప్రజలకు మేలు చేసింది కాదు . చార్మినార్ బ్యాంకు తప్ప మిగిలిన అన్ని బాంకులు 7, 8 బ్యాంకులు ప్రతినెల సగటున ఒక బ్యాంకు వస్తున్నది . బోర్డు తిప్పడం జరుగుతున్నది . ఈ బ్యాంకులన్నీ స్టేట్ కోపరేటివ్ డిపార్ట్‌మెంట్ కంట్రోల్‌లో వున్న బ్యాంకులు . ఈ డిపార్ట్‌మెంట్ ఏమేరకు వారి విధానాలు, విద్యుక్తధర్మాలు నిర్వహిస్తుంది? ఇంతకు ముందు ఎక్కడో రిపోర్టు చదవడం జరిగింది. కృషిబ్యాంకు ఛైర్మన్, స్టేట్ కోపరేటివ్ రిజిస్ట్రార్‌కు సంబంధించిన ఇంటిలో బాడుగకు ఉన్నారు . రాష్ట్రప్రభుత్వంగాని, కేంద్రప్రభుత్వం, రిజర్వ్‌బ్యాంకు గాని తమ విద్యుక్తధర్మాలు సక్రమంగా నిర్వర్తించకుండా, సిస్టంలో వున్న ఇటువంటి లోటుపాట్లను గమనించకుండా , వీటికి సంబంధించి గవర్నింగ్ బాడీస్, నామినీస్ సక్రమంగా లేకుండా ఉంటే, సక్రమంగా పనిచేయకుండా ఉంటే, ఎన్నిరకాల ఇబ్బందులకు సామాన్య మానవులు గురవుతారో దయచేసి గమనించాలని కోరుతున్నాను . అన్నింటికంటే అబ్జక్షనబుల్, ఈవిధంగా మోసం చేస్తున్న ప్రతిసంస్థ ఎంతోకొంత రాష్ట్రప్రభుత్వంతోనో, రాష్ట్రప్రభుత్వంలో అధికారంలో వున్న తెలుగుదేశం

పార్టీతోనో, ఆ పార్టీకి సంబంధించిన ముఖ్యమైన ప్రజాప్రతినిధులతో, మంత్రులతో సంబంధాలున్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను .

( ఇంటరప్షన్స్ )

కోలా కృష్ణమోహన్ అని విజయవాడలో ఒక పెద్ద ఘరానా మోసగాడు . ఆయన తెలుగుదేశం పార్టీకి లక్షలాది రూపాయలు డొనేట్ చేశాడు . రు . 10 లక్షలు డొనేషన్ ఇచ్చాడు . మళ్లీ అవన్నీ వెనక్కు ఇచ్చామని తెలుగుదేశంపార్టీ చెప్పింది .

( ఇంటరప్షన్స్ )

కోలా కృష్ణమోహన్‌గారి కుంభకోణం కొంచెం ఆలస్యంగా బయటపడితే పోయినసారి ఎన్నికల్లో ఆయన విజయవాడ నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎన్నిక అయ్యేవారు . అంతకు కొంచెం ముందు రామకృష్ణా గౌడ్ దొంగనోట్ల ఉదంతం, ముఖ్యమంత్రిగారితో ఫోటోలు తీయించుకోవడం . తెలుగుదేశం పార్టీ యాక్టివ్ మెంబర్‌గా , ఎగ్జిక్యూటివ్ మెంబరుగా ఉన్నారు కామారెడ్డి ప్రాంతానికి సంబంధించిన వాడు ఆయన. వెంకటేశ్వరరావుగారికి సంబంధించిన విషయాలు చెప్పనే చెప్పవద్దు . శ్రావ్య బ్యాంకు వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఇచ్చిన రిపోర్టులో చదివాను . జ్ఞానయ్యగారు మాధవరెడ్డిగారికి అత్యంత సన్నిహితుడు మాత్రమే కాదు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ మెంబరు . కృషిబ్యాంకు రు 100 కోట్లకు సంబంధించింది అయితే మిగిలినవి చిన్న చిన్న బ్యాంకులు, శ్రావ్య రు 20 కోట్లయితే, నేను చెప్పిన మిగిలిన బ్యాంకులు రు 20, 30 కోట్లయితే, చార్మినార్ బ్యాంకు రు 400 కోట్లు . దీనికి ఛైర్మన్‌గా వున్న సయ్యద్ ఆగాగారిని ఈ మధ్యకాలంలో వక్ఫ్‌బోర్డు మెంబరుగా రాష్ట్రప్రభుత్వంలో అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నియమించింది . ఇటువంటి వారికి నూటికి నూరుపాళ్లు గొడుగు పట్టింది . ఇది కరక్టా ? దొంగల రాజ్యం ఐపోయింది . దోపిడీ రాజ్యం ఐపోయింది . ఈ దొంగల రాజ్యాన్ని, దోపిడీ రాజ్యాన్ని కొంచెమైనా అరికట్టవలసిన అవసరం ఉందా లేదా . సామాన్య ప్రజల స్థితిగతులు గమనించాల్సిన అవసరం ఉందా లేదా ? మీకున్న సంబంధాలు ఏమిటో, నేను ఇది ఏ ఒక్కరిపైనా వ్యక్తిగతంగా చేస్తున్న ఎలిగేషన్ కాదు . నాకు ఏ ఒక్కరిపైన వ్యక్తిగతమైన ఎలిగేషన్ చేయాలంటే ఏ మాత్రం ఇష్టం లేదు . కాని వార్తలలో పుంఖాను పుంఖాలుగా వస్తుంది . కథలుకథలుగా వస్తుంది . వచ్చిన విషయాలు ప్రపంచదృష్టికి, ప్రజలదృష్టికి ఈ సభద్వారా తేవాల్సిన అవసరం ఉంది . కనీసబాధ్యతను నిర్వహిస్తున్నాను తప్ప మాకు ఏ ఒక్కరిమీద పర్సనల్ ఎలిగేషన్ చేయాల్సిన అవసరం లేదు కానీ చెప్పాల్సిన బాధ్యత ఉంది . రాష్ట్రంలో పేదప్రజల మేలు పరిరక్షించాల్సిన పవిత్ర కర్తవ్యం కూడా ఉంది . మీరు దొంగలకు, దోపిడీదారులకు గొడుగులు పడుతున్నారు . ఆశ్రయం ఇస్తున్నారు . మీ అండతో మోసగిస్తునారు . ఇది తప్పు . మీరు కొంచెం కూడా నేను పర్సనల్ ఎలిగేషన్ చేస్తున్నానని అనుకోవద్దు . ఖచ్చితమైన రీతిలో ఇప్పటికే చాలాచోట్ల ఈ అర్బన్ కోపరేటివ్ బ్యాంకులకు సంబంధించిన పే ఆర్డర్లను ఆనర్ చేయడంలేదు . బ్యాంకు సక్రమంగా పనిచేయకపోతే, ఆ బ్యాంకులు రోజు రోజుకు కుళ్లిపోయి ఎందుకూ పనికిరాకుండా పోతుంది . సక్రమంగా పనిచేస్తున్న బ్యాంకులు ఏవి ? పని చేయనివి ఏవి ? సక్రమంగా పని చేయనివి ఆపండి . అందులో డిపాజిట్స్ డబ్బులు ప్రొటెక్ట్ చేయడానికి శాయశక్తులా కృషి చేయండి . మంచిబ్యాంకులను ప్రోత్సహించండి . ఆ బ్యాంకులు ఈ రోజు బాగున్నా చేపు చెడిపోకుండా ఉండడానికి తగువిధంగా చర్యలు తీసుకోండి . అందులో ఉండే ఆఫీసర్స్ చాలా న్యాయమైన ఆఫీసర్స్, వారిలో పారదర్శకత బాగా వుంటుందని అనుకున్న వారిని చూచి ఆ పోస్టులలో ఇన్‌వాల్వ్ చేయండి . తప్పనిసరిగా మేలైనపద్ధతిలో వ్యవహారం సాగించండి . ఎడ్మినిస్ట్రేషన్ రన్ చేయండి . మీ బాధ్యతల నుండి తప్పించుకోవద్దు . ఇటువంటి వారికి రక్షణ ఇచ్చే కార్యక్రమం చేయవద్దు మీరు ఖచ్చితమైన రీతిలో పేదవర్గాలకు, సామాన్య వర్గాలకు ఏ విధంగా ప్రొటెక్ట్ చేస్తారనే విషయం సక్రమంగా చెప్పాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

ఉ.10.50

డా. కె.హరిబాబు(విశాఖపట్నం) : అధ్యక్షా, ఈ రోజున రాష్ట్రంలో వున్న సహకార బ్యాంకుల యొక్క పని తీరు ఏ విధంగా వుందో, ఏ విధంగా సామాన్య ప్రజలకు నష్టం వాటిల్లుతోందో, గత కొన్ని రోజులుగా వస్తున్న వార్తలనుబట్టి మనకు అర్థమవుతోంది. సహకార రంగంలో ప్రజలను భాగస్వాములను చేసి, తద్వారా సహకార రంగాన్ని పటిష్టం చేయాలనే ఆలోచనతో సహకార బ్యాంకుల ఏర్పాటుకు ప్రతిపాదన చేస్తే, దానిని ఉపయోగించుకుని ఏ విధంగా ప్రజల యొక్క డబ్బును దుర్వినియోగం చేసి కొంత మంది స్వార్థ పర ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారో మొన్నటి కృషి బ్యాంకు, నిన్నటి భాగ్యనగర్ బ్యాంకు, నేటి చార్మినార్ బ్యాంకు, ఇంకా రాబోయే రోజులలోని బ్యాంకుల కథలు మనకు వివరంగా తెలియజేస్తాయి.

ఈ బ్యాంకులు ఏ విధంగా ప్రజలను ఆకట్టుకుంటున్నాయి, ఏ విధంగా వారి యొక్క స్వార్థం కోసం ఉపయోగించుకోగలుగుతున్నాయి అనేది కొంత లోతుగా అధ్యయనం చేయవలసి వుంది. భగవద్గీతలో ఒక సూక్తి వుంది. 'మానవునిలోని దురాశ మానవుని యొక్క వివేకాన్ని నశింపజేస్తుంది' ఈ సూక్తి సహకార బ్యాంకుల విషయంలో సరిగ్గా సరిపోతుంది. మిగతా బ్యాంకులలో తక్కువ వడ్డీ వస్తుంటే, సహకార బ్యాంకులలో ఎక్కువ వడ్డీ వస్తూంటే, ప్రజలు ఎక్కువ వడ్డీనిచ్చే బ్యాంకులవైపు మొగ్గు చూపి డిపాజిట్ చేయడం జరుగుతోంది. డిపాజిటర్లకు ఇచ్చే వడ్డీ మీద సహకార బ్యాంకులు ఇంతకంటె ఎక్కువ ఇవ్వకూడదనే నియంత్రణ లేకపోవడం, డిపాజిట్ల ద్వారా వచ్చిన డబ్బును అప్పుల రూపంలో ఏ విధంగా ఇవ్వాలనే మార్గదర్శక సూత్రాలు వున్నప్పటికీ, ఆ మార్గదర్శక సూత్రాలను ఖచ్చితంగా పాటిస్తున్నారా లేదా అనే అజమాయిషీ లేకపోవడం ఈ సమస్యకు ప్రధాన కారణం.

ఇది ఆర్.బి.ఐ. వారు చూడాలా, లేకపోతే, ఆర్.సి.ఎస్. చూడాలా అనేది ప్రజలకు సంబంధించింది కాదు. ఆర్.బి.ఐ. కాని, ఆర్.సి.ఎస్. కాని, వారు వైఫల్యమైనప్పటికీ సహకార బ్యాంకుల పనితీరును నియంత్రించే విషయంలో యాజమాన్య నిర్వహణ, అజమాయిషీ విధానం తప్పనిసరిగా లోపభూయిష్టంగా వుంది, దీనిని సరిదిద్దుకోవలసిన అవసరం వుందని ఈ బ్యాంకుల యొక్క విషాద చరిత్ర తెలియజేస్తోంది. ఈ రోజున ఈ బ్యాంకులు ఎందుకు ఈ విధంగా అప్పులు ఇవ్వగలుగుతున్నాయి, బినామీ పేర్లతో ఇవ్వగలుగుతున్నాయి, కొలేటరల్ సెక్యూరిటీలు లేకుండా అప్పులు ఇచ్చే విధాన నియంత్రణను ఎందుకు చేయలేకపోతున్నాం? ఆ బ్యాంకు బోర్డ్ ఆఫ్ డైరక్టర్లలో ప్రభుత్వం తరపున వున్న డైరక్టర్లు సరిగా పనిచేయలేకపోయినప్పటికీ, నియంత్రించలేకపోయినపటికీ, వారి మీద చర్య తీసుకోగలిగామా అనేది ఆలోచించాలి.

చార్మినార్ బ్యాంక్ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ప్రకటనలో ఒక విషయాన్ని తెలియజేసారు. 2000-01 సంవత్సరానికి సంబంధించి బ్యాంకుకు రు.6.83 కోట్ల మూలధనం వుందని, దాని డిపాజిట్లు రు.429.00 కోట్లు వున్నాయని, అడ్వాన్సులు రు.270.00 కోట్లు వున్నాయని యాన్యువల్ రిపోర్ట్‌లో ఆ సంవత్సరానికి రు.1.92 కోట్ల ప్రాఫిట్ వుందని చెప్పారు. అంటే, 2000-01 మార్చి నాటికి బ్యాంకు సక్రమంగా నడిచిందనే ఒక అభిప్రాయం కలుగుతోంది ఈ ప్రకటన ద్వారా. 2001 మార్చి నాటికి రు.1.92 కోట్ల లాభాన్ని బ్యాంకు ఆర్జించగా, 2001 నవంబరు నాటికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు వారి యొక్క రికార్డులను పరిశీలించి ఈ విధమైన 9, 10 తప్పులు జరిగాయి, మీరు సక్రమంగా నిర్వహించుకోండని ఒక రిపోర్ట్ ఇచ్చారనే విషయం కూడా ఇందులో చెప్పడం జరిగింది.

2001 మార్చి నాటికి రు.1.92 కోట్ల లాభాన్ని ఆర్జించినట్లుగా వారు ఇచ్చిన బ్యాలెన్స్ షీట్‌లో పేర్కొన్న విషయం కూడా తప్పని దీనిని బట్టి స్పష్టంగా అర్థమవుతోంది. ఈనాళ బ్యాలెన్స్ షీట్స్ తప్పుగా వున్నాయి. కొద్ది కాలంలోనే ఎంక్వైరీ చేసినట్లయితే ఆ బ్యాలెన్స్ షీట్ నిజం కాదనే అభిప్రాయం కలుగుతోంది. రిజర్వ్ బ్యాంక్ నివేదిక ఆధారంగా బ్యాంకు యాజమాన్యానికి నోటీసు

ఇచ్చారని చెప్పారు. మీరు తప్పుగా అప్పులు ఇచ్చారు, వాటిని మీరు వెంటనే వసూలు చేసుకోమని అంటే అవి ఎట్లా వసూలవుతాయి? ఆ నివేదికలో యాజమాన్యాన్ని సరిచేసుకోండని చెప్పిన విధానమే సరియైంది కాదు.

ఎప్పుడైతే బ్యాంకు సక్రమంగా అడ్వాన్సులు ఇవ్వలేదనే విషయం ఆర్.బి.ఐ., ఆర్.సి.ఎస్., ఇన్‌స్పెక్షన్ జరిగినపుడు వెల్లడైందో, అప్పుడే సత్వరమే చర్యలు తీసుకొని వున్నట్లయితే మరికొంతమంది అమాయకులు బలి కాకుండా వుండేవారు. ఈ రోజున ఆర్.బి.ఐ. ఇన్‌స్పెక్షన్ చేసిన తరువాత రాష్ట్రంలో 39 బ్యాంకులు బలహీనమైన బ్యాంకులుగా వున్నాయని గుర్తించారు. ఏవైతే తప్పులు జరిగాయో, ఫలానా బ్యాంకులలో ఫలానా తప్పులు జరుగుతున్నాయనే విషయాన్ని ప్రజల దృష్టికి ఎందుకు తీసుకువెళ్లలేకపోతున్నారు? అవకతవకలు జరిగిన విషయాన్ని ప్రభుత్వ పరంగా ప్రకటనలు చేసి ఈ బ్యాంకులలో ఈ విధంగా తప్పులు జరిగాయి, ఆర్.బి.ఐ. రిపోర్ట్‌లో ఈ విధంగా నివేదించారు, అప్పులు ఇచ్చే విషయంలో సక్రమంగా ఆలోచన చేయడం లేదని ప్రజల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకు రాగలిగితే, చాలా మంది అమాయక ప్రజలను ఈ ఊబిలోకి కూరుకుపోకుండా రక్షించగలిగే వారము. ఆ విషయంలో ప్రభుత్వం ప్రజలను హెచ్చరించడంలో సరియైన చర్యలు తీసుకోలేదని నేను భావిస్తున్నాను.

ఈ కోపరేటివ్ విధానాన్ని బలపరచాలని, ప్రజలను భాగస్వాములను చేసి వ్యవస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటూ వుంటే, కొంతమంది స్వార్థపరులు, కోపరేటివ్ బ్యాంకులు చేస్తున్న అవకతవకలు, తప్పుల వల్ల ఈ రోజు సహకార రంగం యొక్క స్ఫూర్తినే పూర్తిగా దెబ్బ తీస్తున్నారు. రాష్ట్రంలో, రాబోయే రోజులలో సహకార రంగం పై వుండే విశ్వాసమే ప్రజలలో అడుగంటిపోయే ప్రమాదం వుంది. ఇది చాలా సీరియస్ ఇష్యూ. మన ప్రభుత్వం అందుకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది.

ఈ విషయంలో నేను ప్రభుత్వం దృష్టికి మరొక్క విషయం తీసుకువస్తున్నాను. ఈవాళ ఈ బ్యాంకులలోప్రధానంగా నేరాలు జరగడానికి, అవకతవకలు జరగడానికి కారణం, ఈ బ్యాంకులలో డిపాజిట్ చేసే డిపాజిటర్లకు ఈ స్వార్థ పరులు కొన్ని ఆశలు చూపిస్తున్నారు. ఆ ఆశల కారణంగా వారు డిపాజిట్లను వేస్తున్నారు. ఆ డిపాజిట్లను మళ్లీ స్వార్థ ప్రయోజనాల కోసం సరియైన ఆధారాలు లేకుండా, సరియైన గ్యారంటీలు లేకుండా అప్పులు ఇస్తున్నారు. ఆ అప్పులను తిరిగి తీసుకునే పరిస్థితి లేకుండా పోతోంది. ప్రభుత్వానికి చెందిన సంస్థలు కూడా ఈ బ్యాంకులలో డిపాజిట్ చేస్తున్నాయి. ఈవాళ నేషనలైజ్డ్ బ్యాంకులు వుండగా, వాటిలో డిపాజిట్లను పెట్టకుండా, ప్రభుత్వం యొక్క డబ్బులు సహకార బ్యాంకులలో ఎందుకు డిపాజిట్ చేస్తున్నారో, ఆ కారణాలు మనకందరికీ తెలుసు. అయినప్పటికీ కూడా ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటోంది?

దయచేసి గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాటికైనా మన రాష్ట్ర ప్రభుత్వం కాని, ఇంకొక ప్రభుత్వ శాఖ కాని – ఉదాహరణకు హౌజింగ్ కార్పొరేషన్, ఇంకా అనేక సంస్థలు ఈ ప్రభుత్వం యొక్క డబ్బును నేషనలైజ్డ్ బ్యాంకులలో పెట్టకుండా ఎంత డబ్బును రాష్ట్రంలోని సహకార బ్యాంకులలో డిపాజిట్ చేసారో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుంది. శాసన సభకు ఆ పూర్తి వివరాలను తెలియజేయండి. ఎందుకు ఈ విధంగా సహకార బ్యాంకులలో డిపాజిట్ చేయవలసిన అవసరం వచ్చిందని సంబంధిత అధికారులను ఎక్స్‌ప్లనేషన్ అడగండి. దీని వెనుక కాని స్వార్థపర ప్రయోజనాలు వున్నట్లయితే సంబంధిత అధికారులపై చర్య తీసుకోవలసిన అవసరం వుంది. ఈ రోజు కృషి బ్యాంకు విషయంలో కూడా చెప్పారు. బ్యాంకు మూసివేస్తూ, అవకతవకలు జరిగితే, డిపాజిట్‌దారులకు ఇన్‌సూరెన్స్ సౌకర్యం వుంది, రు.1.00 లక్ష వరకు ఇన్‌సూరెన్స్ వస్తుంది, ఇన్‌సూరెన్స్ ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారు.

ఉ.11.00

ఇన్స్యూరెన్స్ ఇవ్వడం అనేది డిపాజిట్‌దార్ల హక్కులను పరిరక్షించడం. ఇది మన బాధ్యత. తప్పకుండా చేయాలి. నేను మనవిచేసేదేమంటే డిపాజిట్‌దార్లకు ఇన్స్యూరెన్స్ నుండి డబ్బులు వచ్చే ముందు ఇందులో చెప్పిన విధంగా 124 మంది వ్యక్తులు బ్యాంకులో ఉన్న అడ్వాన్సులలో 62.6 శాతం డబ్బులను తీసుకున్నారు? ఒక గ్రామంలో ఉన్న భూములను కొల్లేటరల్ సెక్యూరిటి క్రింద చూపించారు. ఇది అనుమానాస్పదంగా ఉంది. 124 మంది బారోయర్స్‌దగ్గర అప్పు ఎందుకు తీసుకున్నారు. ఆర్థిక నేరాలకు పాల్పడినందుకు ఈ బారోయర్స్ మీద చర్య తీసుకొని ఈ డిపాజిట్‌దార్ల హక్కులను పరిరక్షించడానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుంది?

ఈ చర్యలన్నింటిని తీసుకోవడంతోబాటు, ఈనాడు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నియంత్రణలో ఉన్న విధానం సరిగ్గా పని చేయడం లేదని భావిస్తున్నాము. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా తన విధానాలను, నియంత్రణా వ్యవస్థను మార్చుకోవాలి. ఏ నిబంధనల మేరకు ఈ బ్యాంకులకు అనుమతి ఇస్తున్నారు మొదలయినవి వారు గమనించాలి, అవన్నీ నియంత్రించడం లేదు కాబట్టి దీనిని పునఃపరిశీలించవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఆర్‌బిఐ, ఆర్‌సిఎస్ ఈ వ్యవస్థలో సరయిన విధానాన్ని నిర్వహించలేదు. ఈనాడు ఇది ఆర్‌బిఐ నిబంధనలకు అనుగుణంగా అనుమతించిన బ్యాంక్‌గా, ప్రభుత్వం అనుమతించిందనే భావన ప్రజలలో ఉంది. ఆర్‌సిఎస్ యాజమాన్యం, ఆర్‌బిఐ యాజమాన్యం ఈ సహకార బ్యాంకులలో వస్తున్న ఆర్థిక నిర్ణయాలను అరికట్టడం లేదు. కాబట్టి సహకార బ్యాంక్ వ్యవస్థ నడిచే విధానం సరయినది కాదని రుజువయ్యింది. ఆర్‌బిఐ, ఆర్‌సిఎస్‌వారు ఒక చోట కూర్చొని ఏ విధమయిన నియంత్రణ చేయాలిఅనేది నిర్ణయించుకొని ఆ విధంగా చేస్తే బాగుంటుంది.

ఇప్పటికయినా మనం కళ్లు తెరచి ఈ సహకార రంగంలో ఉన్న బ్యాంకులు, ఫలానా బ్యాంకులలో ఇచ్చిన అప్పు సరయిన పద్ధతిలోఇవ్వలేదని ఆర్‌బిఐ, ఆర్‌సిఎస్ వెంటనే తనిఖీ నిర్వహించి సరిగ్గాలేని బ్యాంకుల లిస్ట్‌ను ప్రజలకు బహిర్గతం చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇచ్చే చర్య ప్రభుత్వం ఏదయినా తీసుకుని, మేము ఫలానా బ్యాంక్ మీద చర్య తీసుకున్నాము, మీరు జాగ్రత్తపడండని ప్రజలను ఉత్తేజపరిస్తే అప్పుడు ప్రజలందరికి ఉపయోగం ఉంటుంది. ఈ చార్మినార్ బ్యాంక్‌మీద సిబిసిఐడి కేసు ఉందన్నారు. పేపర్లలో, పత్రికలలో వచ్చి అందరికి తెలిస్తే ఈ కాలంలో డిపాజిట్ చేసేవారు ఆ బ్యాంకు వైపు చూసే వారు కాదు. ఆ విధంగా మనం చాలా మందిని కాపాడేవారము. ఆ విధంగా చేస్తే ప్రజలు మనలను గుర్తిస్తారు. ఆ విధంగా గుర్తించబడాలి. ఆ బాధ్యతను ప్రభుత్వం సక్రమంగా నిర్వహించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(Hon'ble Deputy Speaker in the Chair)

SRI ASADUDDIN OWAISI: Sir, the present type of scams started about six years back. During the tenure of the Hon'ble Chief Minister first it was Alfalasa, then it was Asam Jubi, then it was Magic Sites, followed by Pardeshi and Krishi Bank. Now it is the Charminar Bank. In majority of all these scams it is the people of Hyderabad and Secunderabad who have lost their livelihood, their savings and their earnings. The majority of the victims belong to Muslim minority community. Various scams have taken place. But you have woken up only after all these misdeeds have come to light and when the people concerned have made money. What the Government does is only doing post-mortem. You cannot catch the people before they indulge in all these illegal activities. What I would like to know from the Hon'ble Chief Minister through you is that the report of the R.B.I. was sent to the Registrar of Cooperative Societies after enquiry was conducted. Why did you not act immediately on that? Who stopped you from taking action, specially when it is a known fact to the IPS Officers who are sitting in the Officers' Box in the Assembly here? Let the Hon'ble Chief Minister call them personally one by one and ask them. They know for the past four years what was happening.

Sir, I would like to request the Hon'ble Chief Minister not to attribute political motives to what I am saying. Your General Secretary will completely destroy you. I can go on record and I can say this will full responsibility that he will completely destroy you, not your party but your image. Since it is against the parliamentary practices to name a person who is not present here, I am not doing so. You keep on encouraging such elements. But who are the sufferers? It is the Muslim community which is

suffering because of these misdeeds and because of your decisions. You are imposing such people on us who are destroying our lives.

Sir, the membership of the Charminar Bank is more than 19000. Let the Hon'ble Chief Minister come to Old City. People are crying now. Nothing is left with them. People who have worked day in and day out in Gulf countries and made whatever little savings have been left with nothing. They do not have anything now. They have become paupers. From yesterday morning till now I have received numerous number of telephone calls from them. I have received women who are crying. There are more than 200 people sitting at our party office who do not know what is happening to them. Who stopped you from taking action when you received the RBI report in September, 2001? Moreover, glaring example was given to you that the statutory liquidation ratio and cash reserves ratio should be 25% and 3% of Rs. 429 crores of deposits. 25% of it should be round about Rs.100 crores. But it is not even Rs. 9 crores in the Charminar Bank right now. You could have taken suo motu action. Your police force is there. Your highly quality counter intelligence people are there. Sir, it is a fact that during the tenure of the Hon'ble Chief Minister white collar offences have increased. What about Pardeshi? What about Krishi Bank? We thought Rs.34 crores was the limit. But Charminar Bank has overtaken. He has gone up to 429 crores. I would like to know from the Hon'ble Chief Minister as to who are the people who borrowed loans. On page 2 of the statement, paragraph 5(e) says that 124 borrowers held loans and advances constituting 62.6% of total loans and advances. Who are these people? Please immediately release the names of these 124 people to all the press people. Please seize their passports. Please give all the details as to who they are, what their antecedents are and what their political affiliation is. Please release all these details. Let the people know about them.

Sir, another important point is that on page 3, paragraph 8 says that a complaint also had been filed with the CBCID to investigate into the alleged fraud. When was this complaint filed? It was filed yesterday only. It was not filed in September, 2001. If such complaint was filed then, we would not have seen this situation. These people's livelihood and their earnings could have been saved by now.

ఉ.11.10

Sir, my second point to the Government through you is about the number of cases so far booked. Here, in this statement it was written that " investigated alleged fruad and misappropriation to book cases against the guilty." Sir, how many cases had the Government so far booked ? Sir, when the Government came to know that the non-peforming assets were to the tune of 23.2% out of the total loans, they might have woken up to the fact. The Hon'ble Chief Minister is working 18 hours a day and we are highly thankful to him for doing so. In fact, we would appreciate that. But what about the people's savings and earnings. Sir, through you, I want to know from the Hon'ble Chief Minister as to what action does the Government is going to take in this direction? Today, the newspapers have reported the statement given by the Assistant General Manager of the Charminar Bank, one Mr. Mohd. Ahktar, who said that " we confirm that all the loans and advances sanctioned and disbursed by the bank are secured by more than one hundred percent by way of mortgages on immovable properties."

Sir, but the Government's version is different. It says that the police have locked-up all the 19 branches of Charminar Bank. Contrary to that, the statement given by bank authorities says that they are going to work. If that is the case, has the 19 branches of the bank are functioning ? What steps has the Governmnet is going to take with regard to current and savings accounts ? Ok. fixed deposits can wait, because they have to mature. Sir, I want to know whether the Government can give some sort of assurance with regard to current and savings accounts ? Will the RBI administrator would go ahead and proceed with these things ? Sir, through you, I would like to request the Hon'ble Chief Minister to take this matter very seriously. This Government owes a reponsibility to do justice to the depositors of Charminar Bank. Therefore, through you, I would request them to come forward withe some proposals. Otherwise, nearly one lakh families will be destroyed completely in the old city.

Sir, I can say for a fact that from yesterday onwards, people are very much worried about their money. They do not know as to what will happen to their savings. Not only people from Hyderabad but from Nizamabad also lost their money. Sir, even underground links were talked about and as everybody is aware that whenever a loan was sanctioned, 10% of it was taken as a kick-back. Even dubious land documents have been given as surities. Why don't the Government stop this ? Inspite of putting and end to such type of practices, the Government have encouraged all the lumpen elements in this society ? Sir, I would specifically like to know from the Government certain things. What steps are the Government is going to take with regard to current and saving accounts or other deposits ? What are the departmental steps that are being proposed ? Sir, in the case of Krushi Bank, an amount of Rs.13.23 crores has been refunded by the Government. In this case also, let the Hon'ble Chief Minister give a time frame. Let us be clear.

Sir, if you permit me, I would like to say, in this august House, irrespective of party affiliations, we, all the Hon'ble Members would take decision not to atten any function hoasted by any co-operative bank. Whether it is inauguration, inception day, or whatever it may be, we should not attend to such functions. Let us keep ourselves out of such practice. Suppose, if the Hon'ble Chief Minister or other Ministers or for that matter myself would attend any function hoasted by any co-operataive bank, it would send a wrong message to the people that such and such bank has a credibility and would not deceive the people. Therefore, we would make it a policy as to not to attend such functions. I would request through you, the Hon'ble Chief Minister, his ministerial colleagues and even Leader of the opposition to take a decision in this regard. Sir, in this connection, on behalf of my party, I would give an assurance to this august House, that henceforth, we will not attend any function hoasted by any of the Co-operative Bank.

Sir, I thank you for giving me this opportunity.

శ్రీ నోముల నర్సింహయ్య:-అధ్యక్షా, ఘరానా మోసగాళ్లకు సంబంధించిన ఈ స్టేట్‌మెంట్‌ను ముఖ్యమంత్రి గారు తెలుగులో చదివి ఉంటే బాగుండేదేమో. ఆ బ్యాంకు ఒక కోటి రూపాయల భూమిని తాకట్టు పెట్టుకొని, 181 కోట్ల రూపాయల అప్పుని ఇచ్చారు. ఆయనకు సంబంధించినంత వరకు, ఈయనకున్న కెపాసిటీ మేరకు 321కోట్ల 4 లక్షల రూపాయల డిపాజిట్లు, 299కోట్ల41 లక్షలు 5 ఋణాలు ఇచ్చారు. అంటే మోర్‌దాన్ 61 పర్సంట్ ఋణాలు ఇచ్చారు. దీనిని పర్యవేక్షించి, వెరిఫై చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన వింగ్ ఒకటి ఉందని అనుకొంటాను. కాకపోతే, మనకు నియంత్రించే అధికారం లేకపోవచ్చు, కానీ పర్యవేక్షించే వారు ఉన్నారు కదా? పబ్లిక్ ప్రాపర్టీని రూల్స్‌కి విరుద్ధంగా, breach of trust కి వ్యతిరేకంగా చేస్తుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వానికి ఇన్‌ఫామ్ చేస్తే బాగుండేది. ఏదో ఒక పద్ధతిలో, దీనికి సంబంధించిన విషయాలను ఆర్.బి.ఐ.కి తగిన విధంగా ఎప్పటికప్పుడు తెలియజేయకపోవడమన్నది తప్పు. నేరం చేసిన వాడు నేరస్తుడౌతాడు, అలాగే నేరం చూసి ఊరికే ఉన్న వారు నేరస్థుడౌతాడు. అధికారులు ప్రేక్షకుల్లా, సంధానకర్తల్లా వ్యవహరించారు. 121 మంది లోన్స్ తీసుకొంటే, ఆ బ్యాంకు ఇన్‌సాల్వెంట్ కాబోతోందని ఫోర్‌క్యాస్ట్ చేయలేని పరిస్థితి ఉంటే, వీరున్నది ఎందుకోసమని అడుగుతున్నాను. ఒకటి కాదు, రెండు కాదు ఇలా ఎన్నో బ్యాంకులు దివాళా తీస్తున్నాయి. హోం శాఖ మంత్రిగారు 'ఆర్థికనేరాలకు' వ్యతిరేకంగా ఒక బిల్‌ని సభలో ప్రవేశ పెట్టినప్పుడు నేను ఎంతో మంది పేర్ల లిస్ట్ ఇచ్చాను. ఇంతకు ముందు మిత్రులు చెప్పినట్లు 'పరదేశి' సంస్థకి సంబంధించిన కుటుంబ సభ్యులు ఉన్నారు. వారు తిన్ని ఆస్థులు ఇక్కడ ఉన్నాయి. వారు మాత్రం బయట తిరుగుతున్నారు. డిపాజిటర్స్‌కి మాత్రం రిలీఫ్ రాలేదు. అనేకమంది ఎవరైతే కరప్షన్‌తొ, ఆర్థిక నేరాలకు పాల్పడ్డారో వారి పేర్లను గవర్నరు గార్కి వివరాలతో ఇచ్చాను. మీ వైపు నుండి యాక్షన్ ఏది. కృషి,, శ్రావ్య, చార్మినార్ బ్యాంకుల వ్యవహారం బయట పడింది. రేపు మరే బ్యాంకో. ఏ బ్యాంకు వారో ఆ విధంగా చేస్తే, అన్ని బ్యాంకులను ఆ విధంగానే జమకడితే ఎట్లా అని కొంత మంది, నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. మీరు ఈ ఎకనామిక్ అఫెండర్లను మర్యాదగా చూస్తూ, రాజ భోజనాలు పెడుతున్నారు. ఇంటర్ పోల్‌లో సెర్చ్ చేస్తున్నారు. గ్లోబల్ విలేజ్‌లో ఉన్నామని అంటారు. ప్రపంచమంతా ఒకే గ్రామం అని చెపుతారు. మరి ఆ గ్రామంలో వీరు దొరకడం లేదు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గార్ని కోరేది ఏమంటే, మీరు ఎంతో మానిటర్ చేస్తున్నారు. అనేక విషయాలు

పరిశీలన చేస్తున్నారు. అంతా అయిపోయాక, చేతులు కాలాక ఆకులు పట్టుకొంటే ఏమి వస్తుంది. ఇప్పటికైనా మీ కో–ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన పెద్దలు, ఈ బ్యాంకుకి సంబంధించిన డాక్యుమెంటేషన్, ఈక్విటిని చూసే పెద్దలు, ప్రాపర్‌గా ఉంటే, ఆనెస్ట్‌గా ఉంటే ఈ బ్యాంకు పని చక్కబడి ఉండేది. కానీ అది జరగలేదు. అది జరగక పోవడం వల్ల ఇటువంటి పరిస్థితులు వస్తున్నాయని తెలియజేస్తున్నాను. లక్ష రూపాయల లోపు డిపాజిట్ దార్లు అందులో ఒక లక్షా 40వేల మంది ఉన్నారు. వీరంతా ఏదో అవసరాల కోసం పెట్టుకొంటే అవి కాస్తా పోయాయి. ఈయనది ( చార్మినార్ బ్యాంక్ ఛైర్మన్) హత్యో, ఆత్మహత్యో తెలియదు కానీ, వారు (డిపాజిట్ దార్లు) మాత్రం ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఉంది. వీరికి ఏ విధంగా మీరు కాంపెన్సేషన్ ఇస్తున్నారు? మన స్వర్ణాంధ్ర ప్రదేశ్‌లో మొత్తం అఫెండర్లను చేసి డిపాజిటర్లను ఆత్మహత్యలకు, చావులకు గురి చేయడమేనా అని అడుగుతున్నాను. మీరేమైనా చేయండి. మీరు తీసుకొనే యాక్షన్ వల్ల మీ చర్యలు గట్టిగా ఉండడం వల్ల, ఫర్దర్‌గా ఇన్సిడెంట్లు జరుగకుండా ఉంటే, అప్రీషియేట్ చేయడంలో తప్పులేదు. ఆరకంగా కాకుండా, రోజు రోజుకి ఇవి పెరుగుతుంటే ఏమనుకోవాలి? ఆ పదాలు అర్థము కావడంలేదు. ఈ రకమైన ఆర్థిక నేరగాళ్లను పెంచి పోషించడంలో మనం ప్రేక్షకపాత్ర వహించకపోయినా, మన మిత్రులు చెప్పినట్లు మన ఫోటోలను వారు వారి ఇన్‌స్టిట్యూషన్స్‌లో పెట్టుకొంటున్నారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దల బొమ్మలు ఇంకా ఎవరెవరి బొమ్మలనో పెట్టుకొంటే ఎక్కువ డిపాజిట్స్ వస్తాయో, వారి వారి బొమ్మలను సుందరంగా అలంకరించుకొంటున్నారు.

ఉ. 11.20

ఎందుకంటే వారి బిజినెస్ అది దానిని కర్బ్ చేయడం కోసం నేను ఇంతకు ముందు చెప్పాను, ఒక గ్యాస్ కంపెనీ పేరుతో కొన్ని లక్షలు వసూలు చేస్తే ముఖ్య మంత్రి గారితో సహా ఉత్తరాలు రాసిన తరువాత దానిని ఆపి వేశారు. వారందరి బ్రోచర్స్ చూస్తే పెద్దలయిన వారి బొమ్మలన్నీ వున్నాయి వాటి మీద. నేను కోరేది మీ చర్యల వల్ల అవి ఆగాలి తప్ప ఆగక పోవడం వల్ల మీ శీలాన్ని, ప్రభుత్వ శీలాన్ని శంకిస్తున్నారా లేదా అన్నది ఒకసారి ఆలోచించండి ఆ విధంగా కాకుండా చూడాలి. నేను ఒకటే ఒకటి చివరగా అంటాను. ' నేను కొట్టినట్లు నటిస్తాను, నీవు ఏడ్చినట్లుగా నటించు అని అనుకుని, ఇద్దరు నటించి, ఎక్కడిదక్కడ చల్లబడ్డాక ఆ ఇద్దరూ కలసి మంచిగా పంచుకుని తిన్నట్లుగా వుంటుంది. అలా కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. మన అధికారులను ఎప్పటికప్పుడు వాళ్లను ఇకనమిక్ అఫెండర్స్ విషయంలో మీరు పూర్తిగా మానిటర్ చేయడం ఆపక పోతే ఆ పేరు మీకు ప్రభుత్వంతోబాటు, ఈ ప్రభుత్వంలోని పెద్దలకు ఖచ్చితంగా వస్తుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ విధమైన వట్టి స్టేట్‌మెంట్ కాకుండా తగిన చర్యలతో వుండాలని, అంతా అయిపోయిన తర్వాత ఫిర్యాదులు కాకుండా అసలు వాస్తవంగా ఏమి జరుగుతూ వుందో ముందు ఫోర్‌కాస్ట్ చేయలేని , దయనీయమైన స్థితి నుండి బయట పడాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్):– అధ్యక్షా, it is a nip in the bud. 2 సంవత్సరాలకు పూర్వం నిజామాబాద్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లో అక్కడ అప్పుడు జరిగిన అవకతవకలను ఈ సభలో మీ దృష్టికి తేవడం జరిగింది . కేవలం రూ. 4, 5 కోట్లకు సంబంధించింది . సుమారు రూ. 6 కోట్లు డిపాజిట్స్‌లో, నాలుగున్నర కోట్ల రూపాయలు గవర్నమెంట్ డిపాజిట్స్ ఉన్నాయి. రెవెన్యూ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, మునిసిపాలిటీ, వేరియస్ అదర్ డిపార్ట్‌మెంట్స్ ద్వారా వచ్చిన డిపాజిట్స్‌లో సుమారు రూ. 2 కోట్లు బీద వాడిని నక్సలైట్స్‌తో చంపబడిన వారికి వచ్చిన ఎక్స్‌గ్రేషియాలు ఉన్నాయి. రిటైర్ అయిన వారి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వున్నాయి. వీటన్నింటినీ ప్రభుత్వ దృష్టికి ఎన్నో రకాలుగా అసెంబ్లీ ద్వారా మీ ముందు ఈ సభలో తేవడం జరిగింది. ఆ నాటి నుంచి దానిపైన మనం సరైన చర్య తీసుకో కుండా వుండటం వల్ల ఈ రోజు రూ. 4 లేక రూ. 5 కోట్లు పోయి, ఇప్పుడు రూ. 400, రూ. 500 కోట్లకు వచ్చింది. దానిపైన ఎన్నో సార్లు ప్రతి సభలో జిల్లాలో గాని, ఇక్కడ కానీ ఆర్‌సిఓ గారితో గానీ, ఆర్‌సిఐతో గానీ మాట్లాడటం జరిగింది . ఇంత వరకూ దీని పైన ఏమీ చర్య తీసుకున్నారో తెలియడం లేదు. ఎందుకంటే దీనిని మనం ఎంతో లైటుగా తీసుకుని వ్యవహారం చేస్తున్నాము . అందువల్ల అంతకన్నా పెద్ద క్రైమ్స్

అవుతున్నాయి. దీని వల్ల ఆ వ్యవహారం సభ్యులందరూ మాట్లాడినట్లు ప్రభుత్వం యొక్క సీరియస్‌నెస్ ఆన్ కోపరేటివ్ రంగం పోతున్నది. దీనిని కావాలనే వదలుతున్నారనే ఫీలింగ్‌వస్తున్నది. నిజామాబాద్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకుల గూర్చి సభ్యులు రాజశేఖర రెడ్డి గారు, ఇతర సభ్యులు మాట్లాడినపుడు టిడిపి వారితో సంబంధాలు వున్నాయంటే అక్కడ అధికార పార్టీ నుంచి అరుపులు వస్తున్నాయి.

కాంగ్రెసు పార్టీ తో సంబంధం వున్న వాళ్లూ కోపరేటివ్ బ్యాంకులలో వుండి వుండ వచ్చు. నిజామాబాద్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకు టిడిపి నాయకులకు ఆ నాడు వున్న శాసన సభ్యులకు సంబంధం వుందా లేదా అన్నది తెలుపవలసిందిగా నేను పాలక వర్గాన్ని ప్రత్యక్షంగా అడుగుతున్నాను. వాళ్లు యిచ్చిన లోన్స్ కేవలం ఒకే ఒక పర్సన్‌కు రూ. 2 కోట్లు లోను యిచ్చిన మాట వాస్తవం కాదా? రూ. 4 కోట్లు గవర్నమెంట్ డిపాజిట్స్‌ను మేనేజ్ చేసుకుని, ఈ విధంగా చేసిన తరువాత ఈ రోజు వరకు , పాపం బీద ప్రజానీకం, చిన్న చిన్న మొత్తాలు పెట్టిన ప్రజానీకం రోజూ రోడ్ల చుట్టూ తిరుగుతూ వుంటే పట్టించుకునే నాధుడు లేడు. దీనివల్ల ప్రభుత్వం యొక్క కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ పైన, కోపరేటివ్ సెక్టార్స్ పైనా చిత్తశుద్ధి లేదన్నది ఒకటి రుజువవుతోంది. ఇది మంచి పద్ధతి కాదు. కాబట్టి కోపరేటివ్ డెమొక్రటిక్ సెటప్‌లో కోపరేటివ్ యాక్టివిటీస్‌ను......

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ . ఆల్ పొలిటికల్ పార్టీలు, రెస్పెక్టివ్ లేడీస్ మాట్లాడిన తరువాత ... we are expecting that our Members should be given. మా సభ్యులు మాట్లాడిన తరువాత వాళ్లకు యివ్వ వచ్చు . We have no objection. అందు చేత నరసింహయ్య గారు మాట్లాడిన తరువాత రొటేషన్ ప్రకారం, ట్రెడిషన్ ప్రకారం రూలింగ్ పార్టీకి కూడా రావాలి . వారు మాట్లాడిన తరువాత ప్రతి పక్షాల వారికి యివ్వండి. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, నేను ఒక విషయం చెప్తాను. నేను టిడిపి అని గాని, కాంగ్రెసు అని గానీ ఇంకే యితర పొలిటికల్ పార్టీలని అనడం లేదు. అన్ని రాజకీయ పార్టీల వారి ప్రమేయం వుంది . వారికి ఇటువంటి వాటితో సంబంధం వుండ కూడదన్న మాట నేను చెపుతున్నాను. అందులో మన వాళ్లు వున్నారా అని ఎంకరేజ్ చేయకూడదని చెపుతున్నాను. దీని వల్ల కోపరేటివ్ మూవ్‌మెంట్ పైన విశ్వాసం అన్నది పోతున్నది. దానిని స్ట్రెంగ్దెన్ చేయవలసిన అవసరం వుంది. **Call the dog mad before you kill it....** అన్నట్లు మనం కోపరేటివ్ మూవ్‌మెంట్ ను దానిని పలుచన చేసి దానిని పూర్తిగా గాలికి వదలి ఆ రంగంలో దమ్ము లేకుండా వ్యవహారం చేస్తూ ఈరోజు ప్రైవెటైజేషనుకు , ఎన్నో సెక్టార్స్ మంచి మంచి స్ట్రాంగ్ ఫ్యాక్టరీలు వస్తున్నాయంటే దానికి మూల కారణం , ప్రాపర్ సూపర్‌విజన్ , పట్టుదలతో మనం చూడటం లేదు. కనుక దీనిని మనం పునరాలోచన చేయాలి. రిజర్వు బ్యాంక్ కూడా నార్మ్స్, కోపరేటివ్ బ్యాంకుల ఇష్యూల నార్మ్స .. **We have to be more stringent and more severe.** నేను ముఖ్య మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. ముఖ్య మంత్రి గారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో మా నిజామాబాద్ అర్బన్ బ్యాంక్ గురించి ఏమీ లేదు. దానిని నేను మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. దాని పైన దయచేసి తప్పకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ డిపాజిట్స్‌తోబాటు , ప్రైవేట్ రంగం వారికి డిపాజిట్స్ చేసిన వారికి కూడా డబ్బులు వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను.

శ్రీ కొండబాల కోటేశ్వర రావు :- అధ్యక్షా, ఈ సహకార వ్యవస్థ దీనిని మనం కాపాడు కుంటూనే, సామాన్య ప్రజలకు, రైతాంగానికి అలాగే సాధారణ పౌరునికి అన్ని ప్రాంతాలలో నివసించే వారికి ఒక మంచి పౌర జీవనం గడుపుకొనడానికి , ఆర్థిక అవసరాలు వారు తీర్చుకొనడానికి అవకాశం వుంటుందనేది మనం చూస్తున్నాము. ఈ సహకార వ్యవస్థ సుదీర్ఘ చరిత్ర కలిగి వుంది. మనం ఒకసారి గమనించినట్లయితే మొట్టమొదటిగా ఈ సహకార ఉద్యమం 1848 వ సంవత్సరం ప్రాంతంలో జర్మనీ లో బాగా కరువు వచ్చిన సందర్భంలో రైఫజాన్ అనే ఒక మహానుభావుడు తీసుకు వచ్చిన విధానం ద్వారా ఈ వ్యవస్థ ఈ

ప్రపంచ దేశాలలో ఆచరణలోకి వచ్చిందని మనందరికీ తెలుసు. ఆ నాడు వచ్చినటువంటి కరువు ను తీర్చడానికి పది మందిని అడిగి పది రొట్టెలను తీసుకు వచ్చి పది మందికి పంచడానికి , కేవలం పంచుతూ పోతూ వుంటే , ఊరికే పోతూ వుంటే ఇది ఒక విధానం కాదన్న దానితో ,ఇది తిరిగి రాదని, దీనిని తిరిగి తీసుకు వచ్చే విధంగా క్రెడిట్ బేసిస్ మీద ఆ రొట్టెల పంపకాన్ని తీసుకు వచ్చిన, ఆ వ్యవస్థ ఈ నాడు ప్రపంచ దేశాలలో , భారత దేశంలో మనలోని ఈ సహకార వ్యవస్థ అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందువల్ల దీనిని , అలా ఉద్భవించిన వ్యవస్థను కాపాడుకోవలసిన బాధ్యత ప్రజా ప్రతినిధుల మీద, అందరి మీద వున్నదనడంలో ఎవరికీ సందేహం వుండవలసిన అవసరం లేదు. ఈ సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి సహకార వ్యవస్థ ద్వారా సామాన్య రైతాంగం అవసరాలు తీర్చుకుంటున్న సంగతి మనకందరికీ తెలుసు. సామాన్య పౌరుడు కూడా డిపాజిట్ తీసుకు వచ్చిన , దాచుకున్నా, ఒక నమ్మకం ద్వారా నడువ వలసిన వ్యవస్థ ఈ సహకార వ్యవస్థ. కానీ రానురాను 1920 సంవత్సరం మొదటి దశకంలో మనం చూసినట్లయితే భారత దేశంలో ఈ సహకార వ్యవస్థ వచ్చిందని ఈ సందర్భంగా నేను సభా దృష్టికి తెస్తున్నాను. అందుకు ఇది ఒక పెద్ద ఉద్యమంల్ల ఒక మహోద్యమం ఈ సహకార వ్యవస్థ. కానీ రానురాను ఈ ఉద్యమంలో చాలా పొరపాట్లు, లొసుగులు అన్నవి వచ్చాయని ఈ సభా దృష్టికి తెస్తున్నాను. అనాదిగా ఈ రాష్ట్రాన్ని , ఈ దేశాన్ని పరిపాలించిన కాంగ్రెసు పార్టీ మనం చూస్తే ఈ సహకారోద్యమానికి విఘాతం కల్పించిన సంఘటనలు అనేకం వున్నాయని నేను సభా దృష్టికి తేదలచుకున్నాను.

అలాగే మొట్టమొదట సహకార రంగంలో అధికారంలో వున్నటువంటి వారిని, అధికారం నుంచి తొలగించడానికి , ఎన్నిక అయిన ప్రజా ప్రతినిధులను వారి స్థానాల నుంచి తొలగించడానకి ఎప్పటికప్పుడు తీసుకు వచ్చినటువంటి ఈ రూల్స్‌లో, అధికారాలలో ప్రభుత్వం ద్వారా తీసుకునేటువంటి చట్టాలలో వచ్చిన మార్పుల దృష్ట్యా గతంలో మనం చూసినట్లయితే , కాంగ్రెసు పార్టీ పరిపాలనలో, అధికారంలో వున్నపుడు వచ్చినటువంటివి చాలాం మనకు తెలుసు. రెండు సార్లు ఎన్నిక అయిన వారు మూడవ సారి ఈ సహకార సంఘాలకు ఎన్నిక కాకూడదని, అలాగే మొన్న మొన్న నామినేట్ చేసిఃటువంటి కొంతమంది సభ్యులను , సంఘాలను కూడా అధికారంలోకి తెచ్చుకొనే పద్ధతులు , ఇలా చేసిన చరిత్ర కాంగ్రెసు పార్టీ కి వుందని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను. అందువల్ల ఈ ఉద్యమం అలాగే క్రెడిట్ ద్వారా వచ్చిన ఈ ఉద్యమం.

(కాంగ్రెసు పక్షం నుంచి అంతరాయం )

It is quite related to the subject. నేను చెప్పేది, ఒకసారి మనం చూసినట్లయితే ఈ ఉద్యమానికి మనం ఈ వ్యవస్థను ఈ నాడు తరువాత అర్బన్ బ్యాంకు వ్యవస్థ మనకు వచ్చిన సంగతి కూడా మనకు తెలుసు.
ఉ.11.30

ఈ నాడు అర్బన్ బ్యాంక్స్‌కు దేరీజ్ నో ఫెడరల్ యూనిట్ ఎట్‌ది నేషనల్ లెవెల్ అనేటటువంటి దానిని మనం గమనించవలసిన అవసరం వున్నది. ప్రాంతీయంగా ఉన్నటువంటి రిజర్వుబ్యాంక్స్ ఆఫీసెస్‌ను మనం ఎలర్టు చేసుకోవలసిన అవసరం ఉన్నది. స్ట్రెంథన్ చేయవలసిన అవసరం వున్నది. రిజర్వుబ్యాంక్ పరంగా పిరియాడికల్‌గా ఇన్‌స్పెక్షన్ జరపాలసిన అవసరం వుంది. వచ్చిన వాటిని అన్నీటిని కూడా తప్పకుండా పిరియాడికల్‌గా ఇన్‌స్పెక్షన్సు ద్వారా ఈ అర్బన్ బ్యాంక్స్‌కు కావలసినటువంటి నియంత్రణను రూపొందించవలసిన అవసరం ఉన్నది. ఫెడరల్ యూనిట్ అన్నది అర్బన్ బ్యాంక్స్‌లో ఈ డిపాజిట్సు ఒకేచోట పెట్టడం ఒకేచోట విత్‌డ్రా చేయడం వాటిని కూడా నియంత్రించడానికి అవకాశం వుంది. ఈ సహకార వ్యవస్థ అనేది వ్యక్తులు డెడికేట్‌గా చేసేటటువంటి వాటి మీద ఆధారపడినది. దీనిని ప్రభుత్వం చేసింది అనే మాటలకు ఆస్కారం లేదు అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. వారు చేసేటటువంటి పనుల మీద , చూపేటటువంటి శ్రద్ధ, అంకిత భావం, అనుభవం మీద నడిపేటటువంటి విధానంవల్ల ఈ సహకార వ్యవస్థ ఉన్నది. ఈ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుంది . ఈ

సంఘాలను ఏదో చేయాలని ఆలోచన ఎప్పుడు ఈ ప్రభుత్వానికి లేదు. కాంగ్రేస్ పార్టీ హయాంలోనే ఈసహకార వ్యవస్థకు కావలసిన నష్టాలు జరిగాయని ఈ సందర్బంగా మనవిచేస్తున్నాను. కుంభకోణాలకు ఈనాడు ఎక్కడ కూడా ఆస్కారం లేదు. పెద్దలు చెప్పినట్టుగా పారదర్శకత వున్నది. ఈ నాడు ఏ పత్రికల్లో చూసిన కుంభకోణాలు, అవినీతి, అక్రమాలు లేవు. ఈ నాడు వారితో ఫొటోలు అంటే క్యాజువల్‌గా ఎవరు చేసినా ఆ నాడు ఉన్నటువంటి సంఘటన ఒకసారి గుర్తు చేసుకోవాలని నేను వారిని కోరుతున్నాను. వారు ఫంక్షన్సుకు వెళ్లారు అన్నది కాదు వాటిని నడిపే దాని మీద నియంత్రణ కోసం ఈ నాడు పెద్దలు కృషిచేస్తావున్నారు. గ్రానైట్ కుంభకోణాలు లేవు,పారదర్శకత్వంతో ఈ నాడు ప్రజలకు మంచి కార్యక్రమాలు అందించాలని సహకార వ్యవస్థలో కూడా సమూలంగా మార్పులు తీసుకురావాలని ప్రభుత్వ స్థాయిలో కమిటీలు వేసుకొని కూడా కృషి చేస్తావున్నదని ఈ సందర్బంగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి): అధ్యక్షా, చాలా దురదృష్టకరం, మద్య తరగతి కుటుంబాల కోసం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందుబాటులో విధానానికి భిన్నంగా ఈ మద్య కాలంలో దేశంలో కాని రాష్ట్రంలో కాని అనేక కోపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చాయి. గత 4,5 సంవత్సరాలలోనే వీటి కార్యకలాపాలు కూడా వి స్తృతంగా పెరగడం , అనేక రాజకీయ పార్టీలకు చెందిన వారు కూడా ఈ బ్యాంకులు ప్రారంభించడం, స్వల్పకాలంలోనే పెద్దఎత్తున డిపాజిట్సు సేకరించి వాటి అన్నీటిని దుర్వినియోగం చేస్తున్న విధానం ఈ మధ్యనే చూస్తున్నాము., కృషి బ్యాంక్, చార్మినార్ బ్యాంక్, ముఖ్యంగా రాజధాని నగరం కేంద్రంగా చేయబడ్డ ఈ బ్యాంకుల పనితీరు చాలా అధ్వాన్నంగా వుంది. సహకార స్పూర్తితో గతంలో పెట్టారు. తిరుపతి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్, గుడివాడ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్, రాజమండ్రి ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్,విజయనగరం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లు చక్కని పనితీరును కనపరుస్తూ ఏ ధ్యేయంతో బ్యాంక్‌లు పెట్టారో ఆ పర్పస్‌నెరవేరుస్తున్నాయి. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు ఇళ్లు నిర్మించుకోవాలన్నా, స్వయం అవసరాలకు సరిపడా డబ్బు ఇవ్వాలన్నా సరే ఇల్లు కాని బంగారం కాని తాకట్టు పెట్టుకొని వారికి అందుబాటులో ఉన్న విధానానికి భిన్నంగా ,ఈ రోజు కొత్తగా పుట్టికొచ్చిన ఈ బ్యాంక్‌లు అన్నీ కూడా స్వల్పకాలంలోనే డిపాజిట్సు సేకరించి ఈ డబ్బును అంతా కూడా ఎలాంటి గ్యారింటి లేకుండా ఎక్కడో మారుమూల ప్రాంతాలలో పనికిరాని విలువలేని భూములను ష్యూరిటిగా చూపించి మొత్తం కూడా దోచుకుపోతున్నారు. సహకార బ్యాంక్స్ చైర్మన్‌లు, డైరక్టర్సు, ఎం .డి.లు స్వల్పకాలంలోనే విలాసవంతమైన జీవితం అనుభవిస్తున్నారు. ఈ విధంగా కళ్లకు కనిపిస్తున్నారు, వీటి మీద తగిన నియంత్రణ పెట్టవలసిన అవసరం వున్నది. దీనిని కంట్రోల్ చేయవలసిన రిజర్వు బ్యాంక్ కూడా తగిన ఇన్స్‌రెన్సు ఉన్నా లేక ష్యూరిటీస్ ఉన్నప్పటికి చాలామంది డిపాజిటు దారులు అందరు నష్టపోవడం జరుగుతావున్నది. ముఖ్యమంత్రిగారు పత్రికలోను, టి.వి.లోను చెప్పడం జరిగింది. “మీరు ఇలాంటి వాటిల్లో కాకుండా ప్రయివేటు రంగంలో కాకుండా ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో మీరు డిపాజిట్సు పెట్టండి అధిక వడ్డీకి మీరు ఆశ పడితే నష్టపోతారు అని ప్రకటించడం నేను చూడడం జరిగింది.” సామాన్యుడు గతంలో కూడా షేర్సులో పెడితే నష్టపోయారు. పనికి రాని కంపెనీ ప్రమోట్ చేసి షేర్లలో తీవ్రంగా నష్టపోతే మళ్లీ ఈ రోజు అర్బన్ బ్యాంక్‌లు పుణ్యామా అని చాలా మంది డిపాజిటు దారులు నష్టపోతావున్నారు. ఆ పార్టీ , ఈ పార్టీ అని కాదు , ఎవరైనాసరే ఇవాళ చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఉన్నా , గతంలో కాంగ్రేస్ పార్టీ ఉన్నా , ఎవరైనా సరే అధికారం ఉన్నచోట అక్కడకు వెళ్లి వాళ్ల స్వయం కార్యకలాపాలు నిర్వర్తించుకోవడం, పలుకుపబడి ఉపయోగించుకోవడం ప్రజలందరికి తెలుసు. అందువల్ల సాధ్యమైనంతవరకు అలాంటి వాళ్లను దగ్గరకు రానీయకుండా చూసుకోవలసిన అవసరం అధికారంలో ఉన్న పెద్దలు అందరి మీద ఉంటుంది. ఎవరి తప్పుదారి నడుస్తున్నారో చూసుకొని వారిని దూరంగా ఉంచకపోతే వారు చేసే తప్పు రేపుప్రొద్దున మనకే కాదు పార్టికి కాని ప్రభుత్వానికి నష్టం కల్గుతుంది. ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి ఫొటో దిగారు, మరొకసారి సెక్రటరీ దగ్గర ఫొటో దిగారు అని వీళ్లు చెబుతావున్నారు. హర్షాద్ మెహతా ఎవరి దగ్గర ఉన్నారు? శ్రీ పి.వి.నరసింహరావు దగ్గర ఉన్నారు. అంత మాత్రాన శ్రీ పి.వి.నరసింహరావు హర్షాద్‌మెహతా చేత కుట్ర చేయించారని అంటామా? గతంలో శ్రీమతి ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దగ్గర ఎంతో మంది ఉన్నారు. వాళ్లు అంతా నేర ప్రపంచంతో సంబంధాలు మనకు వెలుగులోకి వచ్చాయి అందువల్ల పార్టీల ప్రమేయం

తేవద్దు అని మాత్రం దయచేసి ప్రతిపక్షనాయకులకు నేను తెలియచేస్తున్నాను. ఈ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది ఇకముందు ఈ విధంగా జరగకుండా తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది . ఎప్పటికప్పుడు ఆడిట్ జరగాలి నియంత్రణ చర్యలు తక్షణం తీసుకోకపోవడంవల్ల నష్టపోతారు. మొత్తం దివాళ తీసిన తరువాత దోషులు పారిపోయిన తరువాత మనం ఏమి చేయలేము. దీని మీద సహకార సంఘాల చట్టం క్రింద తగిన చర్యలు సకాలంలో తీసుకొంటే దీనిని నియంత్రించవచ్చు. అదే విధంగా పోలీసు అధికారులు కూడా ఇలాంటి వాళ్లను దగ్గరకురానీయడం సరైన విధానం కాదు. ఎవరైనాసరే ఇలాంటి వాళ్లను దూరంగా ఉంచకుండా తమ కుటుంబ సభ్యులు దగ్గరకు రానిస్తే ఇలాంటి దుష్ఫలితాలు వస్తాయి. కనుక ఇకముందు అధికారులు కాని రాజకీయ నాయకులు కాని వీళ్లను దూరంగా ఉంచి సక్రమంగా పనితీరు మెరుగుపర్చడం సామాన్యులకు అండగానిలచే ఈ సహకార వ్యవస్థను నిలబెట్టడం కోసం కృషి చేయవలసిందిగా కోరుతూ ముఖ్య మంత్రిగారు ఈ విషయంలో తీసుకొన్న చర్యలు హర్షిస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎం .వి. మైసూరారెడ్డి(కమలాపురం): అధ్యక్షా, పాపం ఇద్దరు మిత్రులు సహకార వ్యవస్థ గురించి చెప్పారు. అది సహకార సంస్థా, స్వాహకారసంస్థో నాకు అర్థం కాలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇస్తూ రిజర్వుబ్యాంక్ డెప్యూటి గవర్నర్, ఆఫిషియల్ ఫ్రం రిజర్వుబ్యాంక్, ఆర్‌సిఎస్., వ్యవసాయ అధికారులు ఉన్నారు, అందరూ వున్నారు, మీరు సలహాలు ఇవ్వండి నేను తప్పకుండా వాళ్ల మీద చర్య తీసుకుంటామని అన్నారు. చాలా సంతోషం . చార్మినార్ బ్యాంక్ ఛైర్మన్ అనుకుంటా ఈ ఇన్సిడెంటు జరిగిన తరువాత ముఖ్యమంత్రిగారు తీసుకొన్న చొరవ , అందరితో మాట్లాడడం నేను కూడా అభినందిస్తున్నాను. కాని నేను ఒక్కటే అడుగుతున్నాను. ఈ సమస్య ఈ రోజు వచ్చింది కాదు, ఈసమస్య మాకు తెలియదు అంటే పిల్లి కళ్లు మూసుకొని పాలుత్రాగి ఎవరు ప్రపంచం చూడడం లేదు అనుకొంటూ వుంటుంది. అందుకని వారు ఇచ్చిన స్టే టుమెంటులోనే మొదటి పేజిలో 4వ పేరాలో " As per the audit report for the year 2000-2001, the share capital of the bank stood at Rs.6.43 crores with the membership of 18510. The bank deposits are Rs.429 crores, the advances are Rs.270 crores and the bank earned a net profit of Rs.1.92 crores. "
ఉ.11.40

చార్మినార్ బ్యాంక్‌కు సంబంధించిన ఆడిటర్స్ రిపోర్ట్ ఇది. దీనిని ఆధారంగా చేసుకుని ఆర్.సి.ఎస్. అ+, అ4+ ఇచ్చారు. ఆర్.సి.ఎస్. ఏవిధంగా అ+, అ4+ ఇచ్చారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మల్టీ స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్ క్రింద రిజిష్టర్ చేసుకున్నారని నేను చాలా స్పష్టంగా చెప్పాను. నేను చెప్పినప్పటికీ వారు మరలా కావాలని దానినే మాట్లాడటం కరెక్ట్ కాదు. నా స్టేట్‌మెంట్ మొదలుపెడుతూనే అది చెప్పాను. మన స్టేట్‌లో కోఆపరేటివ్ యాక్ట్ ఉన్నప్పటికీ మల్టీ స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్ క్రింద రిజిష్టర్ చేసుకున్నారు. యాక్షన్ తీసుకోవాలన్నా సెంట్రల్ రిజిస్ట్రార్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్షన్ తీసుకోవాలి. అది స్పష్టంగా చెప్పాను. ఆ డీటెయిల్స్ అన్నీ ఉన్నాయి.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ముఖ్యమంత్రిగారు అంత తొందరగా రియాక్ట్ కావలసిన అవసరం లేదు. మీరు చాలామంది చెప్పినవి నోట్ చేసుకున్నారు కదా, నేను చెప్పేది కూడా నోట్ చేసుకుని తరువాత చెప్పండి. On 10th October and 5th November, 2001 the Reserve Bank of India conducted inspection of the bank under section 35 of the Banking Regulation Act. ఇచ్చారు కదండీ. ఇన్‌స్పెక్షన్ చేసి ఇన్ని లకూనాలు ఉన్నాయని చెప్పారు. ఈ తేదీ తరువాత ఆయనను ఎందుకు బోర్డు మెంబరుగా నియమించారు? పేపర్లలో వచ్చింది, నేను చెప్పటం లేదు. జెమిని టి.వి.లో నిన్న ఫైల్ ఫోటోలు చూపించారు. జనరల్ సెక్రటరీగారు ఆయనతో కలసి తిరిగినట్లుగా చూపించారు. అంత దూరం నేను వెళ్లటంలేదు. మాకు సంబంధం లేదు, అక్కడెక్కడివారో చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రిగారు ఇప్పుడే అంటున్నారు. In the 7th page, "In

view of the adverse report the State Registrar of Cooperative Societies in the interest of the banks and in the interest of the depositors and members has ordered an enquiry into the financial position of the bank under section 69 of the Multi State Cooperative Act and authorised the Joint Registrar.“ ఆయనకు ఎట్లా ఇచ్చారు? మాకు సంబంధం లేదని ఆయనకు yesterday ఎట్లా ఇచ్చారు? yesterday ఎందుకు చేశారు? చేసే హక్కు మీకు ఉన్నప్పటికీ ఇన్ని రోజులు మీరేమి చేశారని అడుగుతున్నాను. ఇప్పుడు చేయవలసిన అవసరం ఏమిటి? ఇప్పుడు మీకు చేసే హక్కు ఉన్నదా? ముఖ్యమంత్రిగారూ, ఆర్.సి.ఎస్.కు చేసే హక్కు ఉన్నప్పుడు ముందేమి చేశారు?

కృషి బ్యాంక్ విషయానికొస్తే ఈ బ్యాంక్‌ను ''డి-బ్యాంక్'' అంటున్నారు. ''డి-బ్యాంక్'' అంటే ''దావూద్ బ్యాంక్''. పోలీసులకు ఈ విషయం తెలుసు. పత్రికలకు రిలీజ్ చేసేముందు పోలీసులు ఏమిచేస్తున్నారు? వారందరితో కనక్షన్స్ ఉన్నాయి. ఇండియా లెవెల్లో ఇంటలిజెన్స్ బ్రాంచ్‌వారు ఎన్ని రకాల ఇన్‌వెస్టిగేషన్స్ చేస్తున్నా ఈ బ్యాంకులనుండి సుమారు 120 మంది పెద్దయెత్తున డబ్బు ఎందుకు తీసుకున్నారు? ఇవన్నీ చూడాలి, కాని చూడలేదు. సి.బి.సి.ఐ.డి., ఎకనమిక్ అఫెన్సెస్ వింగ్‌లవారు వారి జోలికే పోలేదు. కృషి బ్యాంక్‌గురించి అందరికీ తెలిసిందే. కోఆపరేటివ్ బ్యాంక్ ఫామ్‌చేయాలంటే ఆర్.సి.ఎస్.గారు అన్నీ చూసి రికమండ్ చేసిన తరువాత ఆర్.బి.ఐ. వారు పర్మిషన్ ఇస్తారు. ముఖ్యమంత్రిగారూ, అదైనా ఒప్పుకుంటారా? క్రొత్త రూల్స్ ప్రకారం ఆర్.సి.ఎస్. చూసి రికమండ్ చేసిన తరువాత ఆర్.బి.ఐ. వారు యాక్సెప్ట్ చేస్తారు. కృషి బ్యాంక్ ఛైర్మన్ అయిన వెంకటేశ్వరరావుగారు రిలయన్స్‌వారి షేర్స్ డూప్లికేట్ చేసి సేల్ చేశారని రాజశేఖరరెడ్డి అనే సెక్రటరీ, మా లీడర్ రాజశేఖరరెడ్డిగారు కాదు, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కంప్లైంట్ చేశారు. వారు యాక్షన్ తీసుకోనందున హైకోర్ట్‌కు అప్రోచ్ అయితే సి.బి.సి.ఐ.డి.ని ఎంక్వయిరీ చేయమని హైకోర్ట్ డైరెక్షన్ ఇచ్చింది. ఇది క్రితం ఎప్పుడో జరిగింది. వారు ఫారిన్ పారిపోక ముందే ఇది జరిగింది. ఆయన బయటకు పోకముందు చరిత్ర ఇది. హైకోర్ట్ డైరెక్షన్ మీద సి.బి.సి.ఐ.డి. వారు ఏమి ఇన్‌వెస్టిగేట్ చేశారు? అంతేకాకుండా ప్రభుత్వం తరఫున స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో డైరెక్టర్ హోదాలో ఉన్న ఆర్.పి. సింగ్ అనే ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఏమి చేస్తున్నట్లు? వెంకటేశ్వరరావుగారిపై రిపోర్ట్‌ను పంపించాల్సిన అవసరం ఉందా, లేదా? పంపించాలి కదా? పంపించకపోతే ఏమి యాక్షన్ తీసుకోవాలి?

ప్రమోటర్స్‌లో బంధువులు ఉండకూడదు. చార్మినార్ బ్యాంక్‌లో డ్రైవర్‌ను డైరెక్టర్‌గా పెట్టారు. ఇవన్నీ చూడవలసిన బాధ్యత ఆర్.సి.ఎస్.కు లేదా? ఎవరెవరు ఉన్నారో చూడాలి, ఎవరెవరికి అప్పులు ఇస్తున్నారనేది చూడాలి. కృషి బ్యాంక్ విషయంలో క్లియర్‌గా ఆర్.సి.ఎస్. వైఫల్యం చెందినట్లు, డెప్యూటి డైరెక్టర్ దూబే వైఫల్యం చెందినట్లు తేటతెల్లమైనది. దీనికి కారణమైన ఆర్.సి.ఎస్.ను ఎక్కడ వేశారు? వారిపై ఏమి చర్య తీసుకున్నారు? ఆయనకు ప్రమోషన్ ఇచ్చారు, మంచి పోస్ట్‌కు ప్రమోట్ చేశారు. అవన్నీ పత్రికల్లో వచ్చాయి. ఏ పోస్ట్‌కు వేశారో నాకు సరిగా గుర్తుకురావటంలేదు. I am not able to recollect. ఇది మంచి సాంప్రదాయమా? ఆర్.సి.ఎస్.పై చర్య తీసుకోకపోగా మంచి పోస్ట్ ఇచ్చారని పత్రికల్లో చూశాను. ఎమ్.డి.నుండి ప్యూన్ వరకు any Cooperative Urban Bank right from the Managing Director to Peon, the Cooperative Urban Banks cannot appoint without the permission of the Registrar of Cooperative Societies.ఇది బైలాస్‌లో ఖచ్చితంగా ఉంది, చూడమనండి. ఎమ్.డి.ని ఆర్.సి.ఎస్. పర్మిషన్‌తో బ్యాంక్స్ అపాయింట్ చేసినప్పుడే ఈ ఇర్రెగ్యులారిటీస్ జరుగుతున్నాయి. ఆర్.సి.ఎస్. బ్యాంక్స్‌తో కొల్యూడ్ అవుతోంది. ముందు ఆర్.సి.ఎస్. మీద చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారూ, సి.బి.సి.ఐ.డి. ఇన్‌వెస్టిగేషన్ ఏమైనదో చెప్పమనండి. ఈ వైఫల్యానికి ఏమి చెబుతారు? You must answer all these points. మేము వైల్డ్ ఎలిగేషన్స్ చేస్తే తప్పు. ప్రభుత్వం ఇటువంటి లంపెన్ ఎలిమెంట్స్‌ను ఇదేరకంగా ఎంకరేజ్ చేయటంవలన డిపాజిటర్లలో కాన్ఫిడెన్స్ క్రియేట్ అయి డిపాజిట్స్ పెడుతున్నారు. డిపాజిట్లకు వడ్డీ ఎక్కువ ఇస్తామంటున్నారు. రీపేమెంట్ ఏవిధంగా చేస్తారో చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది, కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ఒకరు చనిపోయిన తరువాత చేయగలిగిందంతా చేశాము, ఇన్సూరెన్స్ ఇప్పిస్తామని అంటున్నారు.

ఇన్సూరెన్స్ ఎవరి డబ్బు? అది కూడా ప్రజల సొమ్మే. అది దివాళా తీస్తే నష్టపోయేది ప్రజలే. The money reimbursed by the insurance companies also belongs to the people. Why do you make fraud off the people?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, సేవింగ్స్ పాయింట్ క్రింద కోఆపరేటివ్ సొసైటీస్ వారు ముందుకువచ్చారు. In the interest of the country ఇది మంచిదని మొదటినుండి దీనిని ఎంకరేజ్ చేస్తూ వచ్చాము. ఈమధ్య ఫైనాన్స్‌లు పెట్టినవారు, చిట్‌ఫండ్స్ పెట్టినవారు వాటిలో రెస్ట్రిక్షన్స్ వచ్చేసరికి నెమ్మదిగా కోఆపరేటివ్ బ్యాంక్‌లు ఓపెన్ చేయటం, వాటిల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి డబ్బులు తీసుకోవటం, బోగస్ ల్యాండ్ సర్టిఫికెట్లు, ప్రాపర్టీ సర్టిఫికెట్లు చూపించి వారివారికి ఇవ్వటం నెమ్మదిగా పెరుగుతూ వస్తున్నది. వీటిని కంట్రోల్ చేయాలి. వీటిని ప్రాపర్‌గా చేయటానికి మనవద్ద రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ ఉన్నది. కాని అది సరిగా పనిచేయనందున ఈరకమైన పరిస్థితులు వస్తున్నాయి. కోఆపరేటివ్ సొసైటీస్‌ను కంట్రోల్ చేయవలసిన ఆర్.సి.ఎస్. ప్రాపర్‌గా చేయలేకపోతున్నందున ఒక బ్యాంక్ తరువాత మరొక బ్యాంక్ ఈవిధంగా ఎగవేసే పరిస్థితికి వస్తున్నాయి. చివరకు కోఆపరేటివ్ వ్యవస్థ మీదే అనుమానాలు వచ్చి సేవింగ్స్ అనే కాన్‌సెప్ట్ దెబ్బతినే ప్రమాదం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఇంతకు ముందు చిట్‌ఫండ్స్‌లో ఉన్న ల్యాండ్ మాఫియా నెమ్మదిగా కోఆపరేటివ్ సొసైటీస్‌లోకి రావటం మొదలుపెట్టింది. బోగస్ ల్యాండ్ రిజిస్ట్రేషన్లు, బోగస్ ప్రాపర్టీ షూరిటీ చూపించి కోట్లాది రూపాయలు కోఆపరేటివ్ సొసైటీస్‌నుండి కాజేస్తున్నారు. ఇంకొక వైపు బ్లాక్ మనీని వైట్ మనీగా చేసుకునే అవకాశం దీంట్లో ఉంది కాబట్టి , సేఫ్‌గా దాచుకోవటానికి, లాకర్లలో పెట్టుకోవటానికి ఈ సొసైటీలను వాడుకుంటున్నారు. దాని మీద ప్రాపర్‌గా చెక్‌లేదు.

ఉ.11.50

కాబట్టి ఇటువంటి బ్యాంకుల మీద ప్రాపర్ చెక్ చేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఒక్క కృషి బ్యాంక్ మాత్రమే కాదు, మీరు లిస్ట్‌లో ఇచ్చిన 10 బ్యాంక్‌లు కూడా కోఆపరేటివ్ రిజిస్ట్రార్‌తో చెక్ చేపిస్తే ఈ బ్యాంక్‌ల పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమౌతుంది. కాబట్టి ఇప్పటికైనా సరే వాటిని కంట్రోల్ చేయవలసిన అవసరం ఉన్నది. లేనట్లయితే ఇటువంటి ప్రాబ్లమ్స్ వస్తూనే ఉంటాయి. ఈ కోఆపరేటివ్ బ్యాంక్‌లు తమవద్ద ఉన్నటువంటి ఎక్సెస్ మనీని ఇంకొక కోఆపరేటివ్ బ్యాంక్‌లో ఉం చకూడదని, కేవలం షెడ్యూల్డ్ బ్యాంక్‌లలో మాత్రమే ఉంచాలనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎవరూ పాటించటంలేదు. ఈమధ్య టి.టి.డి. దేవస్థానం వారు కూడా తమ సొమ్ము ఈ బ్యాంక్‌లో డిపాజిట్ చేశారని, కృషిబ్యాంక్ ఉదంతం జరిగిన తరువాత వెంటనే ఆ డబ్బును వాపసు తీసుకున్నారని తెలుస్తుంది. ఒక్క టి.టి.డి. దేవస్థానమే కాదు, గవర్నమెంట్ కార్పొరేషన్లు, సెమీ-గవర్నమెంట్ కార్పొరేషన్లు అన్నీ కూడా తమ సొమ్మును ఇలాంటి కోఆపరేటవ్ బ్యాంక్‌లలో పెడుతున్నాయి.ఈ కోఆపరేటివ్ బ్యాంక్‌లు మరో కోఆపరేటివ్ బ్యాం క్‌లో పెట్టటంవలన అండర్‌హేండ్ ట్రాన్సాక్షన్స్, అనగా ఇంత సొమ్ము డిపాజిట్ చేస్తే ఇంత కమిషన్ వస్తుందన్న ఆశతో ఈవిధంగా చేస్తున్నారు. అంతేకాకుండా ఈమధ్యన ఈ బ్యాంక్‌లో ఐ.ఎస్.ఐ. ఏజంట్స్, మాఫియా గ్యాంగ్స్, దావూద్ ఇబ్రహీంకు సంబంధించిన మనుషులు ఇక్కడకు వస్తున్నారని నేను ఎన్నోసార్లు చెప్పటం జరిగింది. ఈ చార్మినార్ బ్యాంక్ కార్యకలాపాల్లో అలాంటివారు కూడా ఇన్‌వాల్వ్ అయ్యారు. అదేవిధంగా ఈ బ్యాంక్‌లో దొంగనోట్ల చెలామణి కూడా జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. గల్ఫ్‌నుండి ఎమౌంట్స్ వచ్చాయి. హవాలాద్వారా ఈ బ్యాంక్‌లు నడుపబడుతున్నాయి. ఇలాంటి దేశ వ్యతిరేకమైన కార్యకలాపాలు కొనసాగించే వారందరూ ఈ బ్యాంక్ కార్యకలాపాల్లో ఇన్‌వాల్వ్ కావటం దేశద్రోహ చర్యగా భావించి దీనివెనుక ఎవరెవరు ఉన్నారో, ఎవరెవరు డబ్బులు తీసుకున్నారు అనే వివరాలను క్షుణ్ణంగా దర్యాప్తుచేయించవలసిన అవసరం ఉన్నది. నాకు ఒకసారి వంద నోట్ల కట్ట ఇచ్చినప్పుడు దాని లెక్క చూస్తే 90 మాత్రమే ఉన్నాయి. ఆ విషయం గురించి వారికి చెప్పగా పొరపాటున నిజామాబాద్‌నుండి వచ్చిన నోట్ల కట్టలో తక్కువ వచ్చాయి, మేము దానిని నిజామాబాద్‌కు పంపించి తెప్పించుకుంటామని చెప్పి నాకు మాత్రం వెంటనే డబ్బు చెల్లించారు. ఈ విషయం గురించి నేను కంప్లైంట్ చేస్తానంటే ఏదో పొరపాటు జరిగింది, మేము సరిదిద్దుకుంటాము, వదిలిపెట్టమని రిక్వెస్ట్ చేశారు. ఇటువంటి సంఘటనలు ఈ బ్యాంక్‌లో జరిగాయి. అసలు కోఆపరేటివ్ బ్యాంక్‌లుతమ వద్దనున్న డిపాజిట్లకు సంబంధించిన వివరాలను

పేపర్లలో అడ్వర్టయిజ్మెంట్లద్వారా బహిర్గతం చేసి ఆ బ్యాంక్ యొక్క హెల్తీనెస్ గురించి ప్రజలకు తెలియచెప్పవలసిన అవసరం ఉన్నది. ఈ బ్యాంక్‌యొక్క డిపాజిట్లలో లిక్విడ్ క్యాష్ కూడా లేదని తెలుస్తున్నది. కాని, తమ వాస్తవ పరిస్థితులను బహిర్గతం చేయకుండా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తూ ఉన్నప్పుడు ఆర్.సి.ఎస్. వారు ఏమి చేస్తున్నారన్నది అర్థంకావటంలేదు. ఆర్.బి.ఐ. ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం నాన్‌పెర్ఫార్మెన్స్ అకౌంట్స్ మరియు అసెట్స్‌ను బహిర్గతం చేయని సందర్భాల్లో ఈ ఆర్.సి.ఎస్. అదికారులు ఏవిధంగా ఊరుకున్నారన్న విషయం కూడా పరిశీలించాలి. ఈ బ్యాంక్ లో డిపాజిట్ చేసిన డిపాజిట్‌దారులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. వారి ఆందోళనను తొలగించి వారికి ఎటువంటి డబ్బు నష్టం లేకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఈ బ్యాంక్ వెనుక ఉన్నవారిని గుర్తించి పనిష్ చేయాలని కోరుతున్నాను.

(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, చాలామంది సభ్యులు చాలా విషయాలు చెప్పారు. అవన్నీ ఒకసారి చూసినప్పుడు దానిలో కొన్ని రాజకీయాలు మాట్లాడి బురదచల్లే ప్రయత్నం కూడా చేశారు. అదేవిధంగా ఈ బ్యాంక్‌కు సంబంధించి డిపాజిట్ చేసినవారు లక్ష రూపాయలకంటే తక్కువగా ఉన్నవారు 1,34,840 ఉన్నారు. వారికి లక్ష రూపాయల చొప్పున ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఉన్నది. వారికి చెల్లించవలసిన మొత్తం కలిపి రూ.140 కోట్లు వరకు ఉంటుంది. లక్ష నుండి లక్షన్నర వరకు డిపాజిట్ చేసినవారు 1245 మంది ఉన్నారు. లక్షన్నర నుండి రెండు లక్షల వరకు 709 మంది, రెండు లక్షల పైన డిపాజిట్ చేసినవారు 1525 మంది ఉన్నారు. వీరందరికీ కలిపి మొత్తం చెల్లించవలసిన డబ్బు రూ.185 కోట్లు. ఈ బ్యాంక్‌ను మల్టీ స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేయటం జరిగింది. దానిని మనం అపోజ్ చేసినప్పటికీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు రిజిస్టర్ చేశారు కాబట్టి ఆ బ్యాంక్ ఆంధ్ర రాష్ట్రంనుండి మాత్రమే కాకుండా మిగిలిన రాష్ట్రాల్లో కూడా వారి ట్రాన్సాక్షన్స్ చేసుకునే విధంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. అయితే మన కోఆపరేటివ్ రిజిస్ట్రార్ బ్యాంక్‌కు సంబంధించి లాప్సెస్ జరిగినప్పుడు యాక్షన్ తీసకునే అవకాశం ఉన్నది. ఈ బ్యాంక్‌కు సంబంధించిన లాప్సెస్‌గురించి సెంట్రల్ రిజిష్ట్రార్‌కు, సెక్రటరీకి తెలియచేయటం జరిగింది. వారినుండి తగిన ఆదేశాలు వచ్చిన తరువాత మాత్రమే మనం జోక్యంచేసుకోవాలని ఆగవలసి వచ్చింది. అదేవిధంగా ఈ కోఆపరేటివ్ బ్యాంక్‌లకు సంబంధించి వస్తున్న విమర్శలగురించి మన సభ్యులు మాట్లాడినప్పుడు కృషి బ్యాంక్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు మినరల్ వాటర్‌లో స్నానంచేసేవాడని చెప్పారు. ఈ విధంగా వారు ప్రజల డబ్బుతో ఎంజాయ్ చేసి సుఖపడినంత మాత్రాన ఇప్పుడు వారు ఏమిచేస్తున్నారో, ఎక్కడ ఉన్నారో అడ్రస్ కూడా తెలియని పరిస్థితి ఉంది. అదేవిధంగా కొంతమంది శ్రావ్య బ్యాంక్ ఛైర్మన్ జ్ఞానయ్యగురించి చెప్పారు. అతనిని ఎప్పుడో అరెస్ట్ చేయటం జరిగింది. మరికొంతమంది రాజకీయంగా బురదచల్లే ప్రయత్నం చేశారు. దానిగురించి నేను ఏమీ మాట్లాడదలచుకోలేదు. మాధవరెడ్డిగారు కూడా చనిపోయే ముందు కృషిబ్యాంక్‌కు వెళ్లారని మాట్లాడారు. నేను మా ఎమ్.ఎల్.ఎ.లకు, మంత్రులకు, పార్టీ ఫంక్షనరీస్‌కు కూడా ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ఎటువంటి కో-ఆపరేటివ్ బ్యాంక్‌లకు సంబంధించిన ఏ కార్యక్రమానికి కూడా హాజరుకావద్దని, అదేవిధంగా రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన లాటరీ డిప్‌లకుగాని ఇతర కార్యక్రమాలకుగాని హాజరుకావద్దని క్లియర్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నాను.
మ 12.00

అన్ని పార్టీల వారు కూడా ఆవిధంగా చేయగలిగితే చాలా సంతోషమని తెలియజేసుకుంటున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, రియల్ ఎస్టేట్ కంపెనీల విషయంలో, ప్లాంటేషన్ కంపెనీల విషయంలో కూడా అదే విధమైన ఆలోచన చేయమని చెప్పండి. ఎందుకంటే పొలిటికల్ పార్టీలను చూపించి, వాళ్ల సొంత మేలులను గడుపుకునే అవకాశం వున్న ఏ ఒక్క చోటైనా ఆవిధంగా చేయమని చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః  రాజకీయ నాయకులను ఉపయోగించుకుని, పలుకుబడితో, అడ్వర్టైజ్‌మెంటుతో లాభం పొందే అర్బన్ కోఆపరేటి వ్ బ్యాంకులు, ప్లాంటేషన్ కంపెనీలు లేదా రియల్ ఎస్టేట్ కంపెనీలు ఏవైనా కావచ్చు, వీటిలో మీరు భాగస్వాములు కావద్దు, పార్టిసిపేట్ చేయవద్దని  చాలా స్పష్టంగా మా పార్టీ వాళ్లకు ఆదేశాలు ఇస్తున్నాను.  మిగతా పార్టీ వాళ్లంతా కూడా ఆవిధంగా చేస్తే చాలా సంతోషమని తెలియజేసుకుంటున్నాను.  మీరంతా కూడా ఆవిధంగా చేయమని కోరుతున్నాను. కోలా కృష్ణమోహన్ విషయం మా నోటీసుకు వచ్చిన వెంటనే అతను ఇచ్చిన చెక్‌ను వెంటనే తిరిగి ఇచ్చేయడం జరిగింది.  ఇవన్నీ ఎలక్షన్స్ ముందు జరిగాయి కాబట్టి  అతనికి సీటు ఇవ్వలేదు.  ఇస్తామని కూడా చెప్పలేదు, చాలా మంది ఆశించి వుండవచ్చు, అలాంటి వారికి సీట్లు ఇచ్చే సమస్యే లేదని తెలియజేసుకుంటున్నాను.

గౌరవ సభ్యులు ఓవైసీగారు మాట్లాడుతూ, మీరు ఏమి యాక్షన్ తీసుకున్నారు, ఆ పేర్లన్నింటినీ పెడతారా? అని అడిగారు.  124మంది పేర్లు ఈరోజు రిలీజ్ చేశాం, మీకు కూడా వాటిని పంపిస్తాం.  30 టీములను ఇప్పటికే ఏర్పాటు చేశాం . 120 లోనీ లలో ఇప్పటికే 54 వెరిఫై చేశాం. 37మంది అడ్రస్‌లు కూడా వున్నాయి, మేము చూసుకున్నామని వారు కూడా ఒప్పుకున్నారు.  మిగతా వాటిని ఈరోజు 30 టీములు వెరిఫై చేస్తున్నాయి .  టోటల్‌గా వెరిఫై చేసిన తర్వాత ఎవరైతే డబ్బులు తీసుకున్నారో, వారి దగ్గర నుంచి నూటికి నూరు శాతం కలెక్ట్ చేస్తాం .  వాళ్లు పే చేయకపోతే  వాళ్ల ఆస్తులను ఎటాచ్ చేసైనా సరే రికవరీ చేస్తాం తప్ప వదలిపెట్టే సమస్యే లేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః  ఆస్తులుంటే కదా చేయడానికి.  ఆస్తులుంటే చేయండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః  వుండే వాళ్ల దగ్గర వసూలు చేస్తాం రాజశేఖర్ రెడ్డిగారూ.   ఇక్కడ రాజకీయం చేయలేను కాని  మీ పీరియడ్‌లో  ఎన్ని అవినీతి కార్యక్రమాలు జరిగాయో అందరికీ తెలుసు . బోఫోర్స్ వంటి ఎన్నో అవినీతి కార్యక్రమాలు జరిగాయి, మీరు ఎన్నో భాగోతాలు చేశారు.  ఇవి ఆల్ ఇండియాకే కాదు ప్రపంచమంతా తెలుసు .  ఇక్కడ వుండే వాళ్లు ఎవరైనా మాట్లాడితే  మాట్లాడవచ్చు గాని మీకు అలాంటి విషయాలు మాట్లాడే నైతిక హక్కే లేదని మనవి చేస్తున్నాను. మాకు ఈరోజు సిన్సియారిటీ వుంది కాబట్టే  ఈ స్కాములో ఇన్వాల్వ్ అయిన వాళ్లను, డబ్బులు ఎవరైతే తీసుకున్నారో వాళ్ల కు సంబంధించి,  లోన్లు తీసుకున్న వారు, షేర్స్ కొన్న వాళ్ల  ప్రాపర్టీస్‌ను ఎటాచ్ చేయమని కేంద్రప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేశాం, కాని అది ఇంతవరకు జరుగులేదు.  కోఆపరేటివ్ బ్యాంకుల్లో గాని ఎవరైనా బినామి ట్రాన్జాక్షన్స్‌లో ఇన్వాల్వ్ అయితే అటువంటి వారి ప్రాపర్టీస్‌ను ఎటాచ్ చేసే సౌకర్యం గల బిల్లుగాని, చట్టం గాని  భారతదేశం మొత్తంలో  కేవలం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఉందని, నేను దీనికి గర్వపడుతున్నానని తెలియజేసుకుంటున్నాను.  ఇటువంటి లాలూచీ పనులను చేసే వాళ్లను విడిచి పెట్టే సమస్యే లేదు.

కృషి బ్యాంకు విషయం మీరు మాట్లాడారు.  అందులో మొత్తం 8300 మంది వుంటే రూ.39కోట్లు అందులో డిపాజిట్స్ వున్నాయి.  5213 మందికి ఇప్పటికే రూ. 13.23కోట్లు పే చేయించాం .  ఒక లక్ష రూపాయల వరకు ఇవ్వవలసిన డిపాజిట్స్‌కు సంబంధించి 6025 ఎకౌంట్స్ వున్నాయి.   ఆర్‌బిఐకు వ్రాశాము, ఒక కుటుంబంలో వైఫ్ అండ్ హజ్‌బెండ్ తీసుకున్నా, ఇలాంటి వాటిపై ఆర్‌బిఐ ను క్లారిఫికేషన్ అడిగాము.  ఆవిధంగా అడిగి రూ.18కోట్లకు సంబంధించి డైరెక్టర్స్ గాని, ఛైర్మన్ గాని మిగతా వాళ్ల ఆస్తులను ఎటాచ్ చేయడం జరిగింది.  బ్యాంకుల నుంచి ఆస్తులు డిస్పోజ్ అయిన వెంటనే వాటిని గవర్నమెంటు టేకోవర్ చేసిందని తెలియజేసుకుంటున్నాను.  ఎవ్వరినీ వదలిపెట్టే సమస్యే లేదు.   ఎ.పి . కోఆపరేటివ్ యాక్ట్ గురించి, ట్రాన్స్‌పరెన్సీ గురించి కొంతమంది ఇంతకుముందు మాట్లాడారు.  అందులో కొత్త చట్టం తీసుకొచ్చాం .  దాని ప్రకారం ఎవరైతే డిఫాల్టర్స్

వున్నారో వారి పేర్లను జనరల్ బాడీలో పబ్లిసైజ్ చేయమన్నాం, వాళ్ల పేర్లను రిమూవ్ చేయమన్నాం, డెరెక్టర్లుగా వుంటే వారిని తొలగించమని చెప్పాం.

ఓవైసీ గారు పూర్ పీపుల్ గురించి మాట్లాడారు. వాళ్లలో కొంతమందికి వస్తాయి. మిగతా వారి గురించి ఆలోచన చేస్తున్నాం . ఈరోజు చార్మినార్ బ్యాంకు బ్రాంచెస్ అన్నీ క్లోజ్ చేశారు, బ్రాంచెస్ ఎక్కడా కూడా ఆపరేషన్‌లో లేవు . ఈరోజు మధ్యాహ్నం మరొకసారి కూర్చుని, ఎంత లాస్ వచ్చిందో ఎనలైజ్ చేసుకున్న తర్వాత ఆపరేట్ చేయడమా, లేక క్లోజ్ చేయడమా అనే విషయంపై ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వుంది. స్పెషల్ ఆడిట్‌కు ఇప్పటికే ఆర్డర్ చేశాం . వాళ్లు కూడా రిపోర్టు ఇస్తున్నారు, ఆ రిపోర్టును బేస్ చేసుకుని తదుపరి చర్యలు తీసుకొంటాం . ఈ చార్మినార్ బ్యాంకు మల్టీ స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్ క్రింద వుంది. స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్ క్రింద లేదు. ఇలాంటి యాక్ట్‌ల వల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఇందులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఆర్‌బిఐ కూడా ఇన్వాల్వ్ అయ్యాయి. మిమ్ములను కూడా కోరుతున్నాను, ఢిల్లీలో ఈ యాక్ట్ గురించి మీ మెంబర్స్‌ను పార్లమెంటులో రెయిజ్ చేయమని చెప్పండి. మేము కూడా రెయిజ్ చేస్తాం, దీనికంతటికీ కూడా క్లారిటీ రావలసిన అవసరం వుంది. ఒక మంచి చట్టం తీసుకరావలసిన అవసరం వుంది. నేను ఆర్‌బిఐతో మాట్లాడాను. వాళ్లు రిపోర్టును సెంట్రల్ కోఆపరేటివ్ రిజిస్ట్రార్‌కు పంపించారు, పంపించిన తర్వాత వాళ్లు బ్యాంకుతో ఫాలోఅప్ చేశారు కాని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో గాని, మనతో గాని చేయలేదు. 21వ తారీఖున మాత్రం ఒక రెవ్యూను అది కూడా మన చీఫ్ సెక్రటరీకి పంపించారు. అది వచ్చే లోపలే ఇవన్నీ జరిగిపోయాయి.

ఇక మనం డెప్త్ లోకి వెళితే, ఓవైసీగారు చెప్పినట్లు ఈ చార్మినార్ బ్యాంకులో కొన్ని నార్మ్స్ ఫాలో కాలేదు. అది వాస్తవం కూడా. నార్మ్స్ ప్రకారం CRR required to be maintained , ఎంత వుండాలంటే, అది రూ. 18.31కోట్లు వుండాలి. వాళ్లు మెయిన్‌టెయిన్ చేసింది చూస్తే యాక్చువల్ సిఆర్ఆర్ రూ. 3.19కోట్లు మాత్రమే మెయిన్‌టెయిన్ చేశారు. అది కూడా మొన్న రాత్రి వెరిఫై చేస్తే రూ.1.41కోట్లు వుంది. అదే మాదిరిగా ఎస్.ఎల్.ఆర్.చూస్తే రూ.82.34కోట్లు మెయిన్‌టెయిన్ చేయవలసి వుంటే అది రూ.8.27కోట్లు వుంది. నిన్న చూస్తే అది రూ. 4.70కోట్లకు తగ్గిపోయింది. లిక్విడిటీ పొజిషన్ చూస్తే, క్యాష్ ఆన్ హ్యాండ్ రూ. 386కోట్లు వుండాల్సి వుంటే రూ. 2కోట్లుంది. బ్యాలెన్స్ ఇన్ కరెంట్ ఎకౌంట్స్ విత్ డిసిసిబి –ఆప్కాబ్ లో రూ. 1.22కోట్లు వుండాల్సి వుంటే రూ. 1.10కోట్లుంది. ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ విత్ డిసిసిబి –ఆప్కాబ్‌లో రూ. 3.18కోట్లు వుండాల్సి వుంటే అది రూ. 1.60కోట్లు వుంది. అదే మాదిరిగా బ్యాలెన్స్ ఇన్ కరెంట్ ఎకౌంట్స్ విత్ బ్యాంక్స్ చూస్తే రూ. 13.17కోట్లు వుండాలి. ఇవి ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌లో పెట్టారు, అవి వచ్చే పరిస్థితుల్లో లేవు . ఇన్వెస్ట్‌మెంటు ఇన్ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ చూస్తే హైదరాబాదు కోఆపరేటివ్ బ్యాంకులో రూ. 17.50కోట్లు పెట్టారు. ఈ బ్యాంకుకు ఛైర్మన్‌గా వీరి సన్ ఇన్ లా లేకపోతే రిలేటివ్ ఎవరో వున్నారని అంటున్నారు. 90శాతం బ్యాంకు డిపాజిట్స్ అన్నీ కూడా ఇక్కడి నుంచే వెళ్లాయి. డైమండ్ జూబ్లీ – సూరత్ లో రూ. 2కోట్లు పెట్టారు. ఎఫ్‌డిసి బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 0.67కోట్లు పెట్టారు. చాలా వరకు అవకతవకలు జరిగే అవకాశాలున్నాయి. నేను ఆర్‌బిఐ వారితో మాట్లాడినపుడు ఒక విషయం అడిగాను. ఇంతకు ముందు హరిబాబు గారు మాట్లాడుతూ చాలా మంచి సజెషన్స్ ఇచ్చారు. మంచి సజెషన్స్ ఇస్తూ, డిపాజిటర్స్ అంతా కూడా చాలా యాంబీషియస్‌గా వెళుతున్నారన్నారు. గవర్నమెంటు బ్యాంకుల్లో ఏడెనిమిది శాతం వడ్డీ ఇస్తుంటే, ఇన్వెస్టర్స్, డిపాజిటర్స్ అందులో పెట్టకుండా ప్రైవేటు బ్యాంకుల్లో , కోఆపరేటివ్ బ్యాంకులో 14.5శాతం వరకు ఎట్రాక్టివ్ వడ్డీలు ఇస్తున్నారని ఆశ పడుతున్నారు. దాని వల్ల పూర్తిగా దెబ్బతింటున్నారు. 14.5శాతం వడ్డీకి తెచ్చి, వాళ్ల ఖర్చులు పోను ఆ ఎమౌంటును ఏ వడ్డీకి ఇస్తే వర్కవుట్ వాళ్లకు అవుతుందో ఆలోచించాలి, అది వయబుల్ కాదని తెలియజేసుకుంటున్నాను.

మ. 12.10

ఎస్‌బిఐ ఆరు శాతం, ప్రయివేటు బ్యాంకులు ఏడు శాతం ఇస్తుంటే కోపరేటివ్ బ్యాంకులు 14.6 శాతం ఇస్తున్నాయి. ఇది ఎట్టి పరిస్థితులలో సాధ్యం కాదు. దీనికి ఏమాత్రం నియంత్రణ లేదు. దీనిని ఆర్‌బిఐ మాత్రమే నియంత్రణ చేయాలి.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః పదిహేను శాతం పైన ఉన్న కోపరేటివ్ బ్యాంకులు కూడా ఉన్నాయి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః వాటిని కూడా టేకప్ చేయవలసిన అవసరం ఉంది. గవర్నమెంట్ డైరెక్టర్స్ ఉండి ఏమి చేశారని అన్నారు. కోపరేటివ్ బ్యాంకులలో కోపరేటివ్ ప్రిన్సిపుల్స్ ప్రకారం వాళ్లే ఉండే అవకాశం ఉంది. కోపరేటివ్ బ్యాంకులలో వారువారు కలుసుకోవడం కోసం చెప్పాం కాని సుమారు రూ.340కోట్లు పెట్టి ఐదారుమంది మొత్తం రన్ చేసే పరిస్థితి వచ్చింది. 2000 మార్చి వరకు ప్రాఫిట్ చూపించారు. మార్చి నుండి సెప్టెంబర్ వరకు 124 మందికి రూ.180కోట్లు రంగారెడ్డి జిల్లా దగ్గర ఊరిలో ల్యాండ్ చూపించి మొత్తం స్విండిల్ చేశారు. ఎందుకు ఇన్‌ఫార్మ్ చేయలేదని ఆర్‌బిఐని అడిగాము. దేశంలో రెండువేల బ్యాంకులున్నాయి , అన్ని బ్యాంకుల గురించి మేము ఎక్కడా ఇన్‌ఫార్మ్ చేయడం లేదు, మేము మానిటర్ చేస్తున్నామని అన్నారు. బ్యాంకులు ఈ మాదిరిగా ఉంటే వీటి గురించి ప్రజలకు ఎందుకు ఇన్‌ఫార్మ్ చేయరని అడిగాము. నేషనలైజ్డ్ బ్యాంకులు, ఎస్‌ఎల్‌ఆర్ మొత్తం నార్మ్స్ అన్ని పెట్టి లిక్విడిటీ కోసం, డిపాజిట్సు కోసం అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇస్తారు. ఎందుకు బ్యాంకులుగురించి అనౌన్స్ చేయడం లేదని అడిగాము. దీనివల్ల ఆంధ్ర ప్రదేశ్‌లో బ్యాంకుల గురించి చెప్పమని ఇన్‌సిస్ట్ చేస్తే చెబుతామని అన్నారు. అవసరమైతే కమిటీ వేసి 140 అర్బన్ బాడీస్‌కు సంబంధించి నార్మ్స్ ప్రకారం ఏమి ఉన్నాయో, లేదో అనేది టైమ్ టు టైమ్ ప్రజలకు తెలియచేస్తే ప్రజలే నిర్ణయించుకుంటారని అన్నారు. ఆవిధమైన సంప్రదాయం వారికి లేదని, మీరు ఇన్‌సిస్ట్ చేస్తే చెబుతామని అన్నారు. 10, 15 బ్యాంకులు పోయినా ఫర్వాలేదు. మిగిలిన బ్యాంకులు strengthen అయ్యే అవకాశం ఉంది. 39 వీక్ బ్యాంకులు కొన్ని సర్వైవ్ అవుతాయి. తొమ్మిది బ్యాంకులకు నోటీసు ఇచ్చాము, మానిటర్ చేయవలసిన అవసరం ఉంది. అది కూడా చేస్తాము. ఎక్కడా పెట్టవద్దని గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు చెప్పి ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నాము. గవర్నమెంట్స్ ఆర్డర్స్‌ను వాయిలేట్ చేసి కోపరేటివ్ బ్యాంకులలో పెడితే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాము. 124మంది బారోయర్స్‌కు చాలా షార్ట్‌టైమ్‌లో వారు ఇచ్చారు. ఆర్‌బిఐలో వారి ఉద్దేశ్యం ప్రకారం సరిగా మానిటర్ చేయలేకపోయారని వారు ఒప్పుకుంటున్నారు. ఈ అనుభవాలతో ఏవిధంగా చేయాలో ఆ విధంగా చేస్తారని తెలియచేస్తున్నాను. పది శాతం కమిషన్ తీసుకున్నారని ఒవైసీగారు చెప్పడం జరిగింది. నోముల నర్సింహయ్యగారు 124 మంది మెంబర్స్ వచ్చినప్పుడు ఏమి చేశారని అన్నారు. ఆ రిపోర్టు గవర్నమెంట్‌కు రాలేదు. ముందు తెలిస్తే చర్య తీసుకునే వారము. ఆర్‌బిఐ వారు పీరియాడికల్ ఇన్‌స్పెక్షన్ చేస్తారు. దానిననుసరించి వారే యాక్షన్ తీసుకోవాలి. కాని వారు యాక్షన్ తీసుకోలేదు. ఈ విషయమై అడిగినప్పుడు ఈ ఆర్గనైజేషన్‌ను సెట్‌రైట్ చేయడానికి చేశామన్నారు తప్ప ఇంకొకటి కాదన్నారు. ఎకనామిక్ అఫెండర్స్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉంది. దానికి సంబంధించి ప్రత్యేక చట్టం తేవడం గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. శ్రీనివాస్‌గారు నిజామాబాద్ కోపరేటివ్ బ్యాంకు గురించి చెప్పారు. దానిని వెరిఫై చేస్తాము. మైసూరా రెడ్డిగారు ఎందుకు యాక్షన్ తీసుకోలేదని అన్నారు. దానికి క్లారిఫికేషన్ ఇచ్చాను. హైకోర్టు డైరెక్షన్ చెప్పారు. రెడీగా ఇన్ఫర్మేషన్ లేదు. అది కూడా కనుక్కుంటాము. స్టాఫ్ పొజిషన్ చెప్పారు. అర్బన్ బ్యాంకులకు సంబంధించిన రూల్సు, బ్యాంకింగ్ రెగ్యులేషన్స్‌కు సంబంధించిన వాటిని ఆర్‌బిఐ వారు చూస్తున్నారు. అడ్మినిస్ట్రేషన్ మాత్రం ఆర్‌సిఎస్ వారు చూస్తారు. దీనికి సంబంధించి ఒక కమిటి వేసి ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని చూస్తున్నాము. ఇంద్రసేనారెడ్డిగారు గవర్నమెంట్ డిపాజిట్సు గురించి, హెల్దీనెస్ గురించి చెప్పారు. షెడ్యూల్డ్ బ్యాంకులన్నీ నేషనలైజ్డ్ బ్యాంకులుగా అనౌన్స్ చేస్తున్నారు. దేశంలో మొత్తం రెండు వేల అర్బన్ కోపరేటివ్ బ్యాంకులున్నాయి. ఇవన్నీ అనౌన్స్ చేయడం లేదు. అందరి సజెషన్సు తీసుకున్నాను. ఎవరిని వదలి పెట్టే పరిస్థితి లేదు. మల్టీ స్టేట్ కోపరేటివ్ యాక్ట్ అయినా, ఆర్‌బిఐ అయినా ఈ రోజు మన రాష్ట్రంలో జరిగిన దాని మీద ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. దీనిని రాజకీయం చేయడం కరెక్ట్ కాదు. ఆగాగారి విషయంలో ఆ కమ్యూనిటీ నుండి అతను మంచి వ్యక్తి అని,

బాగా ప్రొఫెషనల్ వర్క్ చేస్తున్నాడంటే అతనిని వక్ఫ్ బోర్డ్ మెంబర్‌గా చేశాను తప్ప ఇంకొకటి కాదు. నిన్న జరిగిన విషయం ఢిల్లీలో ఉండే క్యాబినెట్ సెక్రటరీకి రిపోర్ట్ చేస్తే , వారం రోజుల క్రితం అడిగినప్పుడు చార్మినార్ బ్యాంక్ చాలా బాగా పని చేస్తున్న బ్యాంక్ ఒక్కసారిగా ఎలా కొలాప్స్ అయిందని అడిగారు. ట్రాన్సాక్షన్ అంతా ఆర్‌బిఐకి తప్ప ఇంకొకరికి తెలిసే పరిస్థితి లేదు. అర్బన్ కోపరేటివ్ బ్యాంకులను ఏ విధంగా strengthen చేయాలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ, ఆర్‌బిఐ వారితో మాట్లాడి మన రాష్ట్రానికి సంబంధించి ఏ విధంగా స్ట్రీమ్‌లైన్ చేయగలుగుతామో ఆలోచించి చర్య తీసుకుంటాము. ఇందులో ఎవరైనా, ఏ పార్టీ వారైనా తప్పించుకునే పరిస్థితి లేదు. అనవసరంగా బురద చల్లే కార్యక్రమం మానుకోమని కోరుతున్నాను. రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడే మాటలకు నేను ఇంకా చాలా చెప్పగలుగుతాను. నాకు సభ్యత అడ్డం వస్తుంది కాబట్టి చెప్పడం లేదు. ఎవరినైనా, ఎంత పెద్ద వారినైనా వదలి పెట్టే పరిస్థితి లేదని తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి): అధ్యక్షా, ఇక్కడ చాలామంది పెద్దలు చెప్పారు. మా సభా నాయకుడు కూడా చెప్పారు. ఎవరు ఎన్ని తప్పులు చేసింది చెప్పే కంటే, మనం చేయవలసిన బాధ్యత ను గమనిస్తే చాలా బాగుంటుంది. క్రిమినల్స్ గురించి; రెండు , మూడు లక్షల మందికి జరిగిన విధానం గురించి; ఒకరి తప్పులు ఇంకొకరు చెప్పడం వల్ల ప్రజలలో రాంగ్ సిగ్నల్స్ వెళ్లే పరిస్థితి ఉంది. ఆ విధంగా చేయడం బాగుండదని సభాముఖంగా మనవి చేస్తున్నాను. సభలో మనం ఎపి ఆర్గనైజ్డ్ క్రైయిమ్స్ క్రింద ఎనాక్ట్‌మెంట్ చేశాము. ముఖ్యమంత్రిగారు, హోమ్ మినిస్టరుగారు ఈ ప్రొవిజన్సును ఇన్‌వోక్ చేసే అవకాశం ఉంది. ఎకనామిక్ అఫెన్సును వైట్ కాలర్ పీపుల్ చేస్తున్నారు. ఫ్యాక్షన్ పీపుల్ గొడ్డళ్లతో, నాగళ్లతో కొట్టుకునే కాలం పోయింది. ఇందులో 124మంది బినామీ లోన్లు తీసుకున్న వారిని, డైరెక్టర్లను లేటెస్ట్ మెథడ్స్ ప్రకారం మార్కెటింగ్ చేసే వారి మీద చర్య తీసుకోవాలి. నాయకులతో, సినిమా స్టార్స్‌తో, అందమైన ఫిగర్స్‌తో అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చి సంతోషపెట్టి, లైఫ్‌లాంగ్ మార్కెటింగ్ చేసుకుంటున్నారు. ఆ విధంగా వారిని అడ్డం పెట్టుకొని వ్యాపారం చేసే పరిస్థితిని కర్బ్ చేయవలసిన అవసరం ఉంది. నాన్ బెయిలబుల్ అఫెన్స్ ఉంది కాబట్టి ప్రాపర్టీ అటాచ్‌మెంట్‌తో చేసే అవకాశం ప్రభుత్వానికి ఉంది. క్రిమినల్ జ్యూరిస్‌డిక్షన్, ఇంటర్ స్టేట్ అర్బన్ యాక్ట్‌ప్రకారం మనకు అధికారం ఉంది. ప్రాపర్టీస్ అటాచ్ చేసి ఆక్షన్‌లో పెట్టి రికవరీ చేయవచ్చు. మేము అపోజిషన్‌లో ఉన్నామని, ఆగాగారు స్యూసైడ్ అటెమ్ట్ చేస్తే డిపాజిట్స్ చేసినవారిని, వారి ఫ్యామిలీలను ఆదుకోవాలంటూ వారి గురించి మాట్లాడినంత మాత్రాన కోపానికి రావలసిన అవసరం లేదు.
మ. 12.20

Prevention is better than cure అంటారు. ఈయన చేసిన పొరపాట్ల వల్ల కొన్ని కుటుంబాలు నష్టపోయాయి. వారు ఆత్మహత్యలకు పాల్పడకుండా కాపాడవలసిన ధర్మం ఉందని గుర్తించాలి. కాంగ్రెస్ వారు తప్పులు చేసి ఉండవచ్చు. తెలుగుదేశం వారూ చేసి ఉండవచ్చు. ఎవరు చేసినా పనిష్ చెయ్యాలి. ఎంత గొప్పవారయినా చట్టానికి అతీతులం కాదు. దయచేసి మంచి అర్థం తీసుకోవాలి. కోఆపరేషన్ మంత్రి గారు రాసింది, ముఖ్యమంత్రి గారు చదివారు. ముఖ్యమంత్రిగారు వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుంటే తప్పకుండా అవుతుంది. కాని వ్యవహారం ఏమీ లేదు. ఎస్ఎల్ఆర్ చూసిన సిఆర్ఆర్ చూసినా, గతంలో రిపోర్ట్స్ చూసినా 85 శాతం ప్రజల ధనం లిక్విడేట్ అయింది. దాని ప్రకారం డెఫినిషన్స్, రిపోర్ట్స్ పెద్దలు ఇదివరకే చదివారు. ఏ ప్రకారం చూసినా సంవత్సరంన్నర క్రితమే చార్మినార్ బ్యాంక్ పెర్‌ఫామెన్స్ బాగా లేదని రిపోర్ట్స్ వచ్చాయి. అప్పటి నుంచీ కూడా స్టేట్ గవర్నమెంట్ అఫిషియల్స్‌ను స్యాక్ చెయ్యవచ్చు. వారి మీద క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చు. పనిష్ చెయ్యండి. కొన్ని సంకేతాలు సభ నుంచి పంపడం మంచిది కాదు. మనలో మనం విమర్శలు చేసుకోవాలంటే వేరే సందర్భాలు ఉంటాయి. చేసుకోవచ్చు. తప్పుడు పని జరిగిన దానిలో శిక్షలకు సంబంధించి, సమన్వయం పాటించవలసిన అవసరం ఉంది. రాజశేఖర రెడ్డిగారి మీద కోపం ఉంటే వారి ముఖం చూడకుండా చెప్పవచ్చు. ముఖ్యమంత్రిగారికి అంత ఉద్రేకం అవసరం లేదు. ఈ సమస్యను సమస్యగా చూడవలసిన బాధ్యత వారికుంటుంది. రాజశేఖర రెడ్డిగారు చక్కగా చెప్పారు.

( అధికార పక్షం నుండి అంతరాయం)

మేడమ్ స్పీకర్: ప్లీజ్. ఇంద్రసేనా రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: మేడమ్, రెండు, మూడు విషయాలలో క్లారిఫికేషన్ కావాలి. మల్టీ స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్ పేరుతో ఇంతకు ముందు రు. 25 గల మెంబర్‌షిప్‌ను రు. 1000 చేశారు. ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొన కుండా, లిమిటెడ్ పీపుల్ పదే పదే బోర్డ్‌లోకి రావడానికి ఇటువంటి పని చేశారు. రు. 25 నుంచి రు. 1000 చెయ్యడం వల్ల కోఆపరేటివ్ సిస్టం దెబ్బతింటుంది. దానిని అడ్డుకోవాలి. ఇంతకు ముందు ఏ బ్యాంక్ అయినా వసూలు చెయ్యకపోతే గవర్నమెంట్ వారి నుంచి వసూలు చేసి ఇస్తామని చెప్పిన పద్ధతి ఉంది. దాని వల్ల మిగతా బ్యాంకుల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వారి విధులను వారు నిర్వహించకుండా వదిలేసే పరిస్థితి వస్తుంది. ఆ రకంగా కాకుండా, ఆ అభిప్రాయం రాకుండా ప్రభుత్వం చూడాలి. నిన్న జరిగిన ఇన్సిడెంట్ విషయంలో కొందరు ఆయనే చేసుకున్నాడని, కొందరు వేరే వారు చేశారని అంటున్నారు. వాస్తవాలను తెలియచేసే బాధ్యత ఉంది. హత్యా ప్రయత్నమా, ఆత్మహత్యా ప్రయత్నమా అనేది తెలియాలి. దొంగ నోట్ల వ్యవహారం, హవాలా ట్రాన్స్‌యాక్షన్స్ విషయంలో, దావుద్ ఇబ్రహిం లింక్స్ విషయంలో ముఖ్యమంత్రిగారు కొంత వివరణ ఇవ్వాలి. ఇప్పటికే హైదరాబాద్ చాలా అన్‌సోషల్ ఎలిమెంట్స్‌కు సెంటర్ అయింది. ఈ విధంగా హవాలా దొంగతనం వంటివి జరిగితే ఇంకా ప్రమాదంలో పడే పరిస్థితి వస్తుంది కనుక దీని విషయంలో చెప్పాలి.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Hon'ble MLA Sri N. Indrasena Reddy who is representing Malakpet Constituency is very close to the Telugu Desham Party. One cannot define their closeness. He is saying that the City of Hyderabad has become Center for anti-social elements. Therefore, I request him to go ahead a step further and demand for the resignation of the Hon'ble Minister for Home. When you are supporting them and when you are accepting that the City of Hyderabad has become Center for anti-social elements, let him seek his resignation. . What more proof you need madam. He is unnencessarily levelling false allegations against the Leader of the Opposition.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, అన్‌సోషల్ ఎలిమెంట్స్, బిన్‌లాడెన్, దావుద్ ఇబ్రహింకి చెందిన వారు, అమెరికాలో జరిగిన తీవ్ర వాద చర్యలను కాపాడుతున్నవారెవరో, ఆ విషయంలో ఇక్కడ చర్చించకుండా అడ్డం తగులుతున్నది ఎవరో, తీవ్ర వాదులను కాపాడుతున్నదెవరో ఒవైసీగారికే బాగా తెలుసు. చాలా ప్లేసెస్‌లో ఉపన్యాసాలు ఇచ్చి రెచ్చగొట్టారు. వాటిని కర్బ్ చెయ్యాలని కోరుతున్నాను. ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్‌ను అసెంబ్లీలో ప్లేస్ చేస్తే అపోజ్ చేసిన వారు, వెంకటేశ్వర్‌గారు దానిని ఇంప్లిమెంట్ చెయ్యాలని చెప్పారు. దానిని వెల్‌కం చేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, చార్మినార్ బ్యాంక్ గురించి ఒకటి, రెండు సలహాలు చెప్పాలి. డబ్బు అంతా ఎక్కువగా బాంబే ఘ్బ్బుఛిజి లో ఉందంటున్నారు. దానిని సీజ్ చేసే ఆలోచన చెయ్యాలి. చర్యలు తీసుకుంటారా? ఒక బ్యాంకు వారు మరొక బ్యాంక్‌లో డిపాజిట్స్ పెడుతున్నారు. కృషి బ్యాంకులో చార్మినార్ బ్యాంక్ వారు పెట్టారు. అది మునిగిపోతుందని తెలిసి, డిపాజిట్స్ వాపస్ తీసుకున్నారు. చార్మినార్ బ్యాంకులో మర్కెంటైల్ బ్యాంక్ వారు పెట్టారు. ఇది మునిగిపోతుందని తెలిసి వారు కూడా వాపస్ తీసుకున్నారు. ఆ రకంగా జరగకుండా చర్యలు తీసుకుంటారా? కృషి బ్యాంక్‌కు సంబంధించి ఆర్.సి.ఎస్ గారు అర్బన్ బ్యాంకులు, కోఆపరేటివ్ బ్యాంకుల నుంచి ఎన్.ఎ.సి.ఎస్ యాక్ట్‌కు మార్చ డానికి రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ ఒక మెమొరాండం ఇచ్చారు. చాలా మంది చెయ్యరాదని అభ్యంతరాలు చేశారు. మెమొరాండం నెం. 2210, తేదీ 3.7.01న ఇచ్చారు. దానిని చదివి

వినిపిస్తాను. It is represented to the Registrar of Co-operative Societies that the issue relating to the conversion of Krishi Co-operative Urban Bank under the MSCS Act, 1994 is pending since a long time on the pretext that the necessary inspection is to be carried out and that the statutory dues are to be paid. This is not correct. The bank is not seeking any conversion from one clause to another clause and that there is no question of raising unwarranted objections as per the whims and fancies of the individuals. వారే రికమెండ్ చేశారు శ్రీనివాసులు అనే వ్యక్తిని. అటువంటివి చేస్తే, వారి మీద ఏం చర్యలు తీసుకుంటారు? డెప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్, సిటీ సర్కిల్ దుబే అనే ఆయన లెటర్ వ్రాశారు. The Registrar of Co-operative Societies observed that there are other important items to be attended and that the Deputy Registrar is least interested in inspecting the bank and instructed to concentrate on other items of work. The Reserve Bank of India is conducting inspections in the Co-operative Banks as they are having better knowledge over the functioning of the banking sector. అని చెప్పి ఇన్స్‌పెక్ట్ చెయ్యకుండా అతనే ఉత్తరం వ్రాశారు. దానిని బట్టి తెలుస్తోంది, కృషి బ్యాంక్‌కు తప్పకుండా ఆర్.సి.ఎస్ సహాయం చేశారనేది తెలుస్తోంది. ఈ లెటర్‌ను ముఖ్యమంత్రిగారికి పంపుతాను. ఆర్.సి.ఎస్ మీద ఏం చర్యలు తీసుకుంటారు? ఇప్పుడు ఆయన పంచాయతీరాజ్ కమీషనరేట్‌లో డైరెక్టర్‌గా ఉన్నట్లున్నారు. అక్కడ తగాదా ఉందని దీనికి అడిషినల్ ఛార్జి ఇచ్చారు. ప్రమోషన్ ఇచ్చినట్లు కాదా?

(అంతరాయం)

ఎవరిని ఇచ్చారో? అర్బన్ బ్యాంకులలో ఇర్రెగ్యులారిటీస్‌కు అతనే కారణం. అతనికి అనేక సంబంధాలున్నాయి. ఆ విషయం ఈ లెటర్ ద్వారా తెలుస్తోంది. అతని మీద తప్పకుండా చర్యలు తీసుకోవాలి. దాని వల్ల మరొక అధికారి అటువంటివి ఎంకరేజ్ చెయ్యరు.అతని వల్లనే ఈ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్‌లు అవకతవకల పాలయినాయి. దీని వల్ల డిపాజిటర్స్ నష్టపోతున్నారు. ప్రజా ధనం దుర్వినియోగం అవుతోంది. ఆ లెటర్ వారికి పంపుతున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పారదర్శకత గురించి చెప్పారు. ఎవరి మీదనయినా చర్య తీసుకుంటామన్నారు. మంచిదే. కడప జిల్లా, చాపాడులో సహకార సొసైటీ ఛైర్మన్, పాలక పక్షం అంతా రైతులకు సంబంధించిన ఇన్‌స్యూరెన్స్ డబ్బు రు. 10 లక్షలను తినేశారు. దీని మీద ప్రభుత్వానికి రిపోర్ట్స్ వచ్చాయి. 51 ఎంక్వయిరీ వేశారు. ఎంక్వయిరీ జరిగింది. సొసైటీ సూపర్‌సీడ్ అయింది. రు. 10 లక్షల రికవరీకి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని చెప్పారు. దానికి అధ్యక్షులుగా ప్రొద్దుటూరు టి.డి.పి నాయకులు మైలాల లింగారెడ్డి. ప్రభుత్వం విచారణ చేసింది. క్రిమినల్ చర్యలు తీసుకోవాలంది. కానీ మళ్లీ ప్రభుత్వమే సూపర్‌సీడ్, క్రిమినల్ చర్యలను స్టే చేసింది.

మ.12.30

స్టే చేసి నిలబెట్టేశారు. ఇంతవరకు చర్య లేదు. మీ ప్రభుత్వం ఈ మాదిరిగా ఉంటే ఈ నాడు చిన్న చిన్న సొసైటీలను సపోర్టు చేస్తుంటే కృషి బ్యాంకును సపోర్టు చేయలేదంటే ప్రజలు నమ్ముతారా? ఇంత చిన్న విషయంలో ప్రభుత్వం సపోర్ట్ చేసింది. స్టే ఇచ్చి ఇన్‌ఛార్జి గా కంటిన్యూ చేస్తున్నారు. తెలుగు దేశం పార్టీ వారిని ఇన్‌ఛార్జ్‌లుగా పెట్టి దోచుకుంటున్నారు. అటువంటి వారిని పెట్టి సపోర్టు చేస్తుంటే కృషి బ్యాంక్ వారిని సపోర్టు చేయలేదంటే ఎట్లా? ఈ హౌస్‌లో అస్యూరెన్స్ ఇచ్చారు.

(అంతరాయం)

గతంలో కూడా హౌస్‌లో అస్యూరెన్స్ ఇచ్చారు. ఈ సొసైటీ మీద తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మేము ఇచ్చిన దాని మీద చర్యలు తీసుకుంటాము అన్నారు. పేపర్ల మీద చర్యలున్నాయి. ఆచరణలో చర్యలు లేవు. క్రిమినల్ కేస్ లేదు. సొసైటీ

సూపర్‌సీడ్ లేదు. ఈ రోజుకూ అతను సొసైటీ ప్రెసిడెంట్‌గా కంటిన్యూ అవుతున్నాడు. ఇటువంటిది ఎక్కడా లేదు. చాలా అన్యాయం చేస్తున్నారు. చిన్న విషయాలలోనే ఇలా ఉంటే పెద్ద విషయాలలో కోట్ల రూపాయలకు సంబంధించి ఎందుకు చేయరు? ప్రభుత్వం తప్పకుండా చేసింది. మీ భాగస్వామ్యం ఉంది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I seek two clarifications from the Hon'ble Chief Minister. One is with regard to 124 borrowers who constitute nearly 62.6% of total loans and advances. Nearly, Rs.150 crores is stuck up with 124 people. I would like to know as to whether the Hon'ble Chief Minister is going to order for confiscation or seizure of their passports. This is a very big preventive measure that should be taken.

Secondly, Madam Speaker, day to day briefing should be held by anyone from the Government Department because there are so many querries. People want to know the information as to what is really happening. Day to day briefing should be held and people should know at what stage the enquiry is and what is really happening in the investigation. Madam Speaker, through you, I request the Hon'ble Chief Minister to respond to the above two clarifications.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు మొత్తం మీద ముఖ్యమంత్రి గారు చెబుతూ ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పిస్తున్నాము అని చాలా గొప్ప సహాయం చేస్తున్నాము డిపాజిటర్స్‌కు అన్నారు. ఇన్సూరెన్సు డబ్బులు ఇప్పించడం మీరు చేసే సహాయం కాదు. వీరు చేసిన మోసాలకు ఇన్సూరెన్సు కంపెనీలనో, మరొకరినో బాధ్యులను చేయడం కాదు. ఆ డబ్బు కూడా ప్రజలదే అన్న మాట మర్చిపోవద్దు. కో ఆపరేటివ్ చట్టం మేరకు ఇటువంటి బ్యాంకులలో ఆఫీసర్స్‌ను బోర్డు డైరెక్టర్లలో వేయడానికి అవకాశం లేదని ముఖ్యమంత్రి గారు సెలవిచ్చారు. కనీసం అధికారం మీ చేతులలో ఉంది కదా ఇక్కడ కాని, అక్కడ కాని – ప్రతి కోఆపరేటివ్ బ్యాంకులో పారదర్శకత గల అధికారులను బోర్డు డైరెక్టర్లలో ఇన్‌క్లూడ్ చేసే దానికి ఎందుకు ఏర్పాటు చేయరు? అధ్యక్షా, ఇది ప్రభుత్వ అలసత్వం కాదా? ఇన్ని రకాలుగా, ఇన్ని సంవత్సరాలుగా ప్రతి నెలకు సగటున ఒక కో ఆపరేటివ్ బ్యాంక్ బోర్డు తిప్పేస్తున్నది. ఇటువంటి మీ అలసత్వం వల్ల ఇటువంటి విషయాలు జరిగాయి అన్న విషయం గమనించి కనీసం ఇప్పటికైనా ఆ కార్యక్రమం చేస్తారా? చట్టాలు ఉండడమే కాదు, ఆ చట్టాలను సక్రమంగా అమలు చేసే చిత్తశుద్ధి కూడా ఉండాలి. ఎవరు ఎటువంటి పెద్దవారైనా, వదిలి పెట్టే సమస్య లేదు, సమస్య లేదు అని గట్టిగా చెబితే ఇంకా మోసపోవడానికి కొంతమందికి వీలుంటుందేమో కాని అందరికీ కాదు. ప్రజా ధనం ఇన్ని వందల కోట్ల రూపాయలు అన్యాయం అయిపోతున్నది. 6 నెలలు, 8 నెలలు అయిపోయింది – వెంకటేశ్వర రావు కృషి బ్యాంక్ ఛైర్మన్ ఎక్కడున్నాడో అడ్రస్ లేదు. ఆ బ్యాంక్ డైరెక్టర్స్ బినామీలు. ఎందుకూ పనికి రాని వారిని అరెస్టు చేశారు. ప్రతి చోటా ఇలాగే జరుగుతోంది. ఇంతకు ముందు వరద రాజులు రెడ్డి గారు చెప్పారు. తెలుగు దేశం పార్టీ వారిని ఇన్‌ఛార్జిగా కంటిన్యూ చేస్తున్నారు. ఆయన మీద ప్రభుత్వం క్రిమినల్ చర్య తీసుకోలేదు. డబ్బు వసూలు చేయమని చెప్పినా మళ్లీ ఇదే ప్రభుత్వం వారు చెప్పిన ఆర్డర్ పైన స్టే ఇవ్వడం జరిగింది. మొన్న జరిగిన ఇన్సిడెంట్ తూర్పుగోదావరి జిల్లాలో వీరవాసరం గ్రామంలో సహకార సంఘాన్ని ఈ నెల 9 వతేదీన రద్దు చేసి నామినేటెడ్ పద్ధతిలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తను నియమించారు. జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేశారు. ఫిబ్రవరి 10 వ తేదీన వీరవాసరం గ్రామ సహకార పరపతి సంఘ అధ్యక్షులు తోట వెంకటాచలం ఆమరణదీక్షకు కూర్చున్నారు. 11 న సాయంత్రం స్వయంగా జాయింట్ కలక్టర్ కో ఆపరేటివ్ అధికారి వచ్చి తిరిగి పాత బాడీనే కొనసాగిస్తూ ఉత్తరువులు తెచ్చారు. తప్పుడు ఆర్డర్ ఇచ్చిన డిఆర్ఓను తక్షణమే సెలవు పెట్టించి దాని పైన చర్యలు తీసుకోమని రిజిస్ట్రార్‌కు రికమెండ్ చేశారు. కలక్టరు గారు ఉత్తరువు పంపించారు. అయినా రాజకీయ వత్తిడికి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన సొసైటీలను రద్దు చేసి నామినేటెడ్ పద్ధతిలో ఇలా ఎన్నో చోట్ల చేస్తున్నారు. ఇది న్యాయమా అని అడుగుతున్నాను.

మేడమ్ స్పీకర్:- రాజశేఖర రెడ్డి గారూ, మీరు డైవర్ట్ అవుతున్నారు. సబ్జెక్టుకు రండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- కో ఆపరేటివ్ చట్టాలను పూర్తిగా మీరు అన్యాయంగా వాడుతున్నారు. ఇది తప్పు అని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడం లేదు. ఈ ప్రభుత్వం కేవలం తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలా వ్యవహరిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలా వ్యవహరించడం లేదు. నా మనవి – ముఖ్యమంత్రి గారు, మంత్రులు పదవీ ప్రమాణ స్వీకారం చేసేప్పుడు రాగద్వేషాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా అని ప్రమాణం చేస్తారు. కానీ ఇక్కడ తెలుగు దేశం పార్టీకి సంబంధించిన వారికి ఒక చట్టం మిగిలిన వారికి మరో రకంగా చట్టం ఉంటుంది. చట్టాన్ని సక్రమంగా వ్యవహరించడం లేదు. చట్టం అమలు పరచడం మీ బాధ్యత. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. నేను మాట్లాడిన విషయాలకు జవాబు చెప్పాలంటే సభ్యత అడ్డు వస్తున్నది అన్నారు. అంత అసభ్యంగా మాట్లాడామా? నాకు అర్థం కావడం లేదు. నేను అంటున్నాను. కోలా కృష్ణమోహన్ మీ పార్టీకి రు.10 లక్షలు డొనేషన్ ఇచ్చిన మాట అవాస్తవమా? రామకృష్ణ గౌడ్ గారు మీ పార్టీలోయాక్టివ్ మెంబర్‌గా ఉండి, మీకు మంచి సన్నిహితంగా ఉండడం అవాస్తవమా? చెప్పండి. అలాగే శ్రావ్య కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డిపాజిటర్స్ లిమిటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వారి రిప్రజెంటేషన్‌లో వారే అన్నారు. నేను చెప్పడం కాదు. వారిచ్చిన రిప్రజెంటేషన్‌లోనే జ్ఞానయ్య, ఈ బ్యాంక్ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ ఎక్జిక్యూటివ్ మెంబర్‌గా ఉన్నారని అంటున్నారు. ఇన్ని విషయాలు జరిగిన తరువాత, రిజర్వ్ బ్యాంక్ చార్మినార్ కోఆపరేటివ్ చాలా రకాలైన అన్యాయాలు చేసింది అని చెప్పిన తరువాత రిపోర్టు ఇచ్చిన తరువాత కూడా ఆ బ్యాంక్ ఛైర్మన్ సయ్యద్ ఆగాను మళ్లీ వక్ఫ్ బోర్డు మెంబర్‌గా నియమించిన ఘనత మీది. అన్ని విషయాలలో పారదర్శకత వహిస్తే మళ్లీ మళ్లీ ఇటువంటి సమస్యలు రాకుండా ఉంటాయి. దయచేసి మీరు రాగద్వేషాలకు అతీతంగా న్యాయపరంగా మీరు చట్టాలను అమలు పరచండి. చట్టాలు లేని చోట చట్టాలు చేయడానికి వెనుకాడవద్దు అని సవినయంగా కోరుతున్నాను. నేను ఎక్కడైనా, ఎప్పుడైనా మాట్లాడినప్పుడు ఆ మాటలకు జవాబు ఇవ్వాలంటే సభ్యత అడ్డు వస్తున్నది అని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. నేను అంత అసభ్యంగా ఏమి మాట్లాడానో అవి కూడా చెప్పమని నేను సవినయంగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఇప్పుడు రెండు మూడు ఇష్యూస్ ఉన్నాయి. నిజామాబాద్ టౌన్ బ్యాంక్ పైన కంప్లయింట్స్ వచ్చిన దాని పైన బోర్డు సూపర్‌సీడ్ చేశారు. సస్పెండ్ చేశాము. అఫిషియల్ కమిటీ వేయడం జరిగింది. బ్యాంక్ ఎఫైర్స్ మేనేజ్ చేయడం కోసం ఆర్‌బిఐ కూడా ఇవన్నీ తీసుకున్న తరువాత బ్యాంక్ లైసెన్స్ క్యాన్సిల్ చేశారు. నిజామాబాద్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ హైకోర్టు స్టే చేశారు తప్ప గవర్నమెంట్ యాక్షన్స్ కూడా తీసుకున్నామని మీకు తెలియజేసుకుంటున్నా ను.

మ 12.40

ఈ రోజు ఇంకా మిగిలిన వాళ్లు, ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ మెంబర్స్ రిజిస్ట్రేషన్ కోసం వీళ్లు ఈ మాదిరి చేస్తున్నారన్నారు. అది కాదు. ఇది ఒక స్టేట్ కంటే ఎక్కువ స్టేట్స్ ఆపరేట్ చేయడం కోసం ఈ రోజు మెంబర్‌షిప్ అంతా వేరే స్టేట్‌లో చేస్తున్నారు. మినిమమ్ 50 మంది వేరే రాష్ట్రాలలో మెంబర్స్ వుంటే అది మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ యాక్ట్ క్రింద వస్తుంది. ఆ విధంగా మోర్ ద్యాన్ వన్ స్టేట్‌లో ఆపరే ట్ చేయడం కోసం వీళ్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఈ బ్యాంక్ కూడా ఆ విధంగానే రిజిస్ట్రేషన్ చేశారని తెలియజేకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- రిజిస్ట్రేషన్ రుసుం రూ. 10,000, రూ. 20,000 అని గాకుండా తక్కువ రేంజ్ ........

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అది కూడా నేను కనుక్కుని చర్య తీసుకుంటాము. కృషి బ్యాంక్ ఛైర్మన్ కె.వి. రావుపై నాన్ బెయిలబుల్ వారంటు తీసుకోవడం జరిగింది. ఇంటర్‌పోల్ వింగ్ ఆఫ్ సి.బి.ఐ.కి దీనిని రెఫర్ చేశాము. ఎక్కడ వున్నా అరెస్ట్ చేయమని రెడ్ కార్నర్ నోటీసుకూడా ఇవ్వడం జరిగింది. త్రూ ఇంటర్‌పోల్ ఈ కేసును సిబిఐ వారు డీల్ చేస్తున్నారు. వారంతా కూడా వీరెక్కడ వున్నారని విచారణ చేస్తున్నారు. వారి దగ్గర కూడా ఏమైనా సమాచారం వుంటే చెప్పమనండి. మేము సి.బి.ఐ.కి చెప్పాము. ఇంటర్‌పోల్‌కు చెప్పాము. రాజశేఖరరెడ్డిగారి దగ్గర ఇంకా ఏమైనా రిలయబుల్ సమాచారం వుంటే ఆ సమాచారం కూడా చెబితే దానిపైన కూడా యాక్షన్ తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. ఇది గాకుండా ఈ రోజు ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ దావూద్ అనీ ఇదనీ ఏదో ఒక అలిగేషన్ చెబుతున్నారు తప్ప దానిలో ఇంకా విచారణ చేస్తే తప్ప మనకు ఆ సమాచారం రాదు. అదే మాదిరిగా ఓవైసీగారు మాట్లాడుతూ అండర్ వరల్డ్ గురించి ఏదో చెప్పారు. నేను దానిగురించి కన్‌ఫర్మ్ చేసుకో కుండా ఏమీ చెప్పలేను, విచారణ జరుగుతూ వున్నది. విచారణలో అలాంటి విషయాలు వుంటే బయటకు వస్తాయని తెలియజేసుకుంటున్నాను. నిన్న జరిగింది సూసైడా, మర్డరా అని అడుగుతున్నారు. నాకు వచ్చిన సమాచారం ప్రకారం చాలా స్పష్టంగా అక్కడ ఎవ్వరు లేరు. అతనే కాల్చుకోవడం జరిగిందని చాలా స్పష్టంగా చెప్పారు. దానిలో లేనిపోని అనుమానాలు రెయిజ్ చేయడం కరెక్ట్ కాదని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా బాంబే బ్రాంచి విషయం మైసూరారెడ్డిగారు చెప్పారు. బాంబేలో బ్రాంచి ఓపన్ చేస్తామని జనరల్ బాడీలో పెట్టుకున్నారు తప్ప ఇంతవరకు బాంబేలో బ్రాంచి ఓపన్ చేయలేదు. అపరేషన్ లేదని వారి దృష్టికి తెస్తున్నాను. ఇంటర్ స్టేట్‌లో ఓపన్ చేయడానికి బ్రాంచీలు పెట్టారు కానీ ఇంకా ఆపరేషన్‌లో లేవు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను చదివి వినిపిస్తాను. The area of operation of the Bank extends to the limits of the twin cities of Hyderabad and Secunderabad, Nizamabad and Mahaboobnagar Districts of Andhra Pradesh and Municipal limits of Mumbai in Maharashtra State. Thus the administration and statutory control of the bank vests in Central Registrar of Cooperative Societies, Government of India, Ministry of Agriculture and Cooperation.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నో, ఏరియా ఆఫ్ ఆపరేషన్‌కు మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ యాక్ట్ క్రింద పర్మిషన్ తీసుకున్నారు. ఇంకా బ్రాంచ్ విషయంలో ఆర్.బి.ఐ.కి కూడా వ్రాశారు. ఇంకా బ్రాంచ్ ఓపన్ చేయలేదు. నేను ఇప్పుడే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వస్తే అడిగాను. బాంబేలో మాత్రం వాళ్లు ఇంకా పర్మిషన్ ఇవ్వలేదు. అపరేషన్ స్టార్ట్ కాలేదు. ఇప్పుడే కన్ఫర్మ్ చేసుకున్నాను. ఆయన వచ్చి మాట్లాడిన తరువాతనే వారికి సమాచారం ఇస్తున్నాను. వారు అన్నట్లుగానే కృషి బ్యాంక్‌లో చార్మినార్ బ్యాంక్ వాళ్లు డిపాజిట్స్ పెట్టారు. కృషి బ్యాంక్ కొలాప్స్ అవుతుందని తెలిసి చార్మినార్ బ్యాంక్‌వాళ్లు తమ డిపాజిట్స్ అన్నీ కూడా విత్‌డ్రా చేయడం , వీరి బ్యాంకులో మర్కంటైల్ బ్యాంకు వాళ్లు పెట్టడం ఈ విధంగా కొన్ని బ్యాంకులలో కూడా వున్నాయి. ఆ విధంగా కో అపరేటివ్ బ్యాంకులు ఇంకో కో అపరేటివ్ బ్యాంకులో పెట్టకుండా నిర్ణయం తీసుకోగలిగితే అర్బన్ బాడీస్ అన్నీ కొంతవరకు బాగుపడతాయి. షెడ్యూల్ బ్యాంకులలో కానీ, నేషనలైజ్డ్ బ్యాంకులలో కానీ పెడితే బాగుంటుంది. అది కూడా ఎగ్జామిన్ చేస్తాం . అదే మాదిరిగా ఆర్.సి.ఎస్.గారు కృషి బ్యాంక్ విషయంలో కొంత సమాచారం పంపించారు. అది కూడా ఎగ్జామిన్ చేయిస్తాను. ఇన్వాల్వ్‌మెంట్ వుంటే తప్పకుండా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. పాస్ పోర్ట్స్ అన్నీ సీజ్ చేయమని ఓవైసీగారు చెప్పారు. ఇక్కడ సి.బి.సి.ఐ.డి., ఐ.జి.గారు వున్నారు. నేను ఇప్పుడే డైరెక్షన్స్ ఇస్తున్నాను. 124 మంది పాస్‌పోర్టులు సీజ్ చేయమని పాస్‌పోర్టు ఆఫీసులకు తెలియజేశాం . అవి మొత్తం వెరిఫికేషన్ అయిన తర్వాత వారు పెడ తారు. వెరిఫికేషన్‌లో కూడా కంపల్సరీగా రీపే చేయగలిగితే చేయవచ్చు, చేయకపోతే వాళ్ల ఆస్తులను ఎటాచ్ చేస్తామని తెలియజేసుకుంటున్నాను. నేను ఇంతకు ముందే చెప్పాను. 54 మందికి గాను 37 మంది ట్రేస్ అయ్యారు. ఇంకా మిగిలినవి వెరిఫై చేస్తున్నాం, అవి ఒకటి రెండు రోజుల్లో పూర్తి అవుతాయి. ప్రతిరోజు దీని మీద బ్రీఫింగ్ కూడా ఇవ్వబోతున్నాం . టైమ్ టు టైమ్ రెగ్యులర్ ప్రెస్ బ్రీఫింగ్ పెట్టి సమాచారమంతా ప్రజలకు చెబుతామని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల్లో ఇంతవరకు ప్రొఫెషనల్స్ గాని, బయటి వాళ్లు గాని లేరు. నేను ఉదయం ఆర్‌బిఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో మాట్లాడాను. రాబోయే రోజుల్లో అన్ని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల్లో అవసరమైతే కొంత మంది ప్రొఫెషనల్స్‌ను

నామినీలుగా ఒకరిద్దరిని పెట్టేందుకు అవకాశం వుంది. దాన్ని కూడా ఎగ్జామిన్ చేస్తాం . దానికి సంబంధించి డెసిషన్ తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను.

చార్మినార్ బ్యాంకు సంఘటన నిన్న హైదరాబాదులో జరిగింది. ఇంతకు ముందే లిస్ట్ కూడా ఇచ్చాను. ఎంతమంది దీనిలో మెంబర్స్ వున్నారో చెప్పాను. 1,38,327 మంది ఇందులో మెంబర్లుగా వున్నారు. అందులో 1, 34, 842 మంది ఒక లక్ష రూపాయల వరకు డిపాజిట్లు చేసుకున్న వారున్నారు. వారికి ఇన్సూరెన్స్ ఇవ్వవలసిందని అంటే దాన్ని కూడా మీరు వక్రీకరించి మాట్లాడుతున్నారు. డిపాజిటర్స్‌కు నమ్మకం రావలసిన అవసరం వున్నది. వాళ్లంతా కూడా డెస్పరేట్ మూడ్‌లో వున్నారు. ఇన్సూరెన్స్ ఇస్తామని డిపాజిటర్స్‌కు చెబుతుంటే, మీరు ఇచ్చేదేమున్నది, మీరు ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నారని అంటున్నారు. ఇన్సూరెన్స్ ఇచ్చే విషయం కూడా నష్టం అనే విధంగా మాట్లాడుతున్నారు. ఈవిషయంపై ఇంద్రసేనారెడ్డిగారు, ఓవైసీగారు, నరసింహయ్యగారు ఇంకా చాలా మంది మాట్లాడారు. రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ సబ్జెక్ట్‌ను టోటల్‌గా డీవియేట్ చేస్తున్నారు. 1.38లక్షల మంది టి.వి. లు చూస్తున్నారు, మనం ఏమి చేస్తున్నాం, న్యాయం చేస్తామా అని డిపాజిటర్స్ ఆలోచన చేస్తుంటారు. అలాంటి సందర్భంలో ప్రొద్దుటూరులోనూ, వీరవాసరం లోను ఎక్కడెక్కడో జరిగినవి అన్నీ తీసుకొచ్చి అడ్డం పెట్టే పరిస్థితి వుంది. దొంగల రాజ్యం, దోపిడీ దొంగలన్నారు. వారిష్ట ప్రకారం వారు మాట్లాడితే ఎవ్వరూ వినరు. రాజశేఖర్ రెడ్డిగారూ, మీరే తెలివైన వారు, మిగతా వాళ్లు తెలివి తక్కువ వాళ్లు అనుకోవడం మంచిది కాదు. బాధలలో ప్రజలున్నారు, అందరూ సమైక్యంగా ఆలోచన చేయాలి. ఈ సమస్యను ఏవిధంగా పరిష్కారం చేయాలనేది ఆలోచించి వారి సూచనలను నాకు ఇస్తారని ఆశించాను. నిన్న మధ్యాహ్నం నుంచి నేను ఈ పని మీదే వున్నాను. ఈరోజు తెల్లవారి 7.00 గంటల నుంచి ఈ పని మీదే వున్నాను . మళ్లీ ఆర్‌బిఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్లతో మేము సమావేశం అవుతున్నాం . కాంగ్రెస్ వాళ్లు ఇచ్చే సూచనలు మాకు ఏమైనా ఉపయోగపడతాయేమో అనుకుంటే రాజకీయమే వారికి కావలిసినట్లుంది. బురద జల్లే కార్యక్రమం వారికి కావాలి తప్ప ఇంకొకటి వారిలో కనబడడం లేదు. నేను మిగిలిన వారి విషయం ఏమీ మాట్లాడలేదు. వాళ్లు నిజంగానే కొన్ని సజెషన్స్ ఇచ్చారు. ఓవైసీగారు చెప్పిన దాంతో నేను ఏకీభవిస్తున్నాను. ముస్లింలు కుటుంబ సభ్యులకు దూరంగా వుండి, గల్ఫ్ కంట్రీస్‌లో కూలీ పని చేసుకుని ఈరోజు యాభై వేలు, లక్ష రూపాయలు సంపాదించుకుని ఆ బ్యాంకుల్లో పెడితే ఆ డబ్బులు కూడా పోయాయి. దానికి నేను బాధ పడుతున్నాను. ఆవిధంగా ఎవరైనా సరే ఈరోజు వీళ్లకు ఏవిధంగా డబ్బులు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలో మీరే చెప్పండి. అందరమూ ఆలోచిద్దాం, న్యాయం చేద్దాం, రేపు రాబోయే రోజుల్లో ఎకనామిక్ అఫెండర్స్ ఎవరైతే వున్నారో, ఎవరైతే లాలూచీ పడుతున్నారో వాళ్ల ఆస్తులను సీజ్ చేస్తున్నాం . అవసరమైతే క్రిమినల్ యాక్ట్‌ను ఉపయోగించి, ఇంకా ఫర్మ్‌గా ఒకరిద్దరిని ఉరి తీసినా నష్టం లేదని తెలియజేసుకుంటున్నాను. చట్టంలో అలాంటి మార్పులు తెస్తే తప్ప ఇలాంటి వ్యక్తులు మారరని తెలియజేసుకుంటూ, ఆ మేరకు సూచనలు ఇవ్వండి. దీనికి సంబంధించి అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేద్దాం, బిల్లును తీసుకొద్దాం, గట్టిగా ఫైట్ చేద్దాం . అనవసరంగా బురద జల్లే కార్యక్రమం చేసి రాజకీయంగా లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తే, అది రాదని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. సీతారామ్ః అధ్యక్షా, ఇది చాలా సీరియస్ ఇష్యూ. అందరూ మాట్లాడారు. దాన్ని ఏవిధంగా పరిష్కారం చేస్తారనే విషయాన్ని ప్రజలు ఎక్స్‌పెక్ట్ చేసున్నారు. ఇప్పుడు సమస్య వచ్చింది, దాన్ని సైడ్ ట్రాక్ చేసి ఎవరో కోలా కృష్ణమోహన్‌తో ఫోటో దిగారని అంటే దానికి సభా నాయకులు వివరణ ఇచ్చారు. మేము అతన్ని పార్టీ నుంచి కూడా తీసివేశాము. ఫోటోలన్నది చాలా మందితో దిగుతుంటారు. హర్షద్ మెహతా పి.వి. నరసింహారావు గారితో ఫోటో దిగారు. ఆరోజుల్లో పత్రికలలో పతాక శీర్షికన ఈ విషయం వచ్చింది. అంతలోనే పి. వి. నరసింహారావు గారికి సంబంధం వుందని మనం అనుకొంటామా? ఈరోజు ఐపిసి 420 క్రింద కేసు పెట్టారు. అలాగే చాలా మంది మాజీ ప్రధాన మంత్రులతో మాఫియా డాన్స్ ఫోటోలు కూడా వున్నాయి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః సీతారామ్‌గారు మీరు ఉండండి. ఈరోజు మనం లైవ్ టెలికాస్ట్ పెట్టాం, ప్రజలంతా వాచ్ చేస్తున్నారు. ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకోవడం, బురద జల్లుకునే కార్యక్రమాలు వద్దు . దయచేసి ఈ విషయానికి సంబంధించి వాళ్లు ఏవైనా సూచనలు ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకొంటాం . ఆరోపణలు, ప్రత్యారోపణలు చేయడం మంచిది కాదు. దయచేసి అందరూ దీనికే కన్‌ఫైన్ కావాలని కోరుతున్నాను.

మ.12.50

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారికి ఒక సూచన చేయదలచుకున్నాను. ఒక అధికారిని ప్రతి అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్‌లో అతనికి స్టాట్యుటరీ పవర్స్ వుండే విధంగా డైరెక్టర్‌గా నియామకం చేస్తే బాగుంటుంది. If this is done, the bank is answerable to them. Even the officers also should be answerable to the Government. వీరు ఉత్సవ విగ్రహాలుగా కాకుండా , ఏ డెసిషన్ తీసుకున్నా , ఏ సమస్య వచ్చినా, వీరు ప్రభుత్వానికి జవాబుదారీగా వుండాలి. ఇటువంటివి కాకుండా వుండడానికి చర్యలు తీసుకుంటారా? నిజమాబాదులో వున్న బ్యాంక్‌కు సంబంధించి కేసులు బుక్ చేసినట్లుగా చెప్పారు. అక్కడ నాలుగు సంవత్సరాల క్రితం జరిగింది. ప్రభుత్వ రంగ డిపాజిట్స్ యిచ్చిన ఆఫీసర్స్ పైన ఏమి చర్యలు తీసుకుంటారు? పేద ప్రజానీకం కూడా ఈ బ్యాంక్‌లో డిపాజిట్ చేశారు. ఆ డబ్బు ఏమేరకు రికవర్ చేశారు? డిపాజిటర్స్‌కు ఎప్పుడు పే చేస్తారు? నిజామాబాదులో చాలామంది డిపాజిటర్స్ వున్నారు. హైదరాబాదుకు 140 కిలోమీటర్ల దూరంలో నిజమాబాదు వుంది. హైదరాబాదులోని డిపాజిటర్స్ పట్ల చూపించే సిన్సియారిటీ, పట్టుదల వారి మీద కూడా చూపించండి. దూరం అని ఎవాయిడ్ చేయవద్దు. డిపాజిట్‌దార్లకు డిపాజిట్స్ వచ్చేలాగా చూడండి. టౌన్ బ్యాంక్ యిస్యూలో చర్యలు తీసుకోకపోతే , భవిష్యత్తులో అటువంటి వేరే బ్యాంక్స్‌లో డిపాజిట్స్ పెట్టే అవకాశం వుంది. అటువంటి అధికారులపైన, పరిపాలనలో వున్న వారిపైన ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కృషి బ్యాంక్ దివాలా తీసిన తరువాత, దాన్ని ఎత్తివేసిన తరువాత కూడా, రిజిస్ట్రేషన్ సమయంలోనే చాలా బ్యాంక్స్ తప్పిదాలకు పాల్పడడం జరుగుతోంది. రిజిస్ట్రేషన్ చేసే అధికారులు తగు విధంగా వ్యవహరిస్తే ఇది జరిగేది కాదు. ఆ రకంగా జరగకుండా వుండే విషయంలో ముఖ్యమంత్రిగారు తగు విధంగా ఆలోచించాలి. గవర్నమెంట్‌కు సంబంధించిన డబ్బు ఈ విధంగా గ్యారంటీ లేని బ్యాంక్స్‌లో పెట్టడం వల్ల నష్టం జరుగుతోంది. ఆరకంగా డబ్బు డిపాజిట్ చేయకుండా వుండడం కోసం క్లియర్‌గా డైరెక్షన్స్ యివ్వడానికి సిద్ధంగా వున్నారా? మరొక విషయం అధ్యక్షా. ఇప్పటివరకు ఈయొక్క కృషి బ్యాంక్‌కు సంబంధించి, ఎకనమిక్ అఫెండర్స్‌కు సంబంధించి చాలావరకు మెటీరియల్ ఎలిగేషన్స్‌తో, ఫ్యాక్ట్స్‌తో కంప్లయింట్స్ చేయడం జరిగింది. హోంమంత్రిగారికి, పోలీస్ వారికి, ఎకనమిక్ అఫెండర్స్‌కు వ్యతిరేకంగా కంప్లయింట్స్ యివ్వడం జరిగింది. ఇప్పటివరకు ఏమి చర్యలు తీసుకున్నదీ ఒక్కటి కూడా తెలియజేయలేదు. నేను ఎంతో బాధతో చెబుతున్నాను. స్మార్ట్ గవర్నమెంట్ అంటున్నారు. ఛీటింగ్ జరుగుతోంది, పరిశీలించండి అని అంటున్నాము. పరిశీలించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, గవర్నమెంట్ యొక్క ఫెయిల్యూర్స్‌ను ఏదో ఒక విధంగా కప్పిపుచ్చడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ముఖ్యమంత్రిగారు ఎంతో ఆవేశపూరితంగా చర్చించారు. ఈ ప్రభుత్వానికి ఎంత అలసత్వం అంటే " రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసింది కదా. అదేవిధంగా బ్యాంకులు కూడా దివాలా తీస్తున్నాయి. ఇది కొత్త విషయం ఏమీ కాదు " అనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. ఇది పద్ధతి కాదు. రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసినా, ఈ రాష్ట్రానికి సంబంధించిన 8 కోట్ల మంది మనుషులు తలా రు. 5000, రు. 6000 వంతున తమ భారం తీర్చుకుంటారు. ఇది అలా కాదు అధ్యక్షా. ముఖ్యమంత్రి అంటారు లక్షమంది డిపాజిటర్స్ వున్నారు అని. లక్షలమంది మనలను వాచ్‌చేస్తున్నట్లు చెబుతూ వుంటారు. కానీ కొన్ని కోట్ల మంది చూస్తున్నారు. ఈ రాష్ట్రానికి చెందిన సహకార బ్యాంకులు చాలా వున్నాయి. పందల కొలది సహకార బ్యాంకులు వున్నాయి.

మనం చేయవలసిందల్లా ప్రాపర్ సిగ్నల్ పంపించాలి. ఒక చోట ఒక తప్పు జరిపితే ఆతప్పుకు సంబంధించి సరియగు చర్య ప్రభుత్వం తీసుకుంటుంది. దోషులైన వారిని సక్రమంగా శిక్షిస్తుంది. ఎట్టి పరిస్థితులలోను స్పేర్ చేయదు అనే సిగ్నల్ పంపాలని రాష్ట్ర ప్రజలందరూ ఆశగా ఎదురు చూస్తున్నారు. ఆ రకంగా జరగడం లేదనేది మా బాధ . అందుకే వీరవాసరం గురించి చెప్పవలసి వచ్చింది. అక్కడ బ్యాంకులో యాంటీ సోషల్ వ్యక్తులను నామినేటెడ్ సభ్యులుగా చేశారు. ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన, ఆ కాన్స్టిట్యుయెన్సీకి యిన్‌ఛార్జ్‌గా వున్న వ్యక్తిమీద క్రిమినల్ చర్యలు తీసుకోకుండా ఈ ప్రభుత్వం స్టే యిచ్చింది. ఇది తప్పు కాదా ? మనం నిష్పక్షపాతంగా వ్యవహరించవలసిన అవసరం వుంది. కానీ ఆ రకంగా వ్యవహరించడం లేదు. మేము కోరేదల్లా ఒకటే. అవసరమైన మేరకు చట్టాలు తీసుకొని రండి. క్రొత్త చట్టాలు తెచ్చే ముందు ఇప్పుడున్న చట్టాలను సక్రమంగా వినియోగించుకోండి. ఒక్క బ్యాంకు కాదు కదా. One after the other the co-operate banks are becomming bankrupt. ఈ రకంగా జరుగుతున్నప్పుడు మీరు ఏరకమైన సిగ్నల్స్ పంపుతున్నారు? సిగ్నల్స్‌ను ప్రాపర్‌గా పంపించండి. మిమ్మల్ని కావాలని విమర్శించాలనేది మా అభిమతం కాదు. మీ చర్యల వల్ల మరలా, మరలా యిలాంటివి పునరావృతం కాకుండా , మరి కొన్ని లక్షల మంది డిపాజిటర్స్‌కు అన్యాయం జరగకుండా ప్రభుత్వం కన్‌స్ట్రక్టివ్‌గా చర్యలు తీసుకోవాలి. అవసరమైతే మమ్మల్ని కూడా యిన్‌వాల్వ్ చేయండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను యింతకుమునుపే చెప్పాను. ఇప్పుడే ఫైల్ వచ్చింది. ఇది మల్టీ స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్ క్రింద వచ్చినప్పుడు, ఆర్‌సియస్ దీన్ని అపోజ్ చేశారు. "My assessment is that the functioning of the bank is yet to be stablised and the systems are yet to be standardised. The bank requires to be watched at least for the next three years. Therefore, the proposal of the bank seeking conversion under multi state co-operate act, 1984 is pre-mature and does not deserve meritorious consideration at this juncture." అని చాలా స్పష్టంగా యిక్కడి నుండి మనం పంపించాము. దీన్ని వోవర్‌రూల్ చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మల్టీ స్టేట్ కోఆపరేటివ్ యాక్ట్ క్రింద యాడ్ చేశారు. ఆ విధంగా జరిగింది. There is a Central Registrar. ఆయన దీన్ని మానిటర్ చేయాలి. బ్యాంకుల రిజిస్ట్రేషన్, రెగ్యులరైజేషన్ చేయాలి. ఈ రెండు విషయాలు వున్నప్పటికీ , నిన్న మధ్యాహ్నం నుండి అందరికీ లెటర్స్ వ్రాయడం, , నేను వ్యక్తిగతంగా మాట్లాడడం, పది గంటల ప్రాంతంలో నాకు సమాచారం వస్తే పదిన్నర గంటలకు సియస్ గారికి ఫోన్ చేసి అందరినీ కోఆర్డినేట్ చేసి చేయమని చెప్పాను. ఆ విధంగా నేను యాక్ట్ చేశాను. శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక మాట అన్నారు. గవర్నమెంట్ డిపాజిట్స్ గురించి వారు మాట్లాడారు. మేము తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. గవర్నమెంట్ నామినీ విషయం యింతకుమునుపే చెప్పాను. ఆర్‌సియస్ గారితో మాట్లాడాను. ఆల్ అర్బన్ కోఆపరేటివ్ బాడీస్‌లో గవర్నమెంట్ నామినీని గానీ, కొంతమంది ప్రొఫెషనల్స్‌ను కానీ పెట్టి రెగ్యులేట్ చేసే విషయం ఆలోచిస్తున్నాను. ఈ విషయం డిస్కస్ చేస్తామని తెలియజేస్తున్నాను. స్మాల్ యిన్వెస్టర్స్ విషయం కూడా మాట్లాడదాము. నర్సింహయ్యగారు ప్రస్తావించిన అంశానికి సంబంధించి చాలాసార్లు స్పష్టంగా చెప్పాను. గవర్నమెంట్ మనీ యిలాంటి బ్యాంక్స్‌లో పెట్టడానికి వీలులేదు. అలాంటి వ్యక్తులపైన యాక్షన్ తీసుకుంటాము. మీ దగ్గర సమాచారం వుంటే యివ్వండి, తప్పకుండా చర్యలు తీసుకుంటాము. నాలుగైదు సార్లు సర్క్యులర్స్ పంపించిన విషయం తెలియజేసుకుంటున్నాను. ప్రజలు అందరినీ వాచ్ చేస్తున్నారు. రాజశేఖరరెడ్డిగారూ, మేము సిన్సియర్‌గా చేస్తున్నాము కాబట్టే ప్రజలు మమ్మల్ని యిక్కడ కూర్చోబెట్టారు. మీరు తప్పు చేశారు కాబట్టే అక్కడ కూర్చోబెట్టారు. మొన్న జరిగిన ఎలక్షన్స్‌లో కూడా తీర్పు చెప్పారు. తెలుకగుదేశం ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోను రాజీపడే పరిస్థితి లేదు. ఈ యిస్యూలో అందరం కలిసి పని చేద్దాము. సజెషన్స్ యిస్తామన్నందుకు చాలా సంతోషం . తరువాత ఆల్ పార్టీ మీటింగ్ పిలుస్తాము. మీరు సజెషన్స్ యివ్వండి. మీ సజెషన్స్‌ను ఉపయోగించుకొని అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్స్ పర్‌ఫెక్ట్‌గా వర్క్ చేసే విధంగా చేద్దాము. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటామని, పూర్తిగా సహకరించండని మరొకసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇంత వివరంగా చర్చించినా ప్రభుత్వం అలసత్వం వహిస్తోంది. ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించింది. ఒక కొఆపరేటివ్ బ్యాంక్ తరువాత మరొక కోఆపరేటివ్ బ్యాంక్ ఈ రకంగా దివాలా తీయడానికి కారణం ప్రభుత్వం తాను తీసుకోవలసిన చర్యలను తీసుకోకపోవడమే. ఇటువంటి ప్రభుత్వం యొక్క వ్యవహార సరళికి నిరసనగా కాంగ్రెస్ శాసనసభా పక్షం తరఫున వాకౌట్ చేస్తున్నాము.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ సభ నుండి వాకౌట్ చేశారు. )

మ.1.00

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, సూచనలు, సలహాలు ఇవ్వమని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. వాటిని మేము ఇచ్చినప్పటికి, వాటిని సక్రమమైన పద్దతుల్లో ఆచరించకపోవడం వల్లే ఇటువంటివి జరుగుతున్నాయి. అయినాసరే, ఇటువంటి బ్యాంక్ అవకతవకల్ని ఎంతమేరకు కంట్రోలు చేయాలో అంత మేరకు కంట్రోల్ చేయక ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నది. కాబట్టి ప్రభుత్వం యొక్క వైఖరికి నిరస నగా సి.పి.ఐ .(ఎం) పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాం .

(శ్రీ నోముల నర్సింహయ్య మరియు శ్రీ సున్నం రాజయ్యలు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, దీనిని బట్టే అర్థమవుతున్నది. కాంగ్రెస్ పార్టీ, సి.పి.ఐ. ఎం పార్టీలు ఎంత సిన్సియార్టీగా ఉన్నాయో. ఆర్.బి.ఐ. ఎగ్జామిన్ చేసిన తరువాతనే మల్టీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్‌గా వాళ్లు చేసుకున్నారు. దానికి సంబంధించి సెంట్రల్ రిజిస్ట్రార్ కంట్రోల్ చేయవలసి ఉంటుందని అన్ని విషయాలు చెప్పాక కూడ ఆ పార్టీల పరిస్థితి చూస్తూ ఉంటే, ఎంతసేపూ బురద చల్లే కార్యక్రమం తప్ప, కాంగ్రెస్ పార్టీకి సమస్య పరిష్కారం పట్ల ఏ మాత్రం గౌరవం లేదని తెలియచేసుకుంటున్నాను......

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు'' షేమ్ షేమ్'' అనసాగారు)

ఆ పార్టీ వైఖరి పట్ల మేము కూడ గవర్నమెంట్ తరఫున నేను నిరసన తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: All the notices under Rules 74 and 304 are postponed. Now, General Discussion on Budget. K. Hari Babu.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇందాక నేను బాధలో ఒక మాట అన్నాను. నిరస న తెలియచేస్తున్నానని. దానిని నేను కరెక్టు చేసుకుంటున్నాను. వారు చేసిన పని చూసి బాధ కలిగి బాధలో ఎమోషనల్‌గా నిరసన అనే పదం వాడాను. నిరశన అనేది మంచిది కాదు. కాబట్టి నా విచారం తెలియచేసుకొంటున్నాని కరెక్టు చేసుకొంటున్నాను.

శ్రీ కె. హరిబాబు :- అధ్యక్షా, 2002-03 సంవత్సరపు బడ్జెట్‌ను ఆర్థికశాఖ మంత్రిగారు శాసనసభలో ప్రవేశపెట్టారు. దాదాపుగా ......

(ఇంతలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి సభలో ప్రవేశించారు)

## స్పెషల్ మెన్షన్

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా , నేను సభ దృష్టికి ఒక విషయం తీసుకొని వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాను. గడిచిన రెండు, మూడు రోజులుగా శ్రీకాళహస్తి మున్సిపల్ ఛైర్మన్ చేస్తున్న అన్యాయాల గురించి శాసనసభ్యురాలు గల్లా అరుణకుమారిగారు ఈ సభ దృష్టికి జీరో అవర్‌లో తీసుకొని రావడం జరిగింది.....

MADAM SPEAKER: Is it a special mention?

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- అవును అధ్యక్షా. ఈవేళ హౌజ్‌లో జరిగిన విషయం చెపుతున్నాను. ఈవేళ మళ్లీ శ్రీకాళహస్తి మున్సిపల్ కౌన్సిల్‌కు సంబంధించి 18 మంది కౌన్సిలర్లు , ఒక మాజీ శాసనసభ్యులు అందరూ ఇక్కడకు వచ్చి అక్కడ జరిగిన అన్యాయాల గురించి మంత్రి దృష్టికి తీసుకొని వచ్చే ప్రయత్నం చేస్తే, మంత్రిగారు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే, ముఖ్యమంత్రిగారు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే, వాళ్లు ఒక చిన్న ప్రదర్శన చేశారు. అయితే వారందరినీ అన్యాయంగా పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి, అరెస్టు చేశారు. పోలీసులు కౌన్సిలర్ల మీద చాల అన్యాయంగా వ్యవహరించారు. ఇది చాల తప్పు అధ్యక్షా. నేను మనవి చేసేదల్లా ఒకటే, ఇంత అన్యాయం జరిగినపుడు, జీరో అవర్‌లో మెన్షన్ చేసినప్పటికీ ఏదైన తత్సంబంధిత మంత్రులు వెంటనే చర్యలు తీసుకోకపోవడం వల్ల , ఇటువంటి పరిస్థితులు మళ్లీ మళ్లీ రాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మీ దృ ష్టికి తీసుకొని వస్తున్నాను. దానిని మంత్రిగారు గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్ :- అధ్యక్షా, గల్లా అరుణకుమారిగారు జీరో అవర్‌లో మెన్షన్ చేసినపుడు నేను లేను. నేను రీజనల్ డైరక్టర్‌ను కనుకొన్నాను. వారి నుండి రిపోర్టు కూడ తెప్పించుకోవడం జరిగింది. నిన్న నేను మాజీ ఎం .ఎల్.ఏ . చెంచురెడ్డి అనుకొంటా, వారితోనూ, కౌన్సిలర్స్‌తోనూ మాట్లాడటం జరిగింది. అదే విధంగా గోపాలకృష్ణారెడ్డిగారితో కూడ మాట్లాడాను. వారు కూడ యాక్షన్ తీసుకోమని చెప్పడం జరిగింది. అయితే నేను కౌన్సిలర్స్‌తో మాట్లాడలేదు అని చెప్పారు. అది అవాస్తవం .

డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అరెస్టు గురించి చెప్పండి.

( గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

## 2002-2003వ సంవత్సరపు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్ )పై సాధారణ చర్చ (రెండవరోజు)

డా. కె. హరిబాబు :- అధ్యక్షా, 2002-03 సంవత్సరపు బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ, సుమారు 40 వేల కోట్ల రూ.లను వివిధ శాఖలకు ఖర్చు పెట్టడానికి ఉద్దేశించినటువంటి ప్రతిపాదనను గౌరవ ఆర్థిక మంత్రిగారు ఈ సభ ముందు ఉంచారు.

అధ్యక్షా, ఇందులో కొంత లోటును చూపించారు. కొంత అప్పును కూడ మనం తీసుకోవలసిన అవసరం ఉందని వారు సూచించారు.

అధ్యక్షా, ఈ రోజున అంకెలను పరిశీలిస్తే, బడ్జెట్‌లో ఉన్నటువంటి వివిధ విషయాలను పరిశీలన చేస్తే, ఎక్కువుగా లోతుగా వెళ్లకుండా మీరు ప్రతిపాదించిన కొన్ని ప్రతిపాదనలను గురించే ప్రస్తావిస్తాను. ఈవేళ రాష్ట్రంలో వివిధ పత్రికల్లో వస్తున్నటువంటి భయాందోళనలను, బడ్జెట్ మీద వెలిబుచ్చిన వివిధ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత, కొన్ని విషయాలను సభ ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నాను.

అధ్యక్షా, బడ్జెట్ అనేది చాల క్లిష్టమైన ప్రక్రియ . దీనిని అర్థం చేసుకోవాలన్నా, జాగ్రత్తగా అవగాహన చేసుకోవాలన్నా, చాల సమయం పడుతుంది. శాసనసభ్యులుగా వచ్చిన వాళ్లందరికి ఈ బడ్జెట్‌లో వాడే వివిధ పదాల యొక్క అర్థాలు మొలాంటి వారికి పూర్తిగా అవగాహనకు రావు. అందుకే రెండు సంవత్సరాల క్రితం మేము శాసనసభ్యులుగా ఎన్నికై ఇక్కడకు వచ్చిన వెంటనే నేను ఒక సూచన చేశాను. బడ్జెట్ తయారీ ప్రక్రియలో ఏ ఏ శాసనసభ్యులకు అయితే ఆసక్తి ఉంటుందో, వారందరికి ఈ బడ్దెట్‌లో ఉపయోగించేటటువంటి వివిధ పదాలకు అవగాహన కలగాలంటే ఒక శిక్షణ ఇస్తే బాగుంటుందని సూచించడం జరిగింది. అయితే ఇంతవరకు అటువంటి శిక్షణా తరగతులు నిర్వహించలేదు. ఆ విషయంపై చర్య తీసుకోలేదు. నేను ప్రభుత్వానికి సూచించేదేమిటంటే, బడ్జెట్ ప్రతిపాదించబోయే ముందు బడ్జెట్ మీద కొన్ని అవగాహనా తరగతులు శాసనసభ్యులకు ఏర్పాటు చేసినట్లయితే, బడ్జెట్ మీద చర్చను అర్థవంతంగా జరపడానికి అవకాశం కల్గుతుంది. ఆలోచించడానికి అవకాశం కల్గుతుంది. సరైనటువంటి సూచనల్ని ప్రభుత్వానికి ఇవ్వడానికి అవకాశం కల్గుతుంది. అటువంటి అవకాశాన్ని సభ్యులకు కలుగచేయాలని ప్రభుత్వాన్ని నేను అర్థిస్తున్నాను.
మ.1.10

అధ్యక్షా, నాకున్న కొద్ది అవగాహనతో బడ్జెటులో లోటు ఉండటం తప్పని నేననుకోను. రాష్ట్రాభివృద్ధి అవసరాల కోసం మనం అప్పు తీసుకోవడం తప్పని నేను భావించడం లేదు. ఏ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికైనా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకూ లోటు బడ్జెటు అభివృద్ధి సూచికే అని నేను గుర్తు చేస్తున్నాను. అభివృద్ధి కార్యక్రమాల కోసం మన దగ్గర వనరులు లేనపుడు ఇతర మార్గాల ద్వారా రాష్ట్ర అవసరాల కోసం వనరులను సమీకరించుకోవడం తప్పని నేను భావించడం లేదు.

అయితే ఈరోజు మన సమస్య, ఏదైతే రెవెన్యూ డెఫిసిట్ దాదాపు రూ.2,800 కోట్లుగా మనం చూస్తున్నామో, అట్లాగే ద్రవ్యలోటు ఫిస్కల్ డెఫిసిట్ దాదాపు రూ.7,500 కోట్లు ఉందో ఈ లోటును ఎంతవరకూ తీసుకువెళ్లవచ్చో అనేది. దీనికి ఒక పరిధి ఉందా? ఎంతవరకూ ఆచరణాత్మక పరిధిని విధించుకోవచ్చు అనే ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, రెవెన్యూ డెఫిసిట్‌ను పూడ్చుకోడానికి రెండు మార్గాలున్నాయి. 1. పన్నులు వేయడం ద్వారా 2. వనరులను సమీకరించుకోవడం ద్వారా. ఆర్థిక శాఖామంత్రి గారు ప్రజల ముందు ఇదే ప్రశ్నను ఉంచారని అనుకుంటున్నాను. మేము లోటు బడ్జెటును మీ ముందు ప్రతిపాదిస్తున్నాము. మా మీద రెండు మార్గాలున్నాయి. ఒకటి, మీ మీద పన్నుల భారం వేసి పూడ్చుకోవడం, లేక రెండవది, పన్నుల భారం వేయకుండా కొంత అప్పు చేసి దాని ద్వారా లోటు పూడ్చుకోవడం అని అడుగుతున్నట్లు నాకనిపించింది. దానికి సమాధానం సహజంగానే మా మీద పన్నులు మాత్రం వేయవద్దు, ఇతర మార్గాల ద్వారా వనరులు తెచ్చుకోండి అని ప్రజలు సమాధానం చెబుతారు. అటువంటి అభిప్రాయానికి అనుగుణంగా బడ్జెటులో పన్నులు లేని బడ్జెటును ప్రతిపాదించారు ఆర్థిక శాఖా మంత్రి గారు అని నేను భావిస్తున్నాను. అట్లాగని, ఇతర వనరుల ద్వారా సమీకరించుకోమని ప్రజలనుంచి అభిప్రాయం వచ్చిందని, ఈ రోజు వరకూ పన్నులు లేని బడ్జెటును ప్రతిపాదించి, మరో 6 నెలల

తర్వాత, తెచ్చుకున్న అప్పు ఎట్లాగూ తెచ్చుకున్నాము, మరల లోటు పూడ్చుకోడానికి ప్రజల మీద పన్నులు వేద్దామనే ఆలోచన చేయవద్దని మంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. బడ్జెటు పెట్టేటప్పుడు ఇతర వనరుల ద్వారా పూడ్చుకుందామనుకొని, 6 నెలల తర్వాత మళ్లీ పన్నులు వేస్తే ప్రజలకు ఇబ్బందికరంగా తయారవుతుందని, కాబట్టి ఏదో ఒక మార్గమే అనుసరించమని మనవి చేస్తున్నాను.

రెవెన్యూ లోటు గాని, ద్రవ్య లోటు గాని లేని బడ్జెట్ అంటే అభ్యంతరం ఉండదు. కాని ఈరోజు మనకు ఆందోళన కలిగించేది రెవెన్యూ లోటు రావడం. ఒక విధంగా చెప్పుకోవాలంటే, జాగ్రత్తగా ఆలోచించాలి.

మొదటి మార్గం, ఆదాయం పెంచుకోవడానికి రిసోర్సెస్ మొబిలైజేషను. అట్లాగే, with effective administration, by toning up administration and better collection of revenue for the State. The next thing is widening tax net. ఎవరైతే పన్నులు కట్టకుండా ఉంటారో వారిని పన్నులు కట్టే విధంగా చేయడం. రిసోర్సెస్ మొబిలైజ్ చేయడం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వ్యవహరిస్తోందని తెలుస్తోంది. ఎందుకంటే, 1998-99లో రూ.14,259 కోట్లు ఉన్న రెవెన్యూ రిసీట్సు 2002-2003 నాటికి దాదాపు రూ.25,674 కోట్లు గా పెరగడం అన్నది ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోడానికి చేస్తున్న ప్రయత్నాల ఫలితమే అనిపిస్తోంది. అయితే రెవెన్యూ ఆదాయం పెరుగుతున్నప్పటికీ రెవెన్యూ డెఫిసిట్ కూడా గత ఐదారు సంవత్సరాలుగా రూ.2,800 కోట్లు లేక రూ.2,900 కోట్లు స్థాయిలో ఉండటం ఆందోళన కలిగించే విషయం. రాబోయే రోజులలో రెవెన్యూ డెఫిసిట్ లేని బడ్జెట్ కోసం గౌరవ మంత్రి గారు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

అధ్యక్షా, ఇంకో ఆందోళనకరమైన మరొక విషయం బడ్జెట్‌లో ఏమిటంటే, ఈరోజు రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ తీసుకుంటే రూ.28 వేల కోట్లు ప్రతిపాదించారు. కాని ఈ రాష్ట్రానికి ఆస్తులను సంపాదించుకోవడం కోసం , శాశ్వతమైన ఉత్పాదక రంగాలలో పెట్టుబడి పెట్టుకోవడం కోసం క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మాత్రం రూ.4 వేల కోట్లు వద్దనే ఉంది. రెవెన్యూ డెఫిసిట్ ఎక్స్‌పెండిచర్ రూ.28 వేలు కోట్లు అయితే, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మాత్రం రూ.4 వేల కోట్లుగా ఉంది. బడ్జెటులో గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రోడక్ట్ గురించి చెప్పారు. ఇది చాలా బాగా పెరుగుతుంది. విజన్ 2020లో మన యొక్క గ్రోత్ రేట్ లక్ష్యం 9 నుంచి 10 శాతం పెంచుకోవడం. కాని 1999-2000కి అది రూ.79,553 కోట్లుగా ఉంది. 2000-2001 సంవత్సరానికి రూ.84,771 కోట్లు గా ఉంది. ఈ గ్రోత్ రేట్ 6.57 శాతం మాత్రమే. కాని మన ప్రాజెక్టెడ్ గ్రోత్ రేట్ 9 నుంచి 10 శాతం ఉండాలని కోరుకుంటున్నాం.

అలాగే మరొక ఆందోళనకరమైన విషయం, పత్రికలలో, ప్రజల మనసుల్లో కనిపించేది. అప్పు చేయడం తప్పు కాదు. కాని ఎంత స్థాయిలో అప్పు చేయడం అనేది. ఈరోజు పబ్లిక్ డెట్ చూస్తే రూ.42 వేల కోట్లు నుంచి రూ.50 వేల కోట్లకు పెరుగుతోంది. ఈ పబ్లిక్ డెట్‌కి సంబంధించి 3 అంశాలు ప్రస్తావిస్తున్నారు. Open market loans, loans from the Central Government and loans from autonomous bodies-- ఇవన్నీ కలిపి రూ.42 వేల కోట్లుగా గత సంవత్సరం ఉంటే, ఈ సంవత్సరం రూ.50 వేల కోట్లుగా పెరిగే అవకాశం ఉంది.

మన వ్యూహ పత్రాలలో ఫిస్కల్ రిఫార్మ్స్ కింద ఇచ్చిన దానిలో, ఈ స్ట్రేటజీ పేపర్లో ఒక విషయం చెప్పారు. డెట్ పొజిషన్ గురించి చెబుతూ, "as a proportion of GSDP the State's outstanding debt increased from 18.95% in 1995-96 to 24.16% in 1999-2000. However, at an aggregate level this is just little higher than 24.5% average for all the States in 1999-2000 based on the revised estimates. However, there are three major areas of concern" అని చెప్పారు.

అధ్యక్షా, ఈ జిఎస్‌డిపి కి డెట్ పొజిషన్‌కి వ్యత్యాసం దాదాపు రూ. 28 శాతానికి పెరిగిపోయింది.

మ . 1 . 20

ఇదే జిఎస్‌డిబిలో ఈ శాతం మేరకు మనం అప్పు తీసుకుంటాము . అంతకుమించి తీసుకోము అని ప్రభుత్వం బాధ్యత వహించి చెప్పాల్సిన అవసరం ఉంది . ఇందులో ఇంకొక విషయం కూడా చెప్పారు . The average cost of debt had gone up from 11.8% in 1995-96 to 13.4% in 1999-2000. This is because we are returning less cost debt and acquiring higher cost debt. అధ్యక్షా, తక్కువ వడ్డీతో ఉన్న అప్పులను తిరిగి చెల్లించడానికి ఎక్కువ వడ్డీతో వున్న అప్పులు తెస్తున్నాము . అందువలన కాస్ట్ ఆఫ్ డెట్ సర్వీసు పెరిగిపోతుంది . గత సంవత్సరం రు 4800 కోట్లు వడ్డీ చెల్లించితే ఈ సంవత్సరం రు . 6300 కోట్లు చెల్లించే ప్రతిపాదన బడ్జెట్‌లో చేపట్టడం జరిగింది . ఇంటరెస్ట్ పేపె డెట్ సర్వీసు పర్సంటేజి, స్టేట్ ఓన్ రెవిన్యూలో చూసుకుంటే ఇంటరెస్ట్ పేమెంట్ పర్సంటేజి 32 నుండి 34 శాతానికి పెరిగిన విషయం గమనిస్తున్నాము . ఈ విషయంలో ఎందుకు ఆందోళన చెందుతున్నాను అంటే నేషనల్ యావరేజ్ డెట్ జిఎస్‌డిపి రేషియో రాష్ట్రాలలో 21 శాతం ఉంటే మన రాష్ట్రంలో 28 శాతం వరకు పోతుంటే ఇంకా పెరిగిపోతుందనే ఆందోళన నాలో కలుగుతుంది . ఇదే విషయం వ్యూహపత్రాలలో ప్రభుత్వం ఒకచోట చెప్పారు . పాయింట్ నెం . 8 లో "This will enable the debt stock to stabilize around 31% of GSDP " అన్నారు . ఇది చాలా ఆందోళనకరమైన విషయం . ఎందుకంటే జిఎస్‌డిపి 84 వేలు ఉంటే రాబోయే 4, 5 సంవత్సరాలలో అంటే 2005-2006 పదవ పంచవర్ష ప్రణాళికాంతానికి మన ఆశించిన రేటు ప్రకారం 9 శాతం ఉంటే, కొత్త జిఎస్‌డిపి లో ఉండే 2005 నాటికి రు 1 లక్ష 35 వేలు పెరిగిపోతుంది . ఇందులో నేషనల్ యావరేజ్ 21 శాతం ఉంటే, మనం ఈ డెట్ స్టాక్‌ను 31 శాతం వద్ద స్టెబిలైజ్ చేద్దామనే ఆలోచన ఉంటే ఇంకొక అప్పు చేయడానికి ప్రతిపాదిస్తున్నాము, దానివలన ఇంకా రాష్ట్రానికి అప్పు ఎక్కువ అవుతుందనే అంశాన్ని ప్రతిపాదించినట్లు అర్థం అవుతోంది . ఇక డెట్‌స్టాక్ పర్సంటేజి విషయంలో నాకు కొంత కన్‌ఫ్యుజన్ కలుగుతోంది . మీరు సెంట్రల్‌లోన్ మాత్రమే తీసుకున్నారా లేక ఇతర లోన్లు కూడా పరగణనలోకి తీసుకున్నారా అనే అనుమానం వస్తున్నది . అవగాహన రావడంలేదు . రు 42 వేల కోట్ల అప్పు రాష్ట్రానికి ఉంటే జిఎస్‌డిబి రు 84 వేల కోట్లు ఉంటే జిఎస్‌డిబి లోన్ 50 శాతం అవుతుంది . జిఎస్‌డిబి నుండి డెట్ ఇంకా 24 శాతం ఉంటే అది కేవలం సెంట్రల్ లోన్‌గా కన్సిడర్ చేస్తున్నారా ? దీనిని ఆర్థిక శాఖమంత్రిగారు పర్సంటేజి క్యాలిక్యులేషన్ చేసిన విధానం వివరించాలని కోరుతున్నాను . డెట్ స్టాక్ ఈ విధంగా పెరిగినప్పుడు రాష్ట్రానికి మరింత అప్పు తెస్తున్నారు, అప్పు పెరుగుతుంది . దీనికి ఎక్కడో ఒకచోట అడ్డుపుల్ల వేయాల్సిన అవసరం ఉంది . ఏ మేరకు అప్పులు చేయడానికి ఆలోచిస్తున్నాము . ఏ మేరకు రాష్ట్రప్రజలు రుణభారాన్ని తీర్చుకోగలిగిన పరిస్థితిలో ఉంటారు, ఆ లిమిట్ నిర్ణయం చేయాల్సిన అవసరం ఉంది . ఆ విధంగా చేయకపోతే కొన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని మీద్వారా తెలియజేస్తున్నాను . ఆర్థిక మంత్రిగారు ప్రకటన చేసినప్పుడు చెప్పారు . ఏదయితే వరల్డ్ బ్యాంకు దగ్గర అప్పు తీసుకుంటున్నామో అది కేంద్రప్రభుత్వం తీసుకుంటుంది . కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి ఇస్తుంది . రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చిన మొత్తం రుణంలో 70 శాతం అప్పుగా ఇస్తారు, 30 శాతం గ్రాంటుగా వస్తుంది . కాబట్టి మనకు ఉపయోగం జరుగుతుందని చెప్పారు . నిజమే . 30 శాతం గ్రాంటుగా వచ్చేది మనం ఎంత వరల్డ్ బ్యాంకు దగ్గర ఎక్కువ అప్పు తెచ్చుకుంటే గ్రాంటు ఎక్కువ వస్తుంది అనే అభిప్రాయం దీనిద్వారా కలుగుతుంది . ఆ విధంగా ప్రజాభిప్రాయాన్ని ఎక్కువ అప్పు తెచ్చుకోవడం ద్వారా ఈ రాష్ట్రానికి ఎక్కువ సహాయం అవుతుందనే అభిప్రాయం కలుగజేస్తున్నారు .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : త్వరగా ముగించండి . మధ్యాహ్నం 1 . 30 వరకు క్లోజ్ చేద్దాము .

డా కె హరిబాబు ః ఐపోయింది అధ్యక్షా, నేను ఒక్క పాయింటే ఇంతవరకు చెప్పాను . ఫిస్కల్ రిఫాంస్ గురించే ఇప్పటివరకు మాట్లాడడం జరిగింది . 1 30 కి సమావేశం ముగిస్తుంటే, రేపు నాకు మరల అవకాశం ఇస్తానంటే ముగిస్తాను .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః 1 . 30 కి క్లోజ్ చేయండి . రేపు మరల అవకాశం ఇవ్వడం జరుగుతుంది .

డా కె హరిబాబు ః ఈ ఫారిన్ కరెన్సీ లోన్లు ఉన్నప్పుడు, తీసుకున్న మనం తిరిగి రీపే చేసేప్పుడు విదేశీ మారక ద్రవ్యం చెల్లించే రేటులో వచ్చే మార్పులు భారం, కేంద్రప్రభుత్వం భరిస్తుందా, రాష్ట్రప్రభుత్వం భరిస్తుందా ఎవరిమీద భారం పడుతుందనే విషయం గౌరవ ఆర్థికశాఖమంత్రిగారు సమాధానం చెబుతారని భావిస్తున్నాను . ఈరోజు ఏదో తక్కువ వడ్డీతో విదేశీ మారకద్రవ్యం అప్పు లభిస్తుందని తీసుకున్న మనం తిరిగి చెల్లించేనాటికి మారకం రేటు ఎక్కువగా మారిపోవడం వలన రూపాయి బలహీనపడడం వలన ఇదే అప్పు చెల్లించాలంటే ఎక్కువ రూపాయలు చెల్లించాలి . మనం ఆలోచించే 6 ,8 శాతం వడ్డీరేటు కంటే రూపాయి మారకం విలువ తేడాలో 20, 30 శాతం వరకు వడ్డీరేటు పెరిగే ప్రమాదం ఉంది . ఈరోజు తక్కువ వడ్డీకి తెచ్చారనే అభిప్రాయాన్ని రాబోయేరోజుల్లో అప్పు తెచ్చుకున్న ఫారిన్ ఎక్స్ఛేంజి రేటు మారడం వలన మనకు చాలా ఇబ్బంది ఎదురవుతుంది . కేంద్రప్రభుత్వం చెల్లించినా, రాష్ట్రప్రభుత్వం చెల్లించినా ఈ దేశ ఆర్థికవ్యవస్థపై భారం అవుతుంది కాబట్టి ఎక్స్ఛేంజి రేటు మెకానిజం విషయంలో ఆలోచించాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను .

ఈ జిఎస్‌డిపి డెట్ సర్వీసు విషయంలో నేను ఆర్థిక మంత్రిగారిని కోరేది ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ మనం ఫిక్స్ చేసుకోవలసిన అవసరం ఉంది . దీనితోబాటు మనం ఫిస్కల్ డిసిప్లిన్ తీసుకోవలసిన అవసరం కూడా ఉంది . రాష్ట్రంలో ఉండే ప్రజల ఆందోళన, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతుందనే భయాన్ని నివారించడానికి ఫిస్కల్ రెస్పాన్సిబిలిటి ఓన్ చేయాలి . డిసిప్లిన్ ఎన్‌ఫోర్స్ చేయాలి . ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి . ఇంతవరకు అప్పు తీసుకుని వెళతాము . అక్కడే ఆపుతాము . అక్కడ నుండి రీపే చేయడం జరుగుతుంది . వడ్డీభారం బడ్జెట్‌మీద తగ్గుతుందనే భావన కలుగజేయాలి . డెట్ పొజిషన్ చూస్తే సంవత్సరానికి సంవత్సరం పెరిగిపోతుంది . ఇంటరెస్ట్ పేమెంట్ పెరిగిపోతుంది . గత సంవత్సరం రు 5800 కోట్లు, ఈ సంవత్సరం రు 6300 కోట్లు, వచ్చే సంవత్సరం రు 9 వేల కోట్లు, ఆ పైన 12 వేల కోట్లు చేయండి . అంతవరకే మీరు ఫిక్సప్ చేయండి . మేము రాష్ట్ర బడ్జెట్ మీద 10 వేల కోట్ల అప్పు చెల్లించే భారం కంటే ఎక్కువ భారం మోపమని చెప్పండి . రాష్ట్ర అభివృద్ధి కోసం, వివిధ పనుల నిమిత్తం ఒక లక్ష కోటి కంటే అప్పు చేయము అని చెప్పండి . ప్రజలు అర్థం చేసుకుంటారు . ఇంతవరకు అప్పు పెరుగుతుంది . ఇంతవరకు వడ్డీభారం బడ్జెట్ మీద పడుతుంది ఇంతవరకు భారం మోద్దాం, ఇంతకుమించి భారం అంటున్నారు, ఫిస్కల్ రెస్పాన్సిబిలిటి ఓన్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను . ఫిస్కల్ డిసిప్లిన్ విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది . ఈ బడ్జెట్ చూస్తే, అప్పులు ఎక్కడ నియంత్రణ చేస్తాము, వడ్డీ భారాన్ని ఎక్కడ ఆపుతాము, ఏ విధంగా ముందుకు తీసుకుని వెళతామనే ప్రతిపాదన బడ్జెట్‌లో కనిపించడంలేదు . ఈ విషయంలో ఆర్థి క మంత్రిగారు కొంత వర్కౌట్ చేసి కొంతవరకు, ఈ డెట్ భారం ఏవిధంగా కంట్రోల్ చేయబోతున్నారో వారు స్పష్టంగా చెబుతారని ఆశిస్తున్నాను .

MR. DEPUTY SPEAKER : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow, i.e., on 27th February, 2002.

( The House then adjourned at 1-31 AM to meet again at 8-30 AM on Wednesday, the 27th of February 2002.)